Regd. No. M. 1118

సంపుటం 48 సంచిక 271

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

		రు.	పై.
సంవత్సరం చందా	...	13	00
అర్ధ సంవత్సరం చందా	...	6	50
విడి ప్రతిక	...		25
భారతి (సాహిత్య మాసపత్రిక)			
సంవత్సరం చందా	...	12	00
అర్ధ సంవత్సరం చందా	...	6	00
విడి ప్రతి	...	1	00

ఆంధ్రపత్రిక దినపత్రిక
ఆదివారపు సంచికతో సహా

		రు.	పై.
సంవత్సరం చందా	...	28	00
అర్ధ సంవత్సరం చందా	...	14	00
మూడు మాసముల చందా	...	7	00
నెల చందా (పోస్టుద్వారా)	...	2	50
విడిప్రతి సాధారణ దినములలో	...		7
ఆదివారపు దినపత్రిక	...		13

(చందాలు ముందుగా చెల్లించవలెను)

గురువారం 4-1-1962 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

జాతీయసమైక్యత సాధించేందుకు కొత్తతరహా ఆలోచన అవసరం

సమస్య జటిలమైనదని కాంగ్రెస్ కార్యదర్శిత్రయం హెచ్చరిక

67 వ వార్షిక మహాసభకు నివేదిక సమర్పణ: వివిధరాష్ట్రాల్లో కాంగ్రెస్ పరిస్థితి సమీక్ష

శ్రీ కృష్ణపురి, జనవరి 3.

జాతీయ సమైక్యతగురించి ఏదో ఒకక్రొత్త పద్ధతిలో లోతుగా ఆలోచించవలసిన అవసరం కలదని కాంగ్రెసు కార్యదర్శులు శ్రీ సాదిక్ ఆలీ, శ్రీ రాజగోపాలన్, కుమారి అభా మైతి, తమ వార్షిక సంయుక్త నివేదికలో సూచించారు. ఈ నివేదిక పాట్నా కాంగ్రెసు మహాసభలకు సమర్పించనున్నారు.

1961 సంవత్సరానికి సంబంధించిన ఈ నివేదికలో వీరు, ఈ సమస్య అంత తేలికైనదికాదని, అయినా కాంగ్రెసు విస్మరించిన సమైక్యతాసంఘం ప్రయోజనకరమైన శీఘ్ర ఫలితాలను పొందించిందని పేర్కొన్నారు.

ఇంకా ఇలా వివరించారు.

"సమైక్యతా సంఘ నివేదికను కాంగ్రెసు, కాంగ్రెసు ప్రభుత్వాలుకూడా శ్రద్ధగా పరిశీలించాయి. అంటే జాతీయసమైక్యతపట్ల కాంగ్రెసు మన్న ఆసక్తి ఎమిటో తెల్లడయింది."

"వివక్షతులేని వ్యవస్థలో ప్రాంతీయము, తదితరము అయిన ఉద్రేకతలు వుంటూనే వుంటాయి. అసలు ప్రజాస్వామ్యంలోనే కొన్ని విశ్వాసాలిచ్చిన్నకర శక్తులు బయలు పడుతూ వుంటాయి. ఫలితత్వం క్రొత్తదిశం బాటుకుని విజృంభిస్తుంది."

"కాంగ్రెసు పునర్ వ్యవస్థీకరణ గురించి బాగానే వివరిస్తున్నది. కార్యవర్గంలో 1/8 వంతుమంది ఎన్నిక కావాలన్న సూత్రం అటు జామినేషన్‌కు, ఇటు పూర్తి ఎన్నికకూ, మధ్య రాజీగా, బాగానే వున్నది."

"గోవా విముక్తితో కలవ వాదచిహ్నాలు భారత భూభాగంనుంచి పూర్తిగా తొలగింపబడినందుకు దేశ మంతటా ప్రజలు హర్షిస్తున్నారు. ఈ విముక్తి అంత తేలికైన విషయం కాదు, ఇది ప్రపంచమంతటా కూడా కలవరాన్ని బలహీనపరచింది. లక్షలాది ప్రజలకి స్వాతంత్ర్య పిపాసను, ఆశను, రగుల్కొల్పింది. గోవా ప్రదేశాన్ని గోవావిడచి పోవడానికి పోర్చుగీసువారు నిరాకరించి వందుకే ఇట్టివర్యకు పూనుకోవలసి వచ్చింది."

"కచ్చే ఎన్నికలలో నిలబడే కాంగ్రెసు అభ్యర్థులకు కొన్ని పరీక్షలు విధింపబడినవి. చాలా సందర్భాలలో అయా అభ్యర్థులు మండల, జిల్లా, తదితర స్థాయిలలో కాంగ్రెసు సంఘాల అండదండలను కలిగి వుండాలనేది ఒక ముఖ్యమైన షరతు."

"ఒరిస్సా మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెసు విజయం గమనార్హమైనది. సాధారణంగా అధికారంలో వున్న పార్టీకూడా కొంత కాలమైన పిదప తనబలాన్ని నిలుపుకోవడం కష్టం."

"ఉత్తరప్రదేశ్‌లో గవర్నరు ప్రసంగాన్ని కాపాడవలి కాంగ్రెసులో ఒక వర్గంవారు బహిష్కరించడం విచారకరం. అంతకుముందు ఒకవర్గంవారు మంత్రివర్గంపట్ల విశ్వాసం లేదంటూ బహిరంగ ప్రకటన చేశారు. ఈ పరిణామాలపట్ల కాంగ్రెసు కార్యవర్గం, పార్లమెంటరీ బోర్డుకూడా తీవ్రంగా ఆందోళన చెందాయి. క్రమశిక్షణను భంగపరచిన పక్షాలు విచారం వెల్లడించాలి."

"కేరళలో మతతత్వివాదులతో పొత్తు నివారించేందుకే కాంగ్రెసు లోక్ సభ స్థానాలకు అన్నిటికీ ప్రజా సోషలిస్టులకు మద్దతునివ్వ మని అభ్యర్థులను నిలబెట్టాలని నిశ్చయించింది. దీనితో ఎన్నికల నష్టం కుదిరేదేదని కాంగ్రెసు కృషం చేసింది. మతతత్వ రాజకీయాలు స్వేచ్ఛకు, ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని కాంగ్రెసు భావించింది."

"బీహారు కాంగ్రెసు సంఘసభ్యులు 80 మంది అభ్యర్థుల నిర్ణయం గురించి నోటీసు నిచ్చారు. అయితే తీర్మానం ప్రతిపాదనకు కారణమైన విభేదాల పర్యవసానాలు చేయడంలో శ్రీ రామసుభాగ్ సింగ్ కృషి ప్రశంసనీయం."

"పంజాబ్‌లో జాన్ సంఘంతో అకాలీల సహకారంతో నిరాకరించడం విచారించదగినది."

"అస్సాం భాషా సమస్య పరిష్కారానికి శాస్త్రీయ పథకం పరిశీలనలో వుంది."

ఇంగ్లండ్ 4 వికెటుకు 125 పరుగులు

కలకత్తా టెస్ట్: 4 వ రోజు ముగింపుస్కోరు

కలకత్తా, జనవరి 8. కలకత్తాలో జరుగుతున్న భారత్ యింగ్లండ్ జంట్లమ్యాచ్ క్రికెట్ టెస్టులో నేడు ఆట పూర్తి అయ్యేసరికి యింగ్లండ్ తన రెండవయిన్నింగ్సులో 4 వికెట్లు కోల్పోయి 125 పరుగులు మాత్రం చేయగలిగింది.

బందరులో దెయ్యాల భయం, చలిగాలిబాధ

బందరు, డిసెంబరు 31.

కాత్రులందు ఏవో దెయ్యాలు తిరుగుతున్నాయని ప్రకారాలతో, చలిగాలికూడా ఎక్కువగా వున్నందువల్ల 15 రోజులుగా ఇక్కడి సినిమాలకు రెండ ఆటకు ప్రేక్షకులు తగ్గిపోయారు. సినిమా వ్యాపారం మందగించిందని, ఒక సినిమా వ్యాపారి చెప్పారు. దెయ్యాలను గురించిన ప్రకారాలు ఎక్కువగా వున్నందున ప్రతి ఇంటికి జామాలు పెడ్తున్నారు.



పశ్చిమఇరియన్ సమస్య: పోరాటం తగదని డచ్ ప్రభుత్వానికి హితవు

వెంటనే చర్చలు ప్రారంభించవలసిందిగా పార్లమెంటులో అన్నిపక్షాల ఏకగ్రీవ విజ్ఞప్తి

దిల్లీ, జనవరి 8.

పశ్చిమ ఇరియన్ విషయంలో తమ దేశానికీ, ఇండోనేషియాకూ మధ్య గల వివాదాన్ని పరిష్కరించటానికి వెంటనే సంప్రతింపులు ప్రారంభించవలసిందని నేడు డచ్ పార్లమెంటులోని ప్రభుత్వపక్షాలు, ప్రతిపక్షాలూ ఏకగ్రీవంగా అభ్యర్థించాయి.

నిన్న పార్లమెంటు సమావేశాలు చర్చలో కమ్యూనిస్టు, సోషలిస్టు, కార్మిక, విప్లవ వ్యతిరేక పక్ష ప్రతినిధులు అందరూ పశ్చిమ ఇరియన్ విషయంలో ఇండోనేషియాతో సంప్రతింపులు ప్రారంభించాలని కోరారు.

ఇండోనేషియా దండయాత్ర చేసే పక్షంలో పశ్చిమ ఇరియన్‌ను రక్షించటానికి తాము సైన్యాన్ని పంపుతామని కమ్యూనిస్టు సోషలిస్ట్ ప్రతినిధులు చర్చలో స్పష్టం చేశారు. పశ్చిమ ఇరియన్‌ను ఇండోనేషియాపరం చేసే దృష్టితో వెంటనే ఇండోనేషియాతో సంప్రతింపులు ప్రారంభించాలన్నారు. (ఈ విషయంలో సోషలిస్ట్ పార్టీ గతివైఖరి మారింది.) ఇండోనేషియాతో ఒప్పందం కుదిరినా కుదరక పోయినా పశ్చిమ ఇరియన్‌ను స్వాధీనం చేయటానికి నెదర్లాండ్స్ ప్రభుత్వం ఒక రోజే నిర్ణయించాలని కూడ సోషలిస్టులు కమ్యూనిస్టులూ అభిప్రాయపడ్డారు.

స్వయం నిరయాధికార ప్రశక్తి స్వస్తి

పశ్చిమ ఇరియన్ భవిష్యత్తు విషయంలో ఇండోనేషియాతో సంప్రతింపులు జరిపే సందర్భంగా ఆ ప్రాంతానికి స్వయం నిర్ణయహక్కు ఉండాలనేవాదాన్ని విడనాడటానికి హాలెండ్ నిన్న అంగీకరించింది.

ప్రభుత్వ నిర్ణయాన్ని నేడు ప్రధాని శ్రీ డచ్ దిగువసభలో ప్రకటిస్తూ సంప్రతింపుల సందర్భంగా అక్కడి ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకోవాలన్న మన అభిప్రాయం ఈ నిర్ణయం వల్ల మారబోదు' అని అన్నారు.

నెదర్లాండ్స్ తరపున ఇండోనేషియా కూడా మంగుగా మరకలు విధించకుండా సంప్రతింపులు సహకారంతో పాలా పనలదనే ఆశాభావాన్ని ఆయన వెల్లడించారు.

విశ్వరాజ్య సమితి అధ్యక్షుడు శ్రీ మాంగిస్లీ మీతోనూ, ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్‌తోనూ హాలెండ్ చర్చలు జరిపిందనీ, దౌత్యజ్ఞాయి సంప్రతింపులు తీవ్రంగా జరుగుతున్నాయనీ, వీటికి భంగంకలుగకుండా ప్రభుత్వం ఎంతవరకూ చర్చలు చేస్తే అంతవరకూ చెప్పిందనీ ఆయన వెల్లడించారు.

గోవాపై భారత దర్శ తిరువాత ఇరియన్ విషయంలో చెదిరిస్తూ డాక్టరుగా ఒక ప్రకటన చేశారనీ, ఆ ప్రకటన తిరువాత తాము భిన్నదిశా మందిరికి వెళ్ళామనుకున్నామనీ, అయితే ప్రస్తుతానికి ప్రభుత్వం ఆ ప్రయత్నం విరమించిందనీ, సమస్య శాంతియుతంగా పరిష్కృతి మాత్రంతోనే అక్కడ ఉండటమే అందుకు కారణమని ప్రధాని వివరించారు.

పశ్చిమ ఇరియన్‌లో డచ్ ప్రభుత్వం రాజకీయ ఆర్థిక సాంస్కృతిక సాంఘిక అభివృద్ధిని అరంభించినదనీ, వాటిని తేలికగా త్యజించి వేయటానికి వీలు లేదనీ, తమ ప్రాంతపు రాజకీయ భవిష్యత్తునుగురించి స్వీయాభిప్రాయాలు గల ప్రజ అక్కడ ఉందనీ ప్రధాని వెల్లడించారు.

ముందు షరతులేకుండా సంప్రతింపులకు సంసిద్ధతను వెల్లడిస్తూ హాలెండ్ చేసిన ప్రతిపాదన ఏదో ఒక అంగీకారం కుదిరే అవకాశాన్ని కల్పించిందని వాషింగ్టన్ లోని ఇండోనేషియా రాయబారి కైరిస్సైన్ నేడుఅన్నారు. డచ్ ప్రభుత్వ ధోరణి మెరుగైందని అవటానికి విద్యుసమనీ, ముమ్మాంగు ఈ ధోరణి ఇంకా మెరుగౌతుందని తాము ఆశిస్తున్నామనీ ఆయన విలేకరులతో అన్నారు. ఇండోనేషియా హాలెండులను సంప్రతింపులకోసం పన్నిహితం చేయటంలో అమెరికా ఇదివరకే చాలా కృషిచేసిందని ఆయన వెల్లడించారు.

ఇక్కడిలా ఉండగా నేడు జకార్తాలో ఇండోనేషియా అధ్యక్షుడు శ్రీ సుకర్నో పశ్చిమ ఇరియన్ విముక్తి విషయమై జాతీయ రక్షణమండలితో 70 నిముషాలపాటు సంప్రతింపులు జరిపారు.

పశ్చిమ ఇరియన్ విషయంలో హాలెండుతో గల వివాదాన్ని పరిష్కరించే సందర్భంగా బలప్రయోగం చేయకలనీ భావించిందని ఇండోనేషియా చేసిన హెచ్చరిక అస్ట్రేలియా విభ్రాంతులు కలిగించిందని ఆస్ట్రేలియా ప్రభుత్వం పంపిన లేఖపై ఇండోనేషియా ఇండోనేషియా అధికారవర్గాలనుండి ఏ వ్యాఖ్యా వెలువడలేదు.

ఇండోనేషియాకు జేవిన్ ఆయుధాల ఎగుమతి నిలిపివేశారనీ, హాలెండ్ ఇండోనేషియా సంబంధాలు కొనసాగిన తరువాత ఎత్తివేస్తే అయినా ఎగుమతులు తిరిగి ప్రారంభం కాగలవనీ నేడు కోపెన్‌హాగన్‌లో జేవిన్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

పర్వతారోహకులు 8 మంది దుర్మృతి

ఓహిటా, జనవరి 3. క్యుషూలోని ఒక హిమపర్వతాన్ని అధిరోహిస్తున్న 8 మంది జపాన్ యువజనులు నిన్న తొలి సంవత్సరాది పూటా, దుర్మృతి పాలైనారు. వీరిలో ఇద్దరు యువతులు. వీరు దాదాపు ఆ పర్వతి శిఖరాన్ని చేరి, అక్కడ చలికి తాళలేక ఎట్లా వున్నవారట్లా విరుసుకుపోయారట.

లాంచీ ప్రమాదంలో అరవైమంది గల్లంతు

నూరు మందికి గండంతప్పిన వైనం

బొంబాయి, జనవరి 8: బంగోట్ కయ్యలోనూ ప్రాల్ వద్ద మొన్న ప్రమాదానికిలోనైన లాంచీలో నివారుమందూరు మందిమంది ప్రాణాలు దక్కి బయటపడినట్లు మిత్రసమీయ అనధికార వర్గాల ద్వారా తెలిసింది.

మహారాష్ట్ర ప్రభుత్వం రాత్రి చేసిన ప్రకటనలో 68 మృతి కళేబరాలు దొరికాయనీ, వాటిలో 58 టిని గుర్తు పట్టటమయిందనీ, లాంచి సిబ్బంది 7 గురు క్షేమంగా వున్నారనీ, ఒడ్డుకు చేరుకున్నవారిలో 12 మందికి ప్రథమ చికిత్సోపచారాల ద్వారా స్వాస ఆక్సిజన్ అందించటమయిందనీ పేర్కొన్నారు.

ఈ ప్రమాద హేతువును గురించి వెంటనే దర్యాప్తు చేయవలసిందని రత్నగిరి జిల్లా మేజస్ట్రేటుకు ఉత్తరువు చేశారు. దర్యాప్తులో ఆయనకు తోడ్పడేందుకు మహారాష్ట్ర రేవుల అధికారి కెప్టెన్ వి. వి. జనరికర్ రాత్రే ప్రాల్‌కు బయలుదేరారు.

ప్రమాదం జరిగిన ప్రదేశం పరిగ్గా రత్నగిరి, కొలాబా జిల్లాల పరివాడ్డున వున్నందున బాధితులకు సహాయం చేసే పని ప్రభుత్వం ఆ రెండుజిల్లాల జిల్లా మేజస్ట్రేట్లకు అప్పగించింది.

ఈ ప్రమాదం గురించి ప్రభుత్వం చేసిన ప్రకటనలో ఈ దిగువ వివరాలు వున్నాయి: ప్రమాదం సంభవించినప్పుడు లాంచీలో ఎంత మంది ప్రయాణీకులు వున్నదీ ఖచ్చితంగా తెలియలేదు. అలాంచీ 400 మంది ప్రయాణీకులు, 7 గురు కళాసులకు మించి ఎక్కించుకోగూడదు. కళాసులు 7 గురు వున్నట్లు తేలింది. ఈ లాంచి మామూలుగా బంగోట్ నుంచి ప్రాల్ మీదుగా దక్షిణాంకు రాకపోకలు సాగిస్తూ వుంటుంది. అట్లాగే మొన్న మధ్యాహ్నం 12.30 ప్రాంతాల ప్రాల్ చేరింది. అప్పటికే ఎక్కువమంది ప్రయాణీకులతో వున్న ఆ లాంచిలోకి అక్కడ మరింతమంది తోక్కి పంపడం కొంటూ ఎక్కారు. దానితో లాంచి ఒక ప్రక్కకు వొరిగి మునిగిపోయింది. దరిమిలాను వెనుకభాగం మళ్ళీ తేలింది.

ఈ దుర్ఘటన జరిగినందుకు ప్రభుత్వమూ, ముఖ్యమంత్రి వై. బి. చవాన్ గాఢవిచారం వెల్లడించారు.

దర్యాప్తు ఏర్పాటు

బొంబాయి, జనవరి 3: రత్నగిరికి 160 మైళ్ళ దూరంలో బాంబోట్‌లో 58 మంది ప్రయాణీకులతోసహా నిన్న మునిగిపోయిన లాంచ్ ప్రమాదాన్ని దర్యాప్తు చేసేటందుకు తగిన ఏర్పాటు జరిగాయని తెలుస్తోంది.

రత్నగిరికి వాణిజ్య నౌకాశ్రయానికి చెందిన ప్రధానాధికారి ఒకరు రేపు వెళ్ళనున్నారు.

ఈ లాంచ్ 1961 అక్టోబర్‌లో పరిశీలించబడిందనీ, యిది ప్రయాణాలకు అనువుగా వుందని వారు చెప్పారని యిందులో ప్రమాద సమయంలో భద్రతకు కావల్సిన సాధనాలున్నాయని తెలుస్తున్నది.

జీతాలు పెంచినందుకు తెలంగాణా గ్రామాధికార్లహర్షం

8 న జరిగే కార్యాచరణసంఘ సమావేశంలో ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల కర్తవ్య నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3: ఉన్నతస్థాయి కమిటీ నివేదిక ప్రతిపదికపై గ్రామోద్యోగులకు తాత్కాలికంగా సహాయం చేయడానికి రాష్ట్రమంత్రివర్గం చేసిన నిర్ణయానికి తెలంగాణా గ్రామోద్యోగుల (గ్రామాధికారి) సంఘం హర్షించింది.

నేడిక్కడ జరిగిన కార్యవర్గ సమావేశంలో పై సంఘం తన హర్షాన్ని వెల్లడించింది.

ప్రభుత్వం ప్రకటించిన సహాయం ప్రకారం ప్రతి పట్వారికి నెలవారీ మామూలు (పాత) జీతంతో పాటు అదనంగా రు 10 ప్రతినెల పుట్టుతుంది. ఇదేవిధంగా మూలి పటేళ్లకు, పోలీసు పటేళ్లకు ప్రతినెల ఒక్కొక్కరికి అదనంగా రు 5 మరుగా ప్రతినెల మామూలు జీతంతో పాటు అదనంగా రు 9 యిస్తారు. జీతము ప్రాప్తిపత్రి లేని వారితో సహా 'నెలదీలు'కు ఒక్కొక్కరికి నెలవారీ మామూలు జీతంతో పాటు అదనంగా రు 9 యిస్తారు.

పట్వారీలు పటేళ్లు మరుగూకీలు, నెలదీలు మాత్రమే కాకుండా చెక్కపనివాళ్ళు, వడ్రంగులు, రజకులు మంగళవాళ్ళు హరిజనులు బేగారీలు తదితర బలహీనవర్గాల లాంటి యితర పరిశీలనార్థమ కూడా చేర్చు నేందుకు వీలుగా తమ సంఘం చేరాను తెలంగాణా పరిధారి సంఘం మని పేర్కుటకు. తెలంగాణా గ్రామాధికారి సంఘ కార్యవర్గం నిర్ణయించింది.

ఆంధ్ర గ్రామోద్యోగ సంఘ నిర్ణయం

(స్వకీయ విలేఖరి)

ఎలమంచిలి, జనవరి 8: ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగ సంఘ కార్యవర్గ సంఘం తూర్పు కృష్ణ జిల్లా రాజమండ్రిలో ఎస్. జి. బి. ల భవనంలో సమావేశమవుతుంది. గ్రామోద్యోగులకు సంబంధించిన అన్ని విషయాలపై తుది నిర్ణయాన్ని తేల్చుటకు పెండింగ్‌లో వుంచి) గ్రామోద్యోగులకు శాశ్వతి సహాయాన్ని సంధానాలు చేయ మని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిన ఫలితంగా ఏర్పడే పరిస్థితిని పరిశీలించడమూ సమావేశ ఉద్దేశ్యము. గ్రామోద్యోగులు తీసుకునే తరువాతి కర్తవ్యాలు నిర్ణయించబడుతుంది. గ్రామోద్యోగులందరికీ నిర్ణయించబడిన చర్య తెలియజేయబడుతుంది. తమ తమ కాలాలలోని పరిస్థితులు పూర్తి వివరాలతో రాజమండ్రి సమావేశానికి హాజరుకావలసిందిగా అన్ని శాఖా సంఘాల అధ్యక్షు కార్యదర్శులందరికీ తెలియజేయడమైనది.

ఢిల్లీలో రష్యన్ రోదసీ యాత్రికుడు టిటోవ్

భారత ప్రజకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, జనవరి 8: రష్యన్ రోదసీ అంతరిక్షయాత్రికుడు టిటోవ్ నిన్న సాయంకాలం ఇండోనేషియా వెడుతూ ఇక్కడ కొద్దిసేపు గడిపారు.

పాలం విమానాశ్రయంలో దిగగానే శ్రీ టిటోవ్ "భారత భూభాగంపై అడుగిడిన వాడు మహాదానందం గావుండి. నేను భారత ప్రజలకు యీ మాతృదినపండుగ సందర్భంగా విజయవంతంగా వుండుగాక అని ఆకాంక్షిస్తున్నాను" అని చెప్పారు.

"తొలుత ఇక్కడకు వచ్చిన మేజర్ గగారిన్ తరువు భారతీయులు ఇచ్చిన ఆదరపత్కారాలకు మరోక్కసారి కృతజ్ఞతాభివందనలు తెలుపమన్నారు నేనూ శ్రీ టిటోవ్ చెప్పారు.

ఇండోనేషియాకు అధికార పర్యటన వార్తం వెళ్తున్న శ్రీ టిటోవ్ ఢిల్లీలో నేడు పదిగంటలకాలం గడుపుతూ వున్నదిగాని తాష్కంట్‌లో దట్టమైన మంచు కారణంగా ఆయనవిమానం ఢిల్లీ చేరుకోవడమే 6 గంటలు ఆలస్యంగా ఉదయం రావల్సివచ్చి పాయంకాలం 5 గంటలకు చేరింది.

భారతప్రభుత్వం తరపున మేజర్ టిటోవ్‌కు శ్రీ ఎస్. కె. చెర్రీ స్వాగతమిచ్చారు. అఖిలభారత శాంతిసమితి తరపున భారత సోవియట్ సాంస్కృతిక సంఘం తరపున శ్రీ టిటోవ్‌కు పూలమాలలాలంకృతులు చేశారు.

వియన్నాలో భారత ప్రతినిధి దుర్మరణం

వియన్నా, జనవరి 2: కతకెం ఇక్కడ విచిత్ర పరిస్థితులలో మరణించిన భారత దౌత్యప్రతినిధి శ్రీ అజయ్‌కుమార్ మిశ్రా ఆత్మహత్య చేసుకున్నారని దర్యాప్తు ఫలితంగా నిర్ధారణ అయిందనీ, అత్యక్రియలు చేయవచ్చునని సర్టిఫికెట్ ఇచ్చారనీ, ఆయన చితాభస్మాన్ని న్యూఢిల్లీకి పంపటం కూడా జరిగిందని ఆస్ట్రియా పోలీసు శాఖ ప్రధానాధికారి డాక్టర్ హెగిరా నిన్న ఒక ప్రకటన చేశారు.

మనవాళ్ళగురించి

"ఏమిటిసార్-తులాసా! ఆగు మా మీద కొత్తగా కీతకన్నేశారు-దయలేదు-ఆగు-"

కమ్యూనిస్టులను ఎన్నుకొంటే

హైదరాబాద్ జనవరి 2: కమ్యూనిస్టులను అధికారంలోకి ఎన్నుకుంటే భారత రిపబ్లిక్ అంతమైపోతుందని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి నేడు హెచ్చరించారు.

ఇవాళ్ల పాయంత్రము ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన కిర్తి పేటలో జరిగిన సభలలో మాట్లాడు భారత కమ్యూనిస్టులు ఒకప్పుడు దేశ విభజనను కోరిన ముస్లిం లీగుకు బలపరచాలని ఇప్పుడు కేంద్ర మంత్రి ధూళాగమనం ఆక్రమించుకొని వున్న చైనాపట్ల పొగడ్తలు చూపుతున్నారని శ్రీ దేశాయి చెప్పారు. 14 ఏళ్ళ క్రిందట కమ్యూనిస్టులు విప్లవపూరిత తెలంగాణాలో అమాయకమైన రైతులను హత్యచేశారని కూడా కేంద్ర ఆర్థికమంత్రి చెప్పారు.

కమ్యూనిస్టులకు ప్రజాస్వామ్యంలో విశ్వాసము లేదనీ వాళ్లు అధికారములోకి వస్తే ప్రజలకు స్వయం పరిపాలనాధికారము వస్తుందని చెప్పారు.

లెబనాన్‌లో తిరుగుబాటుపై పార్లమెంటులో గలభా

ఒకమాజీ మంత్రికి చెంపదెబ్బలు

బెరూట్, జనవరి 8. మొన్న ఆకస్మికంగా చేలరేగిన తిరుగుబాటును అణచడానికి ప్రభుత్వం తీసుకున్న దర్యాప్తు విషయం చర్చకు వచ్చినప్పుడు లెబనాన్ పార్లమెంటులో నిన్న పెద్ద గలభా జరిగింది. ప్రతిపక్షం ఒకళ్ళు నొకళ్ళు కొట్టుకొన్నారు. కేకలు బొబ్బలు పెడుతూ బల్లలు పగిలిపోయేలా గుద్దారు. విదేశాంగవ్యవహారాల సంఘ అధ్యక్షుడు పూర్వం చెమాన్ ప్రభుత్వంలో మంత్రి అయిన అల్బర్ట్ మఖేబర్ మొన్న జరిగిన తిరుగుబాటుకు 1958లో జరిగిన తిరుగుబాటుతో పోల్చి మాట్లాడుతున్నప్పుడు, రెండుపార్టు అయిన కెంప చెళుసుపేట్టు కొట్టారు. ఒక ప్రతినిధి వేదికపైనుంచి ముక్కేబర్‌ను క్రిందికి లాగాలని కూడా ప్రయత్నించారు. తిరుగుబాటును సమర్థించే ప్రతినిధులుకొందరు బల్లలపగిలేట్టుబాదారు.

పోలిసు బ్రిగేడియర్ పార్టీ ప్రతినిధి పరీడ్ జాబ్రాన్ మాట్లాడుతూ "తిరుగుబాటులో బ్రిటన్ ప్రమేయం ఉన్నట్లు వదంతిగా ఉంది అది నిజమే అయితే బ్రిటన్‌తో సంబంధాలు తెంచుకోవాలి" అన్నారు.

ప్రధానమంత్రి రషీద్ కరమే మాట్లాడుతూ, ఆదివారంనాడు జరిగిన తిరుగుబాటు చాలా తీవ్రమైనదని, ఇంకా కొన్ని గంటలసేపు అది అలా పాగినట్లయితే దారుణమైన ఫలితాలు సంభవించి ఉండేవని అన్నారు. తిరుగుబాటు అణచడానికి ముందు, ఇద్దరు సైనికాధికారులు, 8 పోయాగ కేకటాలలో నూ, 40 మంది సైనికులతోను, రక్షణమంత్రిత్వశాఖ కార్యాలయాన్ని చుట్టుముట్టారట.

తిరుగుబాటుతో సంబంధం ఉన్నదన్న అనుమానంపై మితవాది జాతీయ సోషలిస్టుపార్టీ సభ్యుల్ని పట్టాడుతున్న లెబనాన్ సైన్యాలు రెండు గ్రామాలపై కాల్పుల్ని కాల్పులు చేశాయని, కొన్ని ఇళ్లు ధ్వంసం చేశాయని, జాతీయ సోషలిస్టుపార్టీ జాయకుడు అబాద్ అమ్మర్ ఇల్లుకూడా కూల్చివేశాయని నిన్న రాత్రి ప్రకటించారు. టాంకులతో ఈ కాల్పులు చేశారట. ప్రభుత్వ ప్రకటన ప్రకారం ఇప్పటికి 1195 మంది జాతీయ సోషలిస్టుపార్టీ సభ్యులు అరెస్టయినారు.

ఇండోనేషియా పర్యాటకులు

కలకత్తా, జనవరి 8. కలకత్తాలో జరుగుతున్న భారత్ యింగ్లండ్ జంట్లమ్యాచ్ క్రికెట్ టెస్టులో నేడు ఆట పూర్తి అయ్యేసరికి యింగ్లండ్ తన రెండవయిన్నింగ్సులో 4 వికెట్లు కోల్పోయి 125 పరుగులు మాత్రం చేయగలిగింది.

కవి పరిచయం

కవి పరిచయం

ఆంధ్ర పత్రిక

ఆంధ్ర పత్రిక

యువతి కావలెను

25పంబులు; వయస్కులు; మిధున కుల గోత్రము వధువు కావలెను. వివరములకు: పొలూరు శంకరనారాయణ, బాసూరోడి, ఇబ్రాపురంపోస్టు శ్రీకాకుళంజిల్లా.

రిజిష్టర్డు ఉబ్బసం హిమాలయన్ మూలికౌషధాయువంతో (ఫోర్) 20-1-62 తేదీన మీ వారు పుచ్చుకుంటే ఉబ్బసం, రొమ్ముపడిశం, పూపిరాడకపోవుట, మొదలైనవి పూర్తిగా నయమగును. జాబులయింగ్లీషులో వ్రాయండి.

Manager, SHRI MAHATMA SIDH BABA SEVA ASHRAM, P.O. Chitrakot, U.P.

వి. ఆర్. ఎన్. కాలేజి, చీరాల

హిందీ సాహిత్యరత్న, లేక భాషా ప్రవీణ లేక విద్వాన్ II వ తరగతితోను, బి.ఎ. డిగ్రీగల లెక్చరరున్నూ, మరియు లైబ్రరీసైన్సు డిప్లొమాగల పట్టభద్రుడైన లైబ్రేరియన్ కావలెను. ఉద్యోగములు శాశ్వతములు. తేదీము యూనివర్శిటీ స్కేలు ప్రకారమున్ను, డి. ఏ. గవర్నమెంటు రేట్లు ప్రకారమున్నూ యివ్వబడును. దరఖాస్తులు, యీ క్రింది సంతకముదారునకు తేదీ 8-1-62 వ గాని అంతకుముందు గాని, చేరునట్లు పంపవలెను. దరఖాస్తు కాపీలను రిజిస్ట్రారు, ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరువారికి పంపవలెను. డా॥ఎస్. సత్యనారాయణ, ఎం. ఏ., ఎల్. ఎల్., రిజిస్ట్రారీకరస్పాండెంటు. చీరాల (గుంటూరు జిల్లా).

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ గ్రంథాలయముల చట్టం 1960 సెక్షన్ 5 10 (2)(బి) ప్రకారం, పబ్లిక్ గ్రంథాలయముల పాలక సంఘ సభ్యులు (Members of the Governing Bodies) జిల్లాలో మన్న ప్రతి రెవిన్యూ డివిజనుకు, వారిలో నుండి యిద్దరు సభ్యులను, శ్రీకాకుళం లోకల్ లైబ్రరీ అథారిటీకి ఎన్నుకొనవలసియున్నది. గాన ప్రభుత్వమునుచే నుకొనబడిన గ్రంథాలయములు నడుపుచున్నవారు, వారివారి పాలక సంఘ సభ్యుల (Members of the Governing Bodies) పూర్తి పేర్లు, చిరునామాలను, క్లర్కులకు, లోకల్ లైబ్రరీ అథారిటీ, శ్రీకాకుళం చిరునామాకు రిజిస్టర్డు పోస్టుద్వారా భోగట్టా 18-1-62 (1962 జనవరి పదునెనిమిదవ తేదీ) లోగా పంపింపవలసినదిగా యిందు మూలముగా కోరడమైనది.

కా. బాపయ్య, 27-12-61
జిల్లా విద్యాశాఖాధికారి మరియు క్లర్కు, లోకల్ లైబ్రరీ అథారిటీ, శ్రీకాకుళం

రీజనల్ రిసర్చ్ లేబరేటరీ
(సి. ఎస్. ఐ. ఆర్.)
సవరణ నోటీసు

తేదీ 18-12-61 సోమవారం 2వ పేజీ, 4వ కాలంలోని నెం: 8/61 ప్రకటనలో గ్రాడ్యుయేటు అప్రెంటిసులకు చెందిన ఉద్యోగాల్లో 1వ అయిటం "ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు" అనుదానిని "ఎలెక్ట్రికల్ లేక మెకానికల్ ఇంజనీరింగు" అని సవరించి చదువుకొన కోరడమైనది.

కమలాపురం బ్లాకు పంచాయతీ సమితి కార్యాలయము ప్రకటన

కడపజిల్లా, కమలాపురం పంచాయతీ సమితిలోని తగిన కడబుంచిన పనులను చేయుటకు నీలంచేసిన టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు: కమలాపురంలో పంచాయతీ సమితి కార్యాలయభవనమునిర్మించుట. ఎస్టిమేటు మనీ డిపాజిటు: రూ. 1250/- సెక్యూరిటీ ధరావతు: రూ. 1250/- పని ముగించవలసిన కాలము: 4 నెలలు.

గమనిక :- (1) టెండరు ఫారములు జారీచేయుటకు ఆఖరు తేదీ 8-1-62.
(2) టెండరు ఫారము అందుకొనుటకు ఆఖరు తేదీ 12-1-62 పా॥ 3గం.
(3) టెండర్లు తెరచు తేదీ 12-1-62 పా॥ 5 గం॥.
(4) టెండరు షెడ్యూలు ఖరీదు రూ. 2-04 సేల్సుటాక్సుతో పాటు (రెండు రూపాయలు + కాల్సు వయ పైపాలు) కమలాపురం ఖజానాలో "కమలాపురం పంచాయతీ సమితినిధి" రూ. 2/-లకు; సేల్సుటాక్సు ప్రభుత్వపు ఖాతాకు ఆదుకట్టి, చలానాలనుగాని, బ్యాంకు డ్రాఫ్టునుగాని, లేదా కమలాపురం బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్ గారికి మనియార్డరు ద్వారాగాని చెల్లించి రసీదును దరఖాస్తుతో జతపఱచి పంపుకొనవలయును.

కమలాపురం పంచాయతీ సమితి ప్రాంతములో సమితిచే నిర్వహించు పనులను చేయుటకు కంట్రాక్టరులుగా చేరగోరు అభ్యర్థులు "కమలాపురం పంచాయతీసమితి నిధి"కి కమలాపురం ఖజానాలో రూ. 25/-లు జమాను చెల్లించి, తమదరఖాస్తులను చలానాతోను, యోగ్యతాపత్రములతో సహా కమలాపురం బి. డి. ఓ. గారికి పంపుకొనవలయును. సదరు మొత్తము ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇయ్యబడదు.

ఇతర వివరములను ఆఫీసు పనివేళల యందు తెలిసికొనవచ్చును.

వి. రామచంద్రారెడ్డి,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్,
కమలాపురం, కడప జిల్లా.



హైదరాబాదులో లాల్బహదూర్ శాస్త్రి ఉన్నత పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం చేస్తున్న భారత ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్. వేదికమీద సభాధ్యక్షులు ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, మంత్రులు శ్రీ సత్యనారాయణరాజు, బ్రహ్మానందరెడ్డి, పి. రంగారెడ్డి.

క్రీడారంగం

భారత్ జట్టు 2వ ఇన్నింగ్స్ 252 పరుగులకు పూర్తి

ఇంగ్లండ్ పై 420 పరుగుల ఆధిక్యం: చందూబోర్డే 61, పాలీఉమ్రిగర్ 36

కలకత్తా, జనవరి 3:

భారత్-ఇంగ్లండులమధ్య యిక్కడ జరుగుతున్న నాల్గవ టెస్టు నాలుగవరోజు లంచ్ విరామ సమయానంతరం మరి 39 నిముషాలు ఆడి భారత్ జట్టు తన రెండో యిన్నింగ్సును 252 పరుగులతో ముగించింది. తొలి యిన్నింగ్సులో 380 పరుగులు సాధించిన భారత్ జట్టు యిప్పుడు 420 పరుగుల ఆధిక్యతను పుంజుకున్నది.

ఇంగ్లాండ్ జట్టులో లాక్ 4 వికెట్లనూ అర్చెర్ 3 వికెట్లను పడ్డ పరిచారు.

తర్వాత ఇంగ్లాండ్ రెండో యిన్నింగ్సు ప్రారంభించి ఒక వికెట్ నష్టానికి 24 పరుగులు మాత్రం చేయగలిగారు.

లంచ్ స్కోరు

బాల్టన క్రికెట్ టెస్టుమ్యాచిలో నేటి ఉదయం భారతజట్టు ఆటకొనసాగించి, భోజన విరామసమయానికి 7 వికెట్ల నష్టానికి 229 పరుగులు చేసింది. తొలి (49) దేశాయి (25) ఇంకా బ్యాట్ చేస్తున్నారు.

ఈ ఉదయం ఆట మొదలుపెట్టిన తరువాత ఉమ్రిగర్ (36), దురాని (0), పటౌడి (32), ఇంజనీర్ (9), లవికెట్లు పడిపోయాయి. అయితే 128 పరుగులు చేసి ఇంగ్లండు జట్టు మీద పైచేయిగా వున్నారు. ఇంగ్లండుజట్టులో ఎథెన్, లాక్‌లు చెరి రెండు వికెట్లు పడగొట్టారు.

ధనంజయ చెడుగుడు పోటీలు

జనవరి 9 వ తేదీనుండి మూచిపూడిలో ప్రారంభం

మూచిపూడి, జనవరి 3: శ్రీ కోగంటి ధనంజయ పంచమ చెడుగుడు పోటీలు ఈ నెల 9 వ తేదీనుండి ఇక్కడ ప్రారంభమవుతున్నాయి. ఈ సంవత్సరంలో ప్రముఖ చెడుగుడు ఆటగాళ్లకు సన్మానం చేస్తారు. వీరిలో శ్రీ బాపట్ల వరసింహారావు, శ్రీ కోలవెన్ను రవివర్మ, శ్రీ కోగంటి ధనంజయ, శ్రీ పెరవలి సుబ్బులు, శ్రీ కనుమూరు సత్యం, శ్రీ టి. అవధాని, శ్రీ మంటాడ రామారావు మొదలయిన అనేకమంది ప్రవీణులు వున్నారు.

ఈ సన్మానితులు తమ తమ టీములలో పాల్గొనవలసి వుంది. టీము రుసుము లేదు. జనవరి 5 వ తేదీలోపున టీములపేర్లు కరస్పాండెంట్‌కు అందజేయవలెను. క్వార్టర్ ఫైనల్స్ "లీగ్" పద్ధతిమీద ఆటలు జరుపబడతాయి.

అఖిలభారత బాల్ బాడ్మింటన్ పోటీలు

తుంగభద్ర ప్రాజెక్టు, జనవరి 3: తుంగభద్ర ప్రాజెక్టు బాడ్మింటన్ క్లబ్ వారి ఆధ్వర్యాన ఈ నెల 24 నుంచి 28 వ తేదీ వరకు అఖిలభారత బాల్ బాడ్మింటన్ పోటీలు నిర్వహింపబడతాయి. ఈ నెల 26 వ తేదీలోగా టీములకు దరఖాస్తులు పంపవలసి వుంటుంది. ఫైనల్సు, డబుల్స్ పోటీలలో పాల్గొనవచ్చును. ఫైనల్సు టీములకు రు 10 లు, డబుల్స్ టీములకు రు 5 లు ప్రవేశ రుసుము చెల్లించాలి. వివరాలకు రజత కోలింగ్ క్లబ్ కార్యదర్శిని సంప్రదించగలరు.

మిగతా వివరాలకు శ్రీ ఎస్. వి. ఎస్. ఎస్. సోమయాజులు, టూర్నమెంటు సెక్రటరీ, టి. బి. పి. బాడ్మింటన్ క్లబ్, తుంగభద్ర డామ్, పోస్టు హోస్పేట, బళ్ళారిజిల్లా.

ఆంధ్ర పోలీసుజట్టు గెలుపు

2-0 గోల్సుతో కాల్టెక్స్ జట్టు ఓటమి

బొంబాయి, జనవరి 2: నేటి సాయంత్రం జరిగిన రోబస్టెక్స్ ఫుట్ బాల్ టూర్నమెంటులో డ్యురాండ్ ఎలెవెన్ ఆంధ్రప్రదేశ్ పోలీసుజట్టు (హైదరాబాదు) కాల్టెక్స్ స్పోర్ట్సు క్లబ్ జట్టును 2-0 గోల్సులో ఓడించింది.

ఈ రెండు జట్ల మధ్య ఇదివరకు జరిగిన రెండు పోటీలు డ్రాతో అంతమయ్యాయి. ఆ రెండు పోటీల్లోను ఆంధ్రజట్టుకే పైచేయిగా వున్నప్పటికీ అన్నీ కలసి రాక పోవడం మూలాన వరుసగా ఓటమి తప్పలేక పోయింది. ఈ మూడవ పోటీకూడా ఎటూ తేలకుండా అంతమయిపోతుందని ఇన్నయిడి - రెఫ్రీ జాఫ్రీకరి తన నిపుణతనుచూపి చివరి 10 నిముషాలలోను రెండుగోల్సు చేశాడు. డిఫెన్సు విభాగంలో ఉభయజట్టు చాలా జాగ్రత్తగా ఆడాయి. అందువల్ల కేవలం చివరిక్షణం వరకూ ఆట సరిగా సాగలేదు. చివరి 10 నిముషాలవరకూ ఎవరూ గోలు చేయడానికి గట్టి ప్రయత్నం చేయలేదు. అవుట్ సైడ్ రైట్‌లో వున్న జాఫరీ తన్నిన బంతిని జాఫ్రీకరి అందుకొని, ఎటు వంటి ప్రతిఘటన కాందకుండా గోలులోకి పంపించాడు. అతివుతాని కాల్టెక్స్ ఆటగాళ్ళు డిఫెన్సులో పటిష్టత మరిచడంతో, చివరి నిముషంలో నీలం చూసుకుని గోలుపడ్డ జాఫరీ తన్నిన బంతిని కాల్టెక్స్ గోల్ కీపర్ బాయర్ అపజయి విఫలమయాడు. వెంటనే జాఫ్రీకరి అందుకొని గోలుచేశాడు.

ఈ క్వార్టర్ ఫైనల్స్ పోటీ మూడుపూర్లు జరిగింది.

ఆంధ్రప్రదేశ్ పోలీసుజట్టులోని ఆటగాళ్ళు వీరే: అజాద్, గౌడ్, కలీమ్, యయాస్, అతీజ్, అఫ్జల్, జాఫర్, యూసఫ్, ఎడ్వర్డు, జాఫ్రీకరి, బిన్నీ.

మైసూరు విశ్వవిద్యాలయ విజయం

అంతర్విశ్వవిద్యాలయ క్రికెట్ పోటీలో ఉస్మానియా ఓటమి

హైదరాబాదు, జనవరి 2: నేడిక్కడ జరిగిన దక్షిణ భారత అంతర్విశ్వ విద్యాలయ క్రికెట్ ఫైనల్స్ పోటీలో మైసూరు విశ్వవిద్యాలయ జట్టు చివరి వికెట్టును నిలచెటుకొని ఉస్మానియా పై విజయం సాధించింది. స్కోరు; ఉస్మానియా జట్టు :- మొదటి ఇన్నింగు 183, రెండవ ఇన్నింగు 170. మైసూరు :- మొదటి ఇన్నింగు 167, రెండవఇన్నింగు 200. (9 వికెట్లు; పరుగులు.

పళ్ళిమ మండల వికేతలయిన బొంబాయి విశ్వవిద్యాలయంతో మైసూరు జట్టు ఆడుతుంది.

మైసూరు జట్టులోని వై. చి. పటేల్ చేసిన 77 పరుగులు, 87 పరుగులతో నిలచివున్న విశ్వనాథ్, భాస్కరరావులు ఈ విజయానికి కారణులయినారు. రెండవ ఇన్నింగ్సులో ఉస్మానియాజట్టు 7 వికెట్ల నష్టానికి 140 పరుగులు చేసి 170 పరుగులకే అంతా అవుటయి పోయారు. మైసూరు ఆట ప్రారంభించి, 27 పరుగులు చేసి 8 వికెట్లు పోగొట్టుకొన్నది. 163 పరుగులకే 9 వికెట్లు పోగొట్టుకున్నప్పటికీ 10 వ వికెట్ భాగస్వాములయిన విశ్వనాథ్, భాస్కరరావులు స్థానంగా నిలచి 200 పరుగుల వరకూ స్కోరు తీసుకునివచ్చారు.

టిన్ ఎడ్వర్డు (మైసూరు) 81 పరుగులిచ్చి, 6 వికెట్లు పడగొట్టారు. ఇప్పటికి గాడ్రీ 5 73 పరుగులకు 8 వికెట్లు పుచ్చుకున్నారు.

ప్రజాభిప్రాయం పట్ల కాంగ్రెసు ధిక్కార వైఖరి

పోడూరు సభలో శ్రీ రంగా విమర్శ: ప్రతిపక్షం అవసరమని వివరణ

పోడూరు, డిశంబరు 28: పోలీజంపేటలో నియంత్రిత్వియార్గంలో వ్యవసాయదారులను కాంగ్రెసుపార్టీ దేశంలోని స్వతంత్ర వృత్తులను, వ్యవస్థను నిర్మూలించడానికి ప్రయత్నిస్తున్నదని స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ ఎన్. జి. రంగా ఇక్కడ జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ ఆరోపించారు. అందువల్లనే కాంగ్రెసుపార్టీని ఓడించి, స్వతంత్రపార్టీని గెలిపించవలసిన బాధ్యతనాపైన గలదన్నారు.

పనాకారవేదాన్ని గురించి కాంగ్రెసు చెబుతున్న విధానాలను ఖండిస్తూ వ్యవసాయదారులకు భూమి రెండవ భార్యవంటిది. భార్యను ఎంతగౌరవంగా చూసుకుంటాడో రైతుభూమినికూడా అంత గౌరవంగా చూసుకుంటాడు. కనకనే భార్యపైనగాని, భూమిపైనగాని చేయి వేసేహక్కు ఎవ్రభుత్వానికి లేదు" అని రంగాగారు అన్నారు.

కాంగ్రెసు 15 సంవత్సరాలుగా దేశంలో అధికారం చేలాయిస్తూ ప్రజాభిప్రాయాన్ని గమనించడంలేదు కనక, బలమైన జాతీయ ప్రతిపక్షం దేశభవిష్యత్తుకు అవసరమని, అందుకోసం స్వతంత్రపార్టీని బలపరచడం ప్రజాస్వామ్యవాదుల కర్తవ్యమని కూడా ఆయన చెప్పారు.

ఈ సభకు ఆదంట నియోజకవర్గం స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ ముత్తేవరసింహం అధ్యక్షతవహించారు. కార్యదర్శి శ్రీ కోనూరు జానకిరామరాజు, గ్రామపార్టీ అధ్యక్షులు శ్రీ రుద్రరాజు సుందరరామరాజు సభికులకు స్వాగతం చెప్పారు. జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి శ్రీ దాట్ల సత్యనారాయణరాజు కూడా ప్రసంగించారు. శ్రీ రుద్రరాజు సత్యన్నారాయణరాజు విందు చేశారు.

దేశంలో ప్రజాబలమే కాంగ్రెసుపార్టీ బలం

కాళహస్తిలో శ్రీ సంజీవరెడ్డి వివరణ

(స్వకీయ విలేఖరి)

కాళహస్తి, డిశంబరు 28: "ప్రజాబలమే దేశబలం. ప్రజాబలంపల్ల నే కాంగ్రెసుపార్టీ దేశంలో స్థిరపడింది. పటిష్టమైన ప్రభుత్వాన్ని నెలకొల్పింది. కనక వచ్చే ఎన్నికలలో కూడా ప్రజలు కాంగ్రెసుకే బలపరచి, పటిష్టమైన ప్రభుత్వాన్ని నెలకొల్పుతారని" అని అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి ఇక్కడ ప్రసంగిస్తూ చెప్పారు.

శ్రీ సంజీవరెడ్డి తిరుపతినుంచి కాళహస్తి ప్రయాణంలో ఎం. పి. సుబ్బారెడ్డి, ఆర్. బాదామిరెడ్డి, రామచంద్రారెడ్డి, కె. ఆదికేశవులు నాయుడు, ఎ. బలరామిరెడ్డి (జిల్లా పరిషత్తు అధ్యక్షులు) ప్రభృతులతో ఇక్కడికి రాగానే స్థానిక ప్రముఖుల ఆయనకు ఘనమైన స్వాగతమిచ్చారు. కాళహస్తి, తిరుపతిలో పంటలనుండి వృద్ధి కార్యక్రమాలను శ్రీ సంజీవరెడ్డి తెలుసుకున్నారు. తిరుపతిలో ఇరిగేషన్ తవ్వి మీద దూపిన ఆదరాలిపూలాలకు కృతజ్ఞతలు తెలిపారు. కచ్చే ఎన్నికలలోకూడా కాంగ్రెసు పార్టీని అందరూ బలపరచి, రాష్ట్ర చరిత్రలో తొలిసారి ప్రసిద్ధిని నిలబెట్టాలని కోరారు. వ్యక్తులను కాకుండా సంస్థను గౌరవించాలని విజ్ఞప్తిచేశారు.

"రాష్ట్ర కాంగ్రెసు సభకు మీరు పోటీ చేయగలరన్న వార్తలనుగురించి విలేఖరులు ప్రశ్నించగా శ్రీ సంజీవరెడ్డి ఆ వార్తలను ఖండించలేదు. అంగీకరించలేదు. శ్రీ బలరామరెడ్డి ఆతిథ్యం స్వీకరించి కాళహస్తి నుండి మద్రాసు వెళ్ళారు.

సమాజ నిర్మాణంలో పౌర బాధ్యతలు

ప్రజలకు తెలియజేయడంలో పత్రికల సహకారానికి గవర్నర్ విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, జనవరి 1: సౌభాగ్యవంతమైన సమాజ నిర్మాణములో, పౌర బాధ్యతలను ప్రజలకు పూర్తిగా తెలుపుటకు చేయడంలో వార్తాపత్రికల సహకారాన్ని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ పద్మజా నాయుడు ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో కోరారు. శ్రీ పద్మజా ముఖ్యంగా 'ముద్యపాన' దురలవాటును పారద్రోలి ప్రజలు తమ పొత్రతను ప్రశస్తంగా నిర్వహించడము లేదన్నారు.

ప్రజలు తమ బాధ్యతలను సాగా గుర్తెరిగి వున్నప్పటికీ- ఇబ్బందికరమైన వ్యాయ నిర్వారణాపద్ధతి, పరిపాలనా, విషయాల్లో జరిగే విపరీత ఆలస్యాలు, కేసుల నిర్వారణలో జరిగే ఆలస్యాల ఫలితంగా తమ విధులను నిర్వహించడానికి ప్రజలకు సాధ్యము కాలేదని పత్రికా విలేఖరులు గవర్నర్‌కు వివరించారు. మద్యపాన నిషేధశాఖను పోలీసు శాఖనుండి ప్రత్యేక మద్యపానశాఖను మార్చిన తరువాతనే, మద్యపాన నిర్మూలనకు కృషి చేసినప్పటికీ, 'త్రాగుడు' ఎక్కువయిందని, గనుక పరిస్థితి ఏమాత్రం గవర్నరుకు తెలియజేశారు. గుంటూరు మురుగునీటి పారుదల పథకం త్వరగా అమలు జరిగేట్లు చూడవలసిందని, గనిసన్నిపిటీ బస్సులు సక్రమంగా తిరిగేట్లు చూడవలసిందని పత్రికా విలేఖరులు కోరారు. ఈ విషయాలను వాటికి సంబంధించిన ప్రభుత్వశాఖల పరిశీలించేట్లు చూస్తానని గవర్నరు హామీయిచ్చారు.

భరతనాట్యంలో డిగ్రీ తరగతి

సంగీత మహాసభ అభ్యర్థన

మద్రాస్, జనవరి 2: భరత నాట్యములో డిగ్రీ తరగతులను ఏర్పాటు చేయాలని విశ్వ విద్యాలయాలను అభ్యర్థిస్తూ సోమవారంనాడు ఇక్కడ 29 వ సంగీత మహాసభవారు ఒక తీర్మానము చేశారు.

లలితకళలకు ప్రత్యేకముగా మంత్రి అధ్యక్షతన శాఖను ఏర్పాటు చేయాలని కూడా కోరారు.

ఇండియన్ ఫైనార్ట్సు సొసైటీ ఏర్పాటుచేసిన ఈ మహాసభ దేశాలయాల్లో స్త్రీలచే నృత్యము పైగల నిషేధమును తొలగించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలను కోరింది. మహాసభకు శ్రీ కె. ఎస్. రామస్వామి శాస్త్రి అధ్యక్షతవహించారు.

సాయంత్రం ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్. రామచంద్ర అయ్యర్ అధ్యక్షతన జరిగిన పద్మస్సులో మహామహోపాధ్యాయ వైజయంతిమాలకు, పద్మాదేవి సుబ్రహ్మణ్యశాస్త్రికి బిరుదప్రదానము జరిగింది. సంగీత పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానము జరిగింది. శ్రీ పి. సాంబమూర్తి కూడా ప్రసంగించారు.

ఈ సందర్భమున శ్రీ రవీంద్రనాథ్ టాగూర్ మనుమరాలు శ్రీమతి శ్రీ టాగోర్ నృత్య ప్రదర్శనము జరిగింది.

సంఘం కార్యదర్శి శ్రీ ఎం. వరదప్ప చెట్టి వందనసమర్పణ చేశారు.

ఘోరాక్సిడెంటు

హైదరాబాద్, జనవరి 3: శ్రీ కొయ్యూరు సీతయ్యగుప్త, ఉస్మానియా హైదరాబాదు.

1. వన్నెలియ్యం	67/84
2. దొడ్డలియ్యం	48/51
3. అక్కులియ్యం	48/52
4. వంబరి లియ్యం	48/55
5. గొట్టలియ్యం	
6. నెం. 24 లియ్యం	68/70
7. ఎస్. కె. కె. లియ్యం	67/68
8. కుమార లియ్యం	61/62
9. కె. 12 లియ్యం	66/67
10. దిల్లీ లోగాలియ్యం	62/63
11. తీం తొవ్వలు	36/41
12. వాస్తి తొవ్వలు	30/36.00
13. వచ్చ తొవ్వలు	32/34
14. మమువు	120/131
15. కందులు	41/44.75
16. ఎర్ర కందులు	36.50/37.75
17. పెసలు	42/44
18. మినుములు	58/65
19. బంకలు	
20. ఆవదలు	50/52
21. తులవులు	25/26
22. శెనగలు	26.50/37
23. మిర్చి	50/140
24. వింతయెండు	70/125
25. అల్లగడ్డ	12/17
26. గోధుమలు	56/58
27. ఎర్ర గోధుమలు	
28. మక్క గోధుమలు	61/62
29. జొన్నలు	50/54.50
30 జువ్వలు	110/140
31. ఆలతి వలుకు వెన్నెలి	78/00
32. ఆలతి వచ్చ పెద్దతి	99/101
33. ఆముదాలు	67/67.50
34. నల్లి గింజలు	33/36
35. మూవె	18.00
36. పెద్ద కందివ్వు	61/63
37. చిన్న కందివ్వు	51/52
38. పెసర్వు	83/86
39. మూ వ్వు	59/61
40. పీ మూ వ్వు	54/61
41. పెసర్వు	56/60
42. లంక వ్వు	42/43
43. ధనియాలు	52/63
44. ఆలతియ	68/69

బంగారు మార్కెట

హైదరాబాద్, జనవరి 3: మద్రాసు రామవులుగారి రంగ్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890.

1. బంగారం	120.00
2. తోళ్ళ రివుం	120.25
3. నగలు	96.00
4. వెండి (1 కిలోగ్రాం ధర)	209.00
5. వెండి (10 గ్రాముల ధర)	2.12

మద్రాసు

మద్రాసు, జనవరి 3:

నగలు (8 గ్రాములు)	రు. 98.00
మైసూరు బంగారం (10 గ్రాములు)	రు. 122.40
మూసా బంగారం (10 గ్రాములు)	రు. 120.50
వెండి దిమ్మలు రేటు (1 కిలో గ్రాం)	రు. 215.50
వెండి విల్లర్ ధర (10 గ్రాములు)	రు. 2.20
వేరుశెనగ నూనె (100 కిలోగ్రాం)	
మద్రాసు గిడ్డంగివద్ద విల్లర్లా ఎక్స్ పెల్లర్ 3 యస్. యు. ఎ రేటు	రు. 179.45
ఆముదం 226.80 కిలోగ్రాం తరువాత రు	రు. 365.00
వేరుశెనగపప్పు 80 కిలోగ్రాం	
వేరుశెనగకాయలు (మేలురకంవంటి)	71—00
(Bold) (16.5 కిలోగ్రాం)	68—50
స్పిన్ యం. యుయ్.	రు. 41—00
ఆరోవ	రు. 40—00
రాజా	రు. 40—00
చక్కెర పరి 100 కి. గ్రాముల బస్తా	రు. 110.00

బొంబాయి మార్కెటు

బొంబాయి, జనవరి 3:

వెండి రేటు	రు. 212.25
బంగారం రేటు	రు 120.10
నవరత్న	రు. 97.50

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, జనవరి 2: మార్చి వాయిదా ధరలు ఈవిధంగా వున్నవి:

ప్రారంభం ధర	34.08
ముగింపు ధర	34.06

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ: 7: ము: 1-50; సా: 7; ఆంగ్లంలో వార్తలు: ఉ: 8. మ: 1-30; సా: 6: రా: 9]

శుక్రవారం, జనవరి 5

హైదరాబాద్ (ఎ)
(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ ఆంధ్రాలో తిరుప్పావై 6-35 భక్తిరంజని 6-55 కార్యక్రమ వివరణ 7-15 గాంధీ మార్గము (విజయవాడనుండి రిలే) -7-30 కా. సంతి 8-15 హిం. బా. 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే) 12-10 మాధ్యమిక పాఠశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 1-00 శ్రీమతి పంవార్ (హిందీ) 1-30 దొంగుల శాస్త్రి కుషాపూర్ కర్ ఖయాల్ 2-00 వి వరే 2-10 ఉ. బా. 2-20 వి వరే 2-30 వా తా వరణ సూచన.

సా॥ 6.00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. బా. 6-15 ఉర్దూలో కార్యక్రమము 7-15 గాంధీపథ (హిందీ) 7-30 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాసునుండి రిలే) 9-15 ఉ. బా. 9-30 వాటిక (విజయవాడనుండి రిలే) 9-45 సుగమ సంగీత్ 10-00 దొంగుల శాస్త్రి కుషాపూర్ కర్ ఖయాల్ 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)
(60.12 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వరే.

(49.02 మీటర్లు)

8-00 ఎ వరే.

(42.02 మీటర్లు)

మ॥ 11.40 ఎ వరే 12-10 పి. విశ్వవాణి: వీణ 12-30 ఎ వరే 1.00 పి. విశ్వవాణి: వీణ 1-30 ఎ వరే 2.00 కా. సంతి 2 30 వాతావరణ సూచన.

(60.12 మీటర్లు)

సా॥ 6.00 ఎ వరే 6.15 గ్రామస్థుల కార్యక్రమము: స్త్రీలకు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఎ వరే 9-15 వృత్తి సంగీతం (విజయవాడనుండి రిలే) 9-30 ఎ వరే 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ
(367.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం: పద్మపది; తిరుప్పావై 6-35 భక్తి రంజని (హైదరాబాద్ నుండి రిలే) 6-55 ప్రసార తరంగిణి 7-15 గాంధీమార్గము 7-30 హైదరాబాద్ వరే 8-15 హిం. బా.

మ॥ 11-30 రాష్ట్రగానము 11-40 మాధ్యమిక పాఠశాలలకు 12-10 కదంబం 12-30 కార్మిక కార్య. 1 చిత్రపు పళ్యాదేవి 1-30 గీతమాలిక.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 గ్రామ కార్య స్త్రీలకు 7-15 గ్రామ కార్య 7-30 సంగీత కచేరీ (మద్రాసునుండి రిలే) 9-15 సుబ్బరాయ: సంగీత్ 9-30 లల్లా జాతిక, టి. పూమలతి 9-45 చిత్రపు పళ్యాదేవి 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)
(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళ గానం, 6-50 తుది ప్పాడల్ గళి, 7-00 వాద్యగోష్ఠి, 7-30 నేటి కార్యక్రమ వివరణ, 7-15 తి. వా. 7-30 వాద్యస్వరం (తిరుచ్చినుండి రిలే), 8-00 మధురగీతం: ఎస్. ఆనంద వల్లి. బృందం.

మ॥ 1-00 హిందూస్థానీ సంగీతం, 1-30 గాన మంజరి, 1-40 హిం. బా. 1-50 గీతమంజరి, 2-00 తి. వా. 2-10 ఎస్. ఎస్. పదార్థం, 2-45 పాఠశాలలకు (తెలుగు.)

సా॥ 5-30 క్లాసికల్ : నిలకు విద్వాంసుడు, 5-45 గాంధీ చర్చ (తమిళము), 6-00 భజన్, 6-05 ప్రాంతీయ కెయిదిగళ్, 6-15 గ్రామస్థులకు (తిరుచ్చినుండి రిలే), (7 నుండి 7-15 వరకు షార్ట్ వేవ్ పై గూడ), 7-15 తి. వా. 7-30 టి.ఎస్. త్యాగరాజన్: గాత్రం, 9-00 కదంబం, 9-15 వాద్యగోష్ఠి, 9 30 పురుసులర్: మద్రాస్ కేంద్రం లలిత సంగీత శాఖ, 9-45 సంగీతామృతం: రాధ, జయలక్ష్మి, 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)
(211.8, 49.80 మీటర్లు)

ఉ॥ 6-45 ఎ వరే 7-15 సంగీతమంజరి 8) శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం: ఎస్. ఎస్. సుబ్బులక్ష్మి.

(211.8 మీ, 41.32 మీ)

మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం 1.00 మూడో విగక్ష్మి 1-40 గాత్ర సంగీతం 2 00 మధురగీతం.

(211.8 మీ 60.98 మీ)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతము 5-30 స్థానిక ప్రకటనలు 6.05 ఎ వరే 6-15 కార్యక్రమ వివరణ 6-30 ఫర్లాంబాల్ వైద్యనాథన్ 7-15 సంగీతమాల భక్తి పాటలు 7 30 ఎ వరే 9-15 లాంగ్ ప్లేయింగ్ 9-30 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసార సమాప్తి.

శాంతియుతంగా బెర్లిన్ సమస్యా పరిష్కారప్రయత్నం

మాస్కోలో రష్యన్ విదేశాంగమంత్రితో అమెరికా రాయబారి థాంప్సన్ చర్చలు

మాస్కో, జనవరి 2: బెర్లిన్ విషయంలో రష్యా వైఖరి తెలుసుకోవటానికిగాను అమెరికా రాయబారి శ్రీ థాంప్సన్ నేడు సోవియట్ విదేశాంగ మంత్రి శ్రీ గ్రోమికోను కలుసుకొని 2½ గంటలపాటు సంప్రతింపులు జరిపారు.

ఈ సమావేశంలో ఉభయ పక్షాలకు చెందిన జర్మన్ నిపుణులూ పాల్గొన్నారు.

సంప్రతింపుల ఏ విధంగా అరంభిస్తారో గానీ తెలియరాలేదు.

సంప్రతింపుల అనంతరం తిరిగివస్తూ శ్రీ థాంప్సన్ సంప్రతింపులు మళ్లీ జరుగుతాయనీ, అయితే ఎప్పుడు జరుగుతాయో ఖచ్చితంగా చెప్పలేమనీ, మాస్కోలో జరిగే ప్రాథమిక చర్చలు ఇయ్యదమైతే విదేశాంగ మంత్రుల మధ్య చేశారనికి ది చారిత్రకమవుతుందనీ అన్నారు.

శాంతి మార్గంలో క్రుశ్చేవ్ విశ్వాసం

మాస్కో, జనవరి 2: శాంతియుతమైన సహజీవన విధానాన్నే తాము విశ్వసిస్తున్నారనీ, ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న సమస్యలను సంప్రతింపుల ద్వారా, శాంతియుత మార్గంలో పరిష్కరించటానికి సోవియట్ యూనియన్ కాయకులా కృషి చేస్తుందనీ ప్రధాని క్రుశ్చేవ్ ఘటనగ్రాటిలోనూ అన్నారు.

అస్ట్రియా పర్యటన ముగించి వస్తూ ఫిన్లాండ్ పత్రికలకు ఇచ్చిన ఒక లేఖ ద్వారా పశ్చిమ దేశాల ఇన్వాసీ ఇచ్చారని యూ పత్రికలో ప్రచురించబడింది.

లార్డ్ హోం వైఖరి

మాస్కో రేడియో విమర్శ

లండన్, జనవరి 1: ప్రధాని యుద్ధానికి సంబంధించిన సమస్యపై బ్రిటన్ విదేశాంగమంత్రి లార్డ్ హోంలో మాస్కో రేడియో గతిశక్తి ఆరోపించింది.

గతివారం విక్టోరియా సమితిని విమర్శిస్తూ లార్డ్ హోం చేసిన ప్రసంగంలో సోవియట్ యూనియన్‌పై అపవాదులు వేసి శాంతి చెదిరింపులకు పూనుకున్నారనీ, ప్రతి విషయంలోనూ మాస్కో చేయి చెడుతున్నట్లు ఆయనకు కనిపించిందనీ మాస్కో రేడియో వ్యాఖ్యానించింది.

అణ్వస్త్రాలు రహిత మండలం అంగా చేయాలనీ, అణ్వాయుధ ప్రయోగాలనూ వ్యాప్తినీ ఆపివేయాలనీ విషయాలపై విక్టోరియా సమితి చేసిన విజ్ఞప్తులను లార్డ్ హోం తిరస్కరించారని మాస్కో రేడియో ప్రకటించింది.

బ్రిటన్ రహస్యాలు విదేశాలకు అప్పగించలేదంటూ మాస్కో రేడియో ఇలా అంది.

'ఇంగ్లీషువారికి స్వగృహమే ఒక కోట అనే పాత మాట ఉంది. అయితే ఆధునిక యుద్ధాల ప్రభావం వాటికి ఉండటంవల్ల మనమంతా గాజు గృహాలలో నివసిస్తున్నాం. అందువల్ల విదేశీయులు గడ్డి విపరీతంగా ప్రధాన అంతర్జాతీయ సమస్యలపై ప్రశాంతంగా చర్చించటానికి సమావేశం కావటం మంచిదికాదా?'

ఆత్మరక్షణ దురాక్రమణ కానేరదు'

రక్షణమంత్రి వెల్లడి

అలంఖార్, జనవరి 2. ఎవరి మీద, ఏ దేశం భారతదేశంపై దురాక్రమణ చేయలేదని, తమకు సంబంధించినవాటిని సంరక్షించుకోవడానికి ప్రయత్నిస్తోందని, ఇతరులతోడిత మాపై దుర్యోధనమన్న నిజం బహిరంగపరుచుకోవలసి వచ్చిందనీ, అంతర్జాతీయ సమితి నిర్దేశాలకు రక్షణమంత్రి శ్రీ కృష్ణమేనన్ నేడిక్కడ తెలియజేశారు.

హోషియార్ పూర్ జిల్లాలోని సహీల్ పూర్ ఖాల్సా కాలేజీలో గోవా విమోచనకు కృషి చేసిన వీరులకు అభినందనలు సమర్పించేందుకు నిర్వాటుచేసిన ఒక సభలో శ్రీ మేనన్ ప్రసంగించారు.

గోవా ప్రజల దర్శనం ప్రసాదిస్తూ, భారత సంరక్షణకు చేసిందని తాను భావిస్తున్నారు. గోవా విమోచనకు కృషి చేసిన వీరులకు నమస్కారాలు అర్పించారు.

అణ్వస్త్ర రహిత మండలం అంగా చేయాలనీ, అణ్వాయుధ ప్రయోగాలనూ వ్యాప్తినీ ఆపివేయాలనీ విషయాలపై విక్టోరియా సమితి చేసిన విజ్ఞప్తులను లార్డ్ హోంకు తిరస్కరించారని మాస్కో రేడియో ప్రకటించింది.

బ్రిటన్ రహస్యాలు విదేశాలకు అప్పగించలేదంటూ మాస్కో రేడియో ఇలా అంది.

'ఇంగ్లీషువారికి స్వగృహమే ఒక కోట అనే పాత మాటొకటుంది. అయితే ఆధునిక యుద్ధాల ప్రభావం వాటికి ఉండటంవల్ల మనమంతా గాజు గృహాలలో నివసిస్తున్నాం. అందువల్ల విదేశీయులు గడ్డి విపరీతంగా ప్రధాన అంతర్జాతీయ సమస్యలపై ప్రశాంతంగా చర్చించటానికి సమావేశం కావటం మంచిదికాదా?'

పాంజిలో సేట్ బ్యాంక్ కార్యాలయ ప్రారంభం

అనేకలక్షల దివాలీట్లు

పాంజిమ్ జనవరి 3: నిన్న యిక్కడ కొత్తగా తెరవబడిన భారత స్టేట్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో అనేక లక్షల రూపాయల డిపాజిట్లు, కరెంట్, సేవింగ్స్ అకౌంట్స్‌తో పని ప్రారంభించి బడ్డారు.

గోవా మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ కాండేత్ స్టేట్ బ్యాంక్ కార్యాలయానికి లాంఛనంగా ప్రారంభోత్సవం జరిపారు.

స్టేట్ బ్యాంకు బ్రాంచీలు బాంబే, మాపుకాలలో మాదా త్వరలో పని ప్రారంభిస్తాయి.

డబ్బును బ్యాంకులలో డిపాజిట్ చేయటం కోసం అనేకవందల మంది ప్రజలు క్యూలలో బారులు తీర్చి నిలబడ్డారు.

పోర్చుగీసు ప్రభుత్వాన్ని గూడా భారత ద్రవ్యంలోనికి మార్చుకోవటం జరిగింది.

మారిన కార్యాలయాన్ని నిర్వహించే నిమిత్తం బొంబాయి ప్రాంతం నుంచి కొద్ది మంది స్టేట్ బ్యాంకు సిబ్బందిని యిక్కడికి రప్పించటం జరిగింది.

పాంజిలో కేసరి ఆర్ ప్రాంతంలో, అశోకా రోడ్ వద్ద స్టేట్ బ్యాంకు తరఫున చేసిన పెద్ద భవనం త్వరలో ఖాళీ అవుతుంది. దాని గురించి వివరాలు జరుగుతున్నాయి.

కామన్వెల్తు ప్రధానుల సమావేశానికి సన్నాహాలు

గోవా వ్యవహారం చర్చకువచ్చే సూచన

లండన్, జనవరి 2: గోవా విషయంలో భారతదేశం తీసుకున్న చర్యయొక్క పర్యవసానాలు, బ్రిటన్ ఉమ్మడి మార్కెట్‌లో చేరాలని పెట్టిన దరఖాస్తు విషయంలో బ్రిటన్ యొక్క పరిస్థితి ఎలాఉన్నది అనే విషయం యీ సమస్యలు చర్చించడానికి సంవత్సరానికి రెండు సార్లు కామన్వెల్తు ప్రధానుల సమావేశం ఏర్పాటు కావచ్చని రాజకీయ పరిశీలకులు విశ్వసిస్తున్నారు. కామన్వెల్తులో పశ్చిమార్ధ దేశాలు మాత్రమే కాకుండా కొంత భాగ్యశాలికూడా నిర్వహించాల్సిన అవసరాన్ని కలిగి ఉంటుందని కామన్వెల్తు పర్యటకులు తెలుపుకొనే కాలం వచ్చింది. యిటీవలి సంఘటనలు, ప్రపంచంలో కామన్వెల్తు యొక్క గౌరవాన్ని తగ్గించేటట్లుగా జరిగాయని, ప్రపంచం లోని పరిస్థితుల్ని ప్రధాన మంత్రులంతా కలిసి స్వేచ్ఛగా మాట్లాడుకోవాల్సిన అవసరం ఉన్నదని భావిస్తున్నారట.

స్థానిక సంస్థల అధికారాలు దుర్వినియోగ పడవద్దు

రాష్ట్ర వ్యవసాయమంత్రి హితవు: మహదేవపురం బ్లాక్‌లో ఒకసమితికి ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 2: పంచాయితీ సమితి నిర్మాణమనేది స్వపరిపాలనా వ్యవస్థకు మొక్కుగా ప్రపంచదండమేనని, ఈ మొక్కను పద్నాలుగేళ్లపరిమళాలు పనిచేసి, మహాత్మా గాంధీ ఊహించిన 'గ్రామరాజ్యం' తప్పక నిర్వహించగలదని శ్రీ వసంతరావు మంత్రి శ్రీ మూకల రామచంద్రారెడ్డి ఉద్ఘాటించారు.

డిసెంబరు 28 వ తేదీన మహాదేవపురం బ్లాకులోని పంచాయితీ సమితి మంత్రి ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంలో జరిగిన సభకు శాసన సభ్యులు శ్రీ వి. వి. నరసింహారావు అధ్యక్షత వహించారు.

జాతీయ సంపదకు ఇచ్చిన అధికారాలను దుర్వినియోగపరచకూడదని, ప్రజాస్వామ్యం ప్రజల ప్రతినిధులు ప్రభుత్వాన్ని యాచించ వలసరాలేదని స్థానికంగానే సమస్యలు పరిష్కరించుకోవచ్చునని, బ్లాకు సిబ్బంది, సమితి సభ్యులు కలసి బ్లాకు ప్రాంతాన్ని అభివృద్ధి పరచడానికి పనిచేయాలని, ప్రజల పాత్ర కూడా కలసిరావాలని శ్రీ రామచంద్రారెడ్డి తెలియజేశారు.

పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ శ్రీనివాసరావు తమ త్రికి వ్యవగతి పత్రాన్ని సమర్పించారు. శ్రీ సి. శంకరయ్య సభకు వందన సమర్పణ చేశారు.

శ్రీ వి. నరసింహారావు మాట్లాడుతూ మహదేవపురం ఇప్పటికే బ్లాకులోనే మంత్రి ఒక మెమొరాండం సమర్పించారు. అక్కడికే మంత్రి అధికారులను అధికారాలను కలుపుకున్నారు.

శ్రీ రామచంద్రారెడ్డి పర్యటించిన చింతకాని, కుదురం, ధన్నవాడ, తడికపల్లి గ్రామాలలో బహిరంగ సభల్లో ఉపన్యసించారు. ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తులకు సంతృప్తికరంగా సమాధానాలు చెప్పారు.

బళ్లారిలో హోటళ్ల మూసివేత

అమ్మకంపన్నుకు సిరనన

బళ్లారి, జనవరి 2: తమపై అన్యాయంగా అమ్మకంపన్ను విధిస్తున్నందుకు, ఆ పన్ను వసూలు చేయడంలో వాణిజ్యపన్ను అధికారులు తమను బాధిస్తున్నందుకు నిరసనగా బళ్లారిలోని హోటళ్లన్నిటినీ హోటల్ యజమానులు మూసివేశారు.

హోటళ్లపై అధికారులు అన్యాయంగా అమ్మకంపన్ను విధించి, హోటల్ యజమానులను బాధించే విధానాన్ని ప్రజలదృష్టికి, ప్రభుత్వం దృష్టికి తేవడానికి, హోటల్ యజమానులు చాలా అయిష్టంగానే ఈ చర్యకు పూనుకోవలసివచ్చిందని, తమ సమస్యలను ప్రభుత్వము విచారించి వెంటనే తొలగించవలసి అక్కడి హోటల్ యజమానుల ప్రతినిధి శ్రీ జి. ఎస్. ఉడుపి పత్రికా విలేకరులకు చెప్పారు.

లండన్, జనవరి 2: స్టెర్లింగు నిల్వలు డిసెంబరు మాసంలో 55 మిలియన్ స్టెర్లింగు మేర కు తగ్గి పోయాయి. ఇప్పుడు నిల్వలు మొత్తం 1185 మిలియన్ స్టెర్లింగు వున్నది.



శ్రీ తుమ్మల సీతారామమూర్తిచౌదరి 61 వ జన్మదినోత్సవ సభ దృశ్యం. వేదికపైన డాక్టరు వెంపటి సూర్యనారాయణ, శ్రీ తుమ్మల దంపతులు. నిలబడివున్నవారు అభ్యర్థనసంఘ ప్రముఖులు కరణం అంకమ్మచౌదరి, చర్ల జనార్దనస్వామిగార్లు.

ఆధునికాంధ్ర సాహిత్యంలో శ్రీ తుమ్మలవారి విశిష్టత

61-వ జన్మదినోత్సవసభలో అభినందనలు

తెనాలి, డిసెంబరు 28: ఆధునిక సాహిత్యం, తెనుగులెంక తుమ్మల సీతారామమూర్తి గారి 61 వ జన్మదినోత్సవం తెనాలి శ్రీకృష్ణా కమ్ము ఆడుపక్షి అవరణలో జాతీయ వెంపటి సూర్యనారాయణ గారి అధ్యక్షతన జరిగింది. ఈ ఉత్సవాన్ని శ్రీ కరణం అంకమ్మచౌదరి (తుమ్మలవారి శిష్యులు, పూండ్ల నివాసి) శ్రీ కృష్ణా కమ్ము ఆడుపక్షి కార్యకర్తలు, పద్యోదయ కార్యకర్తల సహకారంతో నిర్వహించారు. ఆవరణంతా కవిగారి జన్మదినోత్సవం పండిత్వంగా చక్కగా అలంకరించారు. సభా వేదిక, గాంధీమహాత్ముని ఛాయాచిత్రంతో, సీతారామమూర్తి గారి రచనలతోను అలంకరించారు. ఈ జన్మదినోత్సవసందర్భంలో ఉదయం 10 గంటల నుండి సరస్వతీ పూజాకార్యక్రమం, హరికథాకాలక్షేపం 5 గంటలనుండి బహిరంగసభా జరిగాయి.

ప్రాతః కాలం 4 గంటలకు ప్రాతః కాలప్రార్థన పద్యపఠనంతో మొదలు ఉత్సవం ఆరంభమైంది. ఈ సందర్భంలో డాక్టరు వెంపటి సూర్యనారాయణ గారు ప్రపంచవ్యాప్తి చేసిన కవిసార్వభౌమ బిరుదాన్ని అందించిన ఏసుక్రీస్తు ప్రభువు పుట్టినరోజు కాబట్టి తెలుగు లెంక కూడా పుట్టడం ఒక అపూర్వ ఘటనం కాదిన్నారు. మహాత్ముని జీవితి గాథను, ఆయన బోధనను ఆంధ్రప్రజ సీతారామకు అందించాలని దైవప్రార్థన చేసి తమ ప్రసంగాన్ని శ్రీ చౌదరి జన్మించటానికి కారణమైన ఉండవల్లి గ్రామాన్ని వర్ణించారు.

ఉదయం పరిస్వతీ పూజా కార్యక్రమం ఆరంభమైంది. శ్రీ శిష్టా రాజశేఖరం (విజయవాడ ప్రభుత్వ సంగీత కళాశాల సంగీతాచార్యులు) గారు తాము రచించిన "సమతా పతాకం" గీతంతో ప్రార్థన చేసిన పిమ్మట కరణం అంకమ్మ చౌదరిగారు వచ్చిన అతిథులకు, పెద్దలకు స్వాగత పలకవలసిన శ్రీ సీతా రామమూర్తి దంపతులకు మాతవ పత్రాలతో, చందన తాంబూలాలతో మాటవదహారు పూవాయల భక్తి కానుకను సమర్పించారు. చామంతి పుష్పాలతో కేసు పండ్లతో, చిల్లర నాణాలతో ఆ దంపతులకు పూజచేశారు. అటుపిమ్మట అధ్యక్షులు తమ తొలి పలుకులలో ప్రస్తుత పద్యాన్ని వ్యక్తిగతంగా సీతారామమూర్తి గారి విమర్శనంగాక ఆంధ్ర జీవితానికి వారు తమ ఉదాత్తమైన, అనుద్వేగకరమైన వాణీద్వారా అందించిన పారస్వతి మూర్తికి తగ పద్యమనుకి పక్కోణించారు.

ఈ కార్యక్రమంలో శ్రీయులు వి. రమణారెడ్డి, ఎం. పి. (సరహారావు పేట కాలేజ హిందీ లెక్చరరు), శ్రీ బాగల్లు సుధ (ప్రహదరావు, (విజయవాడ లయోలా కాలేజ తెలుగు లెక్చరరు) బుర్రా సుబ్బారావు, తోట మూర్తి వెంకటేశ్వర్లు, కొత్తపల్లి వెంకటరత్నం, జాస్తి వెంకట పరిపయ్య, ఉప్పలపాటి నాగయ్య, పామర్లపాటి కోటయ్య, పరుచూరి వెంకయ్య, కొమ్మనంటి వీరభద్రాచార్యులు (పల్నాటి కవి) శిష్టా రాజశేఖరం, పినిశెట్టి శ్రీరామమూర్తి (సినీ రచయిత) తుమ్మల బసవయ్య (విజయవాడ), కొడూరు) బట్టిపాటి వెంకట సుబ్బయ్య, దర్శి జనార్దనస్వామిగార్లు పాల్గొని సీతారామమూర్తిగారికి తమ శుభాకాంక్షలను సమర్పించి వారికి తమ శుభాకాంక్షలను తెలియజేశారు.

తదనంతరం సీతారామమూర్తి గారు తమ కృతజ్ఞత తెలుపుతూ పద్యాలు వ్రాసిన వాళ్ళకంటే వారి రచనలలోని గొప్పతనాన్ని గుర్తించి వారికి ఉత్సాహముకలిగించి ప్రోత్సహించే పెద్దలు, అభిమానులు ఎంతో గొప్పవారనీ, తమలో ఏదైన విశేషత గోచరించితే దానికి పెద్దల హాంగర్చి ప్రభావంవల్ల కలిగిన ప్రేరణ ఫలితంగా యుంగధరాని కనుకూలమైన రచనలను తాము వ్రాయుటయే కారణమని వివరయంగా వెల్లడించారు.

సాయంకాలం తెనాలి సర్వోదయ సేవాకేంద్ర హిందీ విద్యార్థినులు చేసిన పాయంకాల ప్రార్థనతో బహిరంగ సభా కార్యక్రమం అరంభమైంది. అధ్యక్షులు డాక్టరు వెంపటి సూర్యనారాయణగారు సాదాసీదా మనం అస్పష్టగా మాటమిల్లబచ్చే ప్రయోజనానికి ధియాపడవలసిన పనిలేదనీ, అంతకంటే ఎక్కువగా నేడు మానవజీవితంలో పరిస్థితులపైయున్న అపర్యాప్త జీవితానికి ఎక్కువ ధియాపడవలసిన ఉన్నదనీ, సమాజాన్ని ఆశాజాంధకారంలోనుంచి జ్ఞానజ్యోతివైపు నడిపించే నాయకత్వం మంటలు ఇప్పుడు కావలసిన సాహిత్యకారులేనని, కనుక ఈ పరమ పత్రాన్ని సీతారామమూర్తి గారి వలె సాహిత్యకులందరూ గుర్తించవలసి ఉంటుందని తమ ప్రారంభోపన్యాసంలో ప్రకటించారు.

శ్రీ వి. రమణారెడ్డి (సరహారావు పేట కాలేజ హిందీ లెక్చరరు) బహిరంగసభను ప్రారంభిస్తూ శ్రీ తుమ్మల వారి రచనా విశేషాన్ని, వారి రచనలలో ప్రతిబింబించిన యుగధర్మాన్ని వివరిస్తూ సంక్షిప్తోపన్యాసం చేశారు.

తదనంతరం శ్రీ శివశంకరస్వామి, శ్రీ సీతారామమూర్తి గారిని ఆశీర్వదిస్తూ వారి సమాజసేవను కొనియాడారు, ఆస్థాన విద్వాంసులు, ప్రతిభగల, అజాత శత్రువు అని కొనియాడారు. సీతారామమూర్తి గారి ఆశీర్వదిస్తూ వారి సమాజసేవను కొనియాడారు, రిటయర్డ్ ఇన్స్పెక్టరు, పాలకొండ, శ్రీకాకుళం జిల్లా 20-00

బంగా వెంకటరావు రెడ్డిపల్లి అగ్రహారం 10-00

కె. వెంకటేశ్వరరావు తిరుపతి 5-00

తూనగల వెంకటసుబ్బయ్య గొల్లపల్లి 5-00

జిల్లా పరిషత్ హైస్కూలు సుబ్బంపేట, కాదంగి 15-00

కె. విష్ణుమూర్తి, బత్తిలి 5-00

కె. రాజేశ్వరమ్మ,, 5-00

పోటుమూరి రామచంద్రం ఏలూరు 10-00

శ్రీ జాగేశ్వరరావు, 'ఆంధ్రపత్రిక' ఏజెంటు (కైకలూరు) ద్వారా వసూలు:

గొల్లు అప్పారావు అండ్ కంపెనీ కైకలూరు 5-00

డి. పి. ఎ. రాజు, కైకలూరు 5-00

పి. రామకాన్ చిలకలూరిపేట 5-00

ఇనకొల్లు ఆదిలక్ష్మమ్మ పెద్దూరు 5-00

పొగ్గంపు సత్యనారాయణ, కిరాణాస్టోరు, అనకాపల్లి 5-00

కె. వి. కృష్ణమూర్తి, చీరాల 3-00

ఎం. శ్రీరామచంద్రశాస్త్రి ఎం. వ్యాగ్లిమూరి విజయపురి సౌత్ 2-00

గడ్డి వీరారెడ్డి, కొమాటిగ్రామం 2-00

ఎస్. ఎస్. శర్మ, హైదరాబాదు 2-00

పుల్లారెడ్డిగారి పుల్లమ్మ కాకతోట 2-00

గాయపాటి వెంకటమణి తిరుపతి 1-03

రివర్ హైస్కూలు 7 వ తరగతి విద్యార్థులు లొద్దిపల్లి 1-00

ఎం. ప్రభాకరాయుడు తోలపల్లి గూడూరు 5-00

ఎం. భూమయ్య, నెల్లి 3-50

శ్రీ రామభక్త మందిర్ మద్రాసు 1-16

మంగిలిపెల్లి ఎల్లయ్య, గుండాల 1-16

మోట్లు జానకాయణ, దామర పీనపల్లి 1-16

తమరుపల్లి వీరాస్వామి సోమవారం 1-16

వామిడి వీరయ్య మునిపంపుల 1-16

దుగ్గు రాజయ్య, చిట్టిపాలు 1-16

మిహా చిన్న కనకయ్య గుండాల 1-16

ఇటికల సుందరయ్య అమ్మగూడెం 1-16

మార్కు ఎల్లయ్య, కొండూరు 1-16

గోదుమల వెంకటరాములు కొడకండ్ల 1-16

గోదుమల ఎల్లయ్య, కొడకండ్ల 1-16

ఎడిపె మూర్తియ్య వాణీ హోటల్ 0-56

ఎండి వెంకటపేటం, పి. కాల కృష్ణయ్య, తుమ్మలగూడెం 1-12

యాదిరెడ్డి ఎల్లయ్య 1-16

బంగారయ్యల దేముల్లు, కుంకుడు మార్కెట్, విశాఖపట్నం 10-16

బొర్లంకి అప్పారావు విశాఖపట్నం 1-16

ఎం. రాధాకృష్ణమూర్తి గుంటూరు 2-00

కె. నిర్మలాదేవి, కొత్త చెర్వు 2-00

కె. లక్ష్మీ నారాయణరావు కొత్తపేట 2-00

మహాత్మా పెద్ద పన్న విరువపురం 1-00

శ్రీశైల జీర్ణోద్ధరణ నిధి

నేటి విరాళాలు

మద్రాసు, జనవరి 3: శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జునస్వామి వారి జీర్ణోద్ధరణనిధికి నేడు ఆంధ్ర రాష్ట్ర కార్యాలయానికి చేరిన విరాళాలు:

డాక్టరు పి. గోపాల్ రావు, మెడికల్ ఆఫీసరు, గవర్నమెంట్ డిస్పెన్సరీ, నెల్లూరు 116-00

విశ్వనాథ సూర్యనారాయణ, రిటయర్డ్ ఇన్స్పెక్టరు, పాలకొండ, శ్రీకాకుళం జిల్లా 20-00

బంగా వెంకటరావు రెడ్డిపల్లి అగ్రహారం 10-00

కె. వెంకటేశ్వరరావు తిరుపతి 5-00

తూనగల వెంకటసుబ్బయ్య గొల్లపల్లి 5-00

జిల్లా పరిషత్ హైస్కూలు సుబ్బంపేట, కాదంగి 15-00

కె. విష్ణుమూర్తి, బత్తిలి 5-00

కె. రాజేశ్వరమ్మ,, 5-00

పోటుమూరి రామచంద్రం ఏలూరు 10-00

శ్రీ జాగేశ్వరరావు, 'ఆంధ్రపత్రిక' ఏజెంటు (కైకలూరు) ద్వారా వసూలు:

గొల్లు అప్పారావు అండ్ కంపెనీ కైకలూరు 5-00

డి. పి. ఎ. రాజు, కైకలూరు 5-00

పి. రామకాన్ చిలకలూరిపేట 5-00

ఇనకొల్లు ఆదిలక్ష్మమ్మ పెద్దూరు 5-00

పొగ్గంపు సత్యనారాయణ, కిరాణాస్టోరు, అనకాపల్లి 5-00

కె. వి. కృష్ణమూర్తి, చీరాల 3-00

ఎం. శ్రీరామచంద్రశాస్త్రి ఎం. వ్యాగ్లిమూరి విజయపురి సౌత్ 2-00

గడ్డి వీరారెడ్డి, కొమాటిగ్రామం 2-00

ఎస్. ఎస్. శర్మ, హైదరాబాదు 2-00

పుల్లారెడ్డిగారి పుల్లమ్మ కాకతోట 2-00

గాయపాటి వెంకటమణి తిరుపతి 1-03

రివర్ హైస్కూలు 7 వ తరగతి విద్యార్థులు లొద్దిపల్లి 1-00

ఎం. ప్రభాకరాయుడు తోలపల్లి గూడూరు 5-00

ఎం. భూమయ్య, నెల్లి 3-50

శ్రీ రామభక్త మందిర్ మద్రాసు 1-16

మంగిలిపెల్లి ఎల్లయ్య, గుండాల 1-16

మోట్లు జానకాయణ, దామర పీనపల్లి 1-16

తమరుపల్లి వీరాస్వామి సోమవారం 1-16

వామిడి వీరయ్య మునిపంపుల 1-16

దుగ్గు రాజయ్య, చిట్టిపాలు 1-16

మిహా చిన్న కనకయ్య గుండాల 1-16

ఇటికల సుందరయ్య అమ్మగూడెం 1-16

మార్కు ఎల్లయ్య, కొండూరు 1-16

గోదుమల వెంకటరాములు కొడకండ్ల 1-16

గోదుమల ఎల్లయ్య, కొడకండ్ల 1-16

ఎడిపె మూర్తియ్య వాణీ హోటల్ 0-56

ఎండి వెంకటపేటం, పి. కాల కృష్ణయ్య, తుమ్మలగూడెం 1-12

యాదిరెడ్డి ఎల్లయ్య 1-16

బంగారయ్యల దేముల్లు, కుంకుడు మార్కెట్, విశాఖపట్నం 10-16

బొర్లంకి అప్పారావు విశాఖపట్నం 1-16

ఎం. రాధాకృష్ణమూర్తి గుంటూరు 2-00

కె. నిర్మలాదేవి, కొత్త చెర్వు 2-00

కె. లక్ష్మీ నారాయణరావు కొత్తపేట 2-00

మహాత్మా పెద్ద పన్న విరువపురం 1-00

చలిగాడ్పులవల్ల 17 మంది మృతి

ఖగారియా ప్రాంతంలో చలిగాలి ఉధృతం

ఖగారి, జనవరి 3: బాంఘీర్ జిల్లాలోని ఖగారియా ప్రాంతంలో గత 12 రోజులనుంచి ఉధృతంగా వీస్తున్న చలిగాడ్పులవల్ల ఇంతవరకు 17 మంది మరణించారు. దాదాపు వెయ్యి పశువులు ప్రాణాలు కోల్పోయాయి.

జనవరి 12 వ తేదీ శుక్రవారం నుంచి

రాష్ట్ర రాజధానినుంచి ప్రచురణ

ప్రజాప్రభ

టెలిగ్రామ్స్: ప్రజాప్రభ టెలిఫోను: 35075

డబుల్ క్రౌను 6 పేజీలు 5 నయాపైసలు

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

ప్రతి రోజూ హైదరాబాదులో సాయంత్రం వెలువడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య కేంద్రాలకు ఉదయానికి అందుతుంది. రోజువారీ నక్షత్ర ఫలితాలు, మార్కెటుధరలు, ప్రత్యేక రాజకీయ విలేఖరి వ్యాఖ్యలు, వ్యాసాలు, అనేక ఇతర ఆకర్షణలు.

★

ఏజన్సీ వివరాలకు జనరల్ మేనేజరు,

'ప్రజాప్రభ'

లింగంపల్లి, హైదరాబాదు-27.

భారతీయ వ్యవసాయ ప్రదర్శనము

బ్లెండ్ గ్రౌండ్స్, మద్రాస్

ప్రారంభము 1962 జనవరి 14 తేది

దక్షిణ ఇండియాలో ఇదివరకెప్పుడు యేర్పాటుగాని

బ్రహ్మాండమైన ప్రదర్శనము

వ్యవసాయము

నందును

ఇతర విజ్ఞానశాస్త్రము

లందును

భారతదేశ బహుముఖ

పురోభివృద్ధిని

చిత్రవిచిత్రముగా వివరించు

ప్రదర్శనము

నిర్వాహకులు:

భారత్ కృషిక్ సమాజ్

ARUNA

భారత ప్రభుత్వము

వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వశాఖ

ఆల్ ఇండియా హాండిక్రాఫ్ట్స్ బోర్డు

ఉన్నికార్పెట్లు, రగ్గులు, డ్రగ్గెట్ల ఎగుమతి అభివృద్ధికి ప్రత్యేకపథకం

1961 జూలై 1 వ తేదీనుండి 1962 జూన్ 30 వ తేదీలకు ఉన్ని కార్పెట్లు, రగ్గులు, డ్రగ్గెట్ల ఎగుమతి అభివృద్ధికి ప్రత్యేక యోగ్యత పథకమును అమ్మయింపజేయుటకు వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వ శాఖలోని ఎన్పోర్టు ప్రమోషన్ డైరెక్టరేటువారు తీర్మానించిరి.

ఈ క్రింద వారిని దిగుమతి చేసికొనుటకు అనుమతులు:

(i) డైస్ అండ్ కెమికల్సు

(ii) ముడిఉన్ని, వూలీ టాప్, షెడ్ వూల్ వగైరా (కార్పెట్ల విషయంలోను క్రింద శ్రీ ఆర్ బోర్డు నిబంధనలకు లోబడి 20/- తక్కువ వుండరాదు)

ఎగుమతి విలువలో శ్రీ ఆర్ బోర్డు వంతు 5%.

(ఎ) కార్పెట్లు చదరం అంగుళానకు 60 రేకల అంతకన్నా ఎక్కువ నూలు పున్నతోడుల ఎగుమతి విలువలో శ్రీ ఆర్ బోర్డు వంతు 10%

(బి) కార్పెట్లు చదరం అంగుళానకు 61 రేకల అంతకు పైన నూలు పున్నతో ఎగుమతి విలువలో శ్రీ ఆర్ బోర్డు వంతు 20%.

ఎగుమతిదారులు రేకల పరిమాణం క్రింద పేర్లు నమోదు చేసికొని యాన్యుటీయం ఎగుమతిదారులు, వీరి తిరుగుబడులలో 1961-62 సం కు నందు విధించియున్నట్లే ఆకర్షవరమైన పత్రములతో ఆల్ ఇండియా హాండిక్రాఫ్ట్స్ బోర్డువారు దరఖాస్తు చేయవలెను. ఇందుకు సంబంధించిన వివరములు ఆల్ ఇండియా హాండిక్రాఫ్ట్స్ బోర్డు, జనపథ్, కాన్ కాన్ప్లేస్, న్యూఢిల్లీ వారినుండి లేదా సమీపమున తమకు దగ్గర క్రింద నున్న ఎన్పోర్టు ప్రమోషన్ కౌన్సిల్ క్రింద నున్న రీజనల్ ఆఫీసులో యిచ్చిన వివరములు తెలుసుకొనగలరు.

DA-34(7)/61

పరింగల్లు గూడెం పెద్దపట్టగలాటా

కూలిరేటుపై అమాలీలు - వర్తకులమధ్య సంఘర్షణలు: కొందరికి గాయాలు

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, డిసెంబరు 31: ఆదివారం తెలియని రైతుకూలీల పేలంపాట జరుగుతూ ఉండడమూ అమాలీలు - వర్తకులమధ్య జరిగిన ఘర్షణ ఫలితంగా నిలిచిపోయింది.

పేలంపాట ప్రారంభించిన తర్వాతి కొద్దిసేపటికి అయిన ఘటనలను గుర్తుపెట్టుకుని ఒక్కొక్క దానికు ఒక్కొక్కటి కూలీగా ఇవ్వాలని అమాలీలు పట్టుబట్టారనీ, దానికు రెండు అణాలు కూలీ చూపాలని ఉండగా ఇంకా హెచ్చుకూలిని కోరుతుంటారు వర్తకులు నిరాకరించి తాము తమ వర్తకులకు పని కూలీలద్వారా కొనిపోయే ప్రయత్నం చేసుకోగలమన్నారని అతనితో మాట మాట పెరిగి దాదాపు 100 మంది అమాలీలకు, పేలంలో పాల్గొనవచ్చిన వర్తకులకుమధ్య చిన్నపాటి చెప్పులాట జరిగిన ఫలితంగా పేలం నిలిపివేయబడిందని తెలుస్తున్నది.

కొంతమంది వర్తకులతో సహా పేలం నిర్వహకులు, పోలీసు సిబ్బందికి గాయాలు, పేలంలో పాల్గొని వర్తకులకుమధ్య చిన్నపాటి చెప్పులాట జరిగిన ఫలితంగా పేలం నిలిపివేయబడిందని తెలుస్తున్నది.

కొంతమంది వర్తకులతో సహా పేలం నిర్వహకులు, పోలీసు సిబ్బందికి గాయాలు, చెప్పులు కొన్ని తగిలిపోయినట్టు తెలుస్తున్నాయి.

ఈ సందర్భంలో రైతు కూలీలకు వర్తకులు పెట్టుకున్న దరఖాస్తులలో సుమారు 18 మంది గాయపడ్డారు.

అల్జీరియాలో దౌరన్యాలు

అల్జీర్స్, జనవరి 3: నిన్న అల్జీరియా అంతటా జాతీయవాదులకూ యూరోపియన్ దౌర్జన్యకారులకూ గల సంఘర్షణలలో 4 గురు మరణించగా 18 మంది గాయపడ్డారు.

సింహాచలం వరాహ నరసింహాలయం

మైసూరు గవర్నర్ దంపతుల సందర్శన

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, జనవరి 3. మైసూరు గవర్నర్ శ్రీ జయచామరాజేంద్ర వడియార్, వారి భార్య-తమ యాత్రా సందర్భంగా నేటి ఉదయం సింహాచలం వరాహ నరసింహస్వామి దేవాలయాన్ని సందర్శించారు. గవర్నర్ దంపతులకు సంప్రదాయసిద్ధమైన ఆలయ మర్యాదలతో

గంటల పంచాంగం

శ్రీ క్లీలనామసంవత్సర మార్గశిరబహుళత్రయోదశి గురువారం

1962 సం॥ జనవరి 4 గురువారం గు॥ త్రయోదశి రా॥ 10-42; శ్రేష్ఠ తె॥ 4-35; వర్జ్యం ప॥ 10-57 ల 12-29 తు॥ త్రయోదశి జనవరి 5 శుక్రవారం శు॥ చతుర్దశి రా॥ 8-37; మూల రా॥ 3 3; వర్జ్యం ప॥ 12-4 ల 1-34 తు॥ వ్యా॥ రా॥ 1-33 ల 3-3 తు॥

ఆంధ్రపత్రిక

ఒకపలియని భుపరంబిత
కరకర తుప్రియము తన మనంబున కను దా
దాంతుడు నని నేయుమనిని
నకాయుజుడు పరమార్థకథకుం శెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్లీలనామసంవత్సర మార్గశిరబహుళత్రయోదశి గురువారం

సాలజార్ అవస్థ

పోర్చుగీసు నియంత సాలజార్ కష్టాలు ఇప్పుడు ప్రారంభం కాలేదు; అని ఆయన అధికారంలోకి వచ్చిన రోజునే ప్రారంభమైనాయి. అందుచేతనే ఆయన తన స్వంత దేశంలో కూడా ప్రజాస్వామ్యాన్ని బూనీ చేసి పారవేశాడు. ధొంగ ఎన్నికలు, ప్రతిపక్షాలను రూపుమాపడం మొదలైన పనులన్నీ ప్రారంభం చేశాడు. పోర్చుగీసు ప్రజలు ఇంతకాలం అతని నియంతృత్వాన్ని సహిస్తూ వచ్చారు. ఇంకా కొంతకాలం కూడా సహించగల శక్తి వారికి వున్నట్లే తోస్తున్నది. అయినా పోర్చుగల్‌లో డా॥ సాలజార్ పతనం ఆ దేశంలో ప్రారంభం అయిందనుకోవడం పొరపాటు. అది పోర్చుగీసు వలసల్లోనే ప్రారంభమైంది. క్రమంగా పోర్చుగల్‌కు కూడా వ్రాకింది. అంటే, పోర్చుగల్ ప్రజల్లో కూడా వలసల్లో సాగుతున్న స్వాతంత్ర్య ఉద్యమ చైతన్యాన్ని జాగృతిని కల్గిస్తున్నది. 20 వ శతాబ్దపు చరిత్రలో ఇదే విచిత్రమైన విషయం.

అంగోలాలో డా॥ సాలజార్, అతని అధికారులు, సైన్యము సాగిస్తున్న ఘోరహత్యాకాండ ఎంతటి వారినైనా కళ్లు తేరిపించేదిగావుంది. ఇదంతా సాగరికన అని ఆయన అభిప్రాయం. బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్ హోంకూడా అట్లాగే అనుకుంటున్నారు; కాని చరిత్ర వీరికి అనుకూలంగా లేదు. అది అసలు విషయం ఏమిటో బహిరంగం చేస్తున్నది. పోర్చుగీసు వలసలలో విముక్తికోసం పోర్చుగల్ విముక్తి అని కూడా చెప్పడం సాధ్యం అవుతున్నది.

పోర్చుగీసు వలసలలో చెలరేగుతున్న ఆందోళన, విప్లవ పోరాటం పోర్చుగల్‌లో కూడా ప్రతిధ్వనిస్తున్నాయంటే, అక్కడి ప్రజల భావం ఎట్లా వున్నదో వ్యక్తం అవుతున్నది. సంవత్సరం క్రింద గల్వాహో తిరుగుబాటు, మొన్న జరిగిన ఎన్నికలలో సాలజార్ వ్యతిరేకులు విమానం మీద వచ్చి కరపత్రాల ద్వారా ప్రజలను హెచ్చరించడం, ఇప్పుడు పోర్చుగల్ భూభాగంలో తిరుగుబాటు [స్వల్పమైన దే అయినా] జరగడం ఇవి అన్నీ పై విషయాన్నే వ్యక్తం చేస్తున్నాయి. డా॥ సాలజార్ అధికారంలోకి వచ్చి దాదాపు 30 సంవత్సరాలవుతుంటే, పోర్చుగల్‌లో ఇటువంటి పనులు ఇప్పుడే ప్రారంభం కావడం ఏమిటని ప్రశ్న నే అందుకు ఇంతకన్నా వేరే ప్రత్యుత్తరం లేదు.

ప్రపంచంలో ఏ నియంతా చరిత్రగతిని గమనించకపోవడం సహజంగా వున్న విషయమే. కాని చరిత్ర వారిని ఎప్పుడూ సహించలేదు. కూకటివేళ్లతో సహా పెల్లగించి వేస్తూ వచ్చింది. అయితే, ఇప్పుడు డా॥ సాలజార్ నియంతృత్వం విచిత్రమైనది. ప్రపంచంలో కొన్ని ప్రజాస్వామ్యరాజ్యాలు తమకోసం-ఆయన్ను బలపరుస్తున్నాయి. ఆయనను వెనుకవేసుకువస్తున్నాయి. పూర్వపు నియంతలను కూడా ప్రజాస్వామ్యరాజ్యాలు కొన్ని బలపరచడం, సమర్థించడం వుంది. కాని ఆ నియంతలు నిల్వలేదు. ఇప్పుడు ఈయనకూడా నిలుస్తాడనడానికి, ఆ స్కారం కన్పించడంలేదు. ఇది ఎప్పుడు జరుగుతుంది అన్నదే సమస్య. ఇందుకు చాలాకాలం పట్టవచ్చునని కొందరు అంటున్నారు. కాని చరిత్రలో బహు సంఘటనలు ఎవ్వరూ అనుకోకుండా జరిగినవి చాలా వున్నాయి. చరిత్ర టక్కరిది. దాని టక్కరితనాన్ని కనిపెట్టడం కష్టం. అందువల్ల చరిత్ర డా॥ సాలజార్ పట్ల ఎట్లా ప్రవర్తిస్తుందో, ఇప్పుడు ఎవ్వరూ చెప్పలేరు.

నూనెపరిశ్రమ

భారత పారిశ్రామికాభివృద్ధికి మరొక బలీయమైన చిహ్నంగా అస్సాంలో నున్నతి నూనెశుద్ధికర్మాగారానికి ప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం చేశారు. భారత జాతికి మాతన సంవత్సరాది బహుమతిగా దీనిని సమర్పించారు. పారిశ్రామికంగా సత్వరం అభివృద్ధిచెందదలుస్తున్న ప్రజానీకానికి ఇంతకుమించిన ఉత్తమ బహుమతి మరొకటి వుండబోదు. అందుకు కారణం జాతీయ ఆర్థిక వ్యవస్థలో నూనెలు, నూనెపదార్థాలు కీలకమైన స్థానాన్ని ఆక్రమించి వుండడమే.

పారిశ్రామిక పాటవానికి యంత్రబలం ప్రధానం. ఆ యంత్రాలను నడపడానికి రకరకాల నూనెలు అత్యావసరం. నూనెల సప్లయిలో స్వయంపోషకం కావంతవరకు అనుకున్న ప్రకారం యంత్రబలం ఉపయోగపడదు; ఉత్పత్తి జరగదు. చివరకు మోటారుకారు మొదలు విమానంవరకు అన్ని నిరుపయోగం కాగలవు. దేశభద్రతకే ముప్పు రాగలదు.

1954 వరకు మనకు అన్ని రకాల నూనెలు విదేశాల నుంచి దిగుమతి జరిగేది. ఆతర్వాత ప్రయివేటు కంపెనీల ద్వారా మూడు నూనెశుద్ధి కర్మాగారాలను దేశంలో ఏర్పాటు చేశారు. బర్మాషెల్, స్టాండర్డ్ వాక్యూమ్ కంపెనీల వారు బొంబాయిలో రెండింటిని, అస్సాం ఆయిల్ కంపెనీ వారు దిగ్‌బాయ్‌లో ఒకదానిని, విశాఖపట్టణంలో కాల్‌టెక్స్ కంపెనీ వారు ఒకదానిని నెలకొల్పారు. 1961 నాటికి వీటి ఉత్పాదకశక్తి 60 లక్షల టన్నులు మాత్రమే. ఇది చాలక సాలుకు 100 కోట్ల రూపాయల నూనెలను విదేశాల నుంచి ఇంకా దిగుమతి చేసుకోవడం జరుగుతూవుంది.

ఈ పరిస్థితిలో ద్వితీయ పంచవర్ష ప్రణాళికక్రింద దేశంలో నూనెల వాడకం నూటికి 60 వంతులు హెచ్చింది. తృతీయ ప్రణాళికక్రింద ఇది ఇంకా పెరగనున్నది. కనుక సత్వరం మరికొన్ని నూనెశుద్ధి కర్మాగారాలు అవసరమైనాయి. అందువల్లనే అస్సాంలోని నున్నతి, బీహారులోని బరౌనీ, గుజరాత్‌లో కోయిలీ ప్రాంతాలలో ప్రభుత్వపరంగా మూడు నూనెశుద్ధి కర్మాగారాలను స్థాపించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. తృతీయప్రణాళిక చివరకు 200 కోట్ల రూపాయల వరకు నూనె శుద్ధికర్మాగారాలకు పెట్టుబడిపెట్టడానికి సిద్ధపడింది. 1965 నాటికి దేశంలో నూనెల ఉత్పాదకశక్తిని 110 లక్షల టన్నులవరకు పెంచదలచింది.

అయితే 1965 నాటికి దేశంలో నూనెల అవసరం కూడా 150 లక్షల టన్నుల వరకు పెరుగుతుందని అంచనా వేశారు. కనుక ప్రయివేటు రంగంలోవున్న మూడు, పబ్లిక్ రంగంలోవున్న మూడు-మొత్తం ఆరు నూనెశుద్ధి కర్మాగారాలకు చేతినిండా పని వుండగలదన్నమాట. బహుశా విదేశాలనుంచి దిగుమతుల తగ్గింపు కూడా అధికంగా వుండగలదనే భావించవచ్చు.

ఈ విషయాన్ని విదేశ కంపెనీలు గుర్తించడం అవసరం. దేశంలో నూనెల అవసరం హెచ్చుగా కలదని తమ శుద్ధాధికారాన్ని ధరల నిర్ణయంలోను, నూనెల క్రయవిక్రయాలలోను అవి చెలాయించడానికి ప్రయత్నించ ప్రయోజనం లేదు. నూనె గనుల త్రవ్వకంలోను, నూనెశుద్ధి కర్మాగారాల స్థాపనలోను, నిపుణులకు శిక్షణ ఇవ్వడంలోను - సహకరిస్తున్న విధంగానే నూనె మార్కెట్ సమస్యలలో కూడా భారత ప్రభుత్వ జాతీయ ధోరణిని సుహృద్భావంతో అర్థం చేసుకొని సహకరించడం శ్రేయస్కరం. భారత ప్రభుత్వంకూడా విదేశ ఆర్థిక సహాయం పొందడంలో ఒకరితో మరొకరికి పోటీపెట్టి స్వప్రయోజనాలను సాధించుకుంటున్నదనే మాట రానివ్వకుండా వ్యవహరించాలి. నూనెశుద్ధి కర్మాగారాలన్నింటికి అవసరమైన క్రూడ్ ఆయిల్ సప్లయిలపట్ల పట్టుదల వహించి పారిశ్రామికంగా దేశంలో పెరుగుతున్న అవసరాలు తీర్చడానికి శ్రద్ధచూపాలి.

న్యూఢిల్లీ, జనవరి 3 మద్రాసురాష్ట్రంలోని టాటాకోరా నేపథ్య ప్రయివేటురంగంలో నెలకొల్పబడే ఎరువుల ఫ్యాక్టరీకి కేంద్రం లైసెన్స్ మంజూరు చేసింది. ఒక అమెరికా సంస్థ సహకారంతో దీనిని కొచారి అండ్ ఫస్ట్ నిర్మిస్తారు.

గురజాడ శతజయంతి: కందుకూరి సంస్మరణోత్సవాలు

ఆంధ్రప్రభుత్వంచే రెండు సంఘాలు ఏర్పాటు

హైదరాబాదు, జనవరి 3: మహాసంఘ సంస్కర్తలు, సాహిత్యవేత్తలు అయిన స్వర్గీయ కందుకూరి వీరేశలింగం పంతులుగారి సంస్మరణోత్సవము, గురజాడ అప్పారావుగారి శతజయంతి ఉత్సవములు వైభవముగా నిర్వహించాలని నిశ్చయించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు రెండు సంఘాలను ఏర్పాటు చేశారు.

శ్రీ వీరేశలింగం సంస్మరణోత్సవ సంఘానికి శ్రీ అవుల పాంబశివరావు, శ్రీ గురుజాడ అప్పారావు శతజయంత్యుత్సవ సంఘానికి శ్రీయోగి వేమన్న సమితి కార్యదర్శులుగా పనిచేస్తారు. ఒక్కొక్క సంఘానికి ఖర్చుల నిమిత్తము రు 12500 లు మంజూరు చేశారు.

వీరేశలింగం సంస్మరణ సంఘం

శ్రీ కందుకూరి వీరేశలింగం సంస్మరణ సంఘంలో ఈ క్రిందివారు సభ్యులుగా వున్నారు: 1. ముఖ్యమంత్రి (అధ్యక్షుడు) 2 డా॥ వి. భాస్కరరెడ్డి, 3. శ్రీ ఎ. కాశీశ్వరరావు, 4. విద్యామంత్రి, 5. విద్యాశాఖ కార్యదర్శి లేదా వారి ప్రతినిధి, 6. శ్రీ పాలపర్తి నరసింహం, 7. తిల్లా ప్రగడ ప్రకాశరావు, 8. దివాన్ బహదూర్ శ్రీ వి. వి. శ్రీహరిరావు నాయుడు, 9. శ్రీ డి. కృష్ణశాస్త్రి, ఆకాశవాణి, 10. శ్రీ కల్లూరి సుబ్బారావు, 11. శ్రీ పి. సుందరయ్య, 12. శ్రీ యం. ఆర్ అప్పారావు, 13 శ్రీ శాకం, కాశీనాథ, 14. శ్రీమతి పి. అమ్మన్నరాజా, 15 శ్రీ పాతూరి నాగభూషణం, 16. శ్రీ వి. ఎస్ మూర్తి, 17. కార్యదర్శి హితకారిణి సమాజము 18. ఎస్. గోవింద రాజులు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు 19. శ్రీ అవుల పాంబశివరావు (సమన్వయకర్త) 20. శ్రీ వి. వి. రాజు, పి. పి కార్యదర్శి.

గురజాడ అప్పారావు శత జయంతి సంఘం

అధ్యక్షులు: ముఖ్యమంత్రి సభ్యులు 2. విద్యామంత్రి, 3. కాన్ఫరెన్స్ అధ్యక్షులు, 4. విద్యాశాఖ కార్యదర్శి లేదా వారి ప్రతినిధి, 5. శ్రీ తెలికిచర్ల వెంకటరత్నం, 6 శ్రీ దేవులపల్లి రామానుజరావు, 7. శ్రీ గిడుగు సీతాపతి, 8 విశాలాంధ్ర సంపాదకులు శ్రీ కె. రాజగోపాలరావు, 9. శ్రీ అబ్బూరి రామకృష్ణారావు, 10. ఖండవల్లి లక్ష్మీరంజనం, 11 శ్రీ జాషువా, ఆకాశవాణి, 12. త్రిపురనేని సంపాదకులు శ్రీ కె రామకోటేశ్వరరావు, 13 శ్రీ కాళ్ళకూరి అనంతకృష్ణ శర్మ, 14 శ్రీ కే. వి రామకృష్ణ రాజు, 15. శ్రీ పోయి భీమన్న (కన్వీనర్). 16. శ్రీ కిరంగి వాసుదేవరావు, 17. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డా॥ ఎ. యల్. నారాయణ, 18 శ్రీ పెమ్మరాజు వెంకటరావు పి. సి. కార్యదర్శి.

కాంగ్రెస్

మహాసభకు సర్వసన్నాహాలు పూర్తి

శ్రీకృష్ణపురి, జనవరి 2 21 సంవత్సరాలతరువాత నీలీహారీ లో మళ్లీ జరుగుతున్న 67 వ కాంగ్రెస్ మహాసభకు సన్నాహాలన్నీ పూర్తి అయినాయి. జనవరి 4 వ ప్రారంభం అవుతున్న కాంగ్రెసు మహాసభ సమావేశానికి అర్హ ఆకారంలో బ్రహ్మాండమైన పందిళ్లు వేశారు. వీటికి తుది మెరుగులు యిస్తున్నారు. 1940 లో వీహార్ రాష్ట్రంలోని రామ్‌ఘర్ వద్ద జరిగిన కాంగ్రెసు మహాసభకు శ్రీ సుభాషాచంద్రబోస్ అధ్యక్షత వహించి ఉన్నారు.

640 ఎకరాలవిస్తీర్ణంలో పరివ్యాప్తమైన యీ పట్నానికి శ్రీ కె. శ్రీకృష్ణ ముఖ్యమంత్రి డా. శ్రీకృష్ణసిన్హా పేరు మీదుగా నామకరణం చేశారు.

సూర్యుడు కొలంపాటి నీలీహారీ ప్రాచీన వైభవంనుంచి ఎన్నో చెప్పిన మహత్తర ఘట్టాలను వ్యక్తీకరించే పడ్డాచిత్రాలతో సభాభవనం అర్చనీ, వేదికను అలంకరిస్తున్నారు.

మహాత్మాగాంధీ, బుద్ధుడు, మహావీరుడు తమ తమ అనుయాయులకు నీతి బోధచేస్తున్నట్లున్న చిత్రాలతో వేదికనలంకరించారు.

అయిదడుగుల ఎత్తున్న శిలా వేదికకు ప్రతినిధులకు ప్రత్యేకించబడిన ఎనిమిదు త్రివర్ణపతాకాలతో అలంకరించారు.

దలంగ తితో తయారుచేయబడిన డా. శ్రీకృష్ణసిన్హా విగ్రహాన్ని సింహద్వారంవద్ద నిలిపారు.

వీహార్ వాతావరణం యింకా శీతలంగానే ఉంటున్నది.

కాంగ్రెసు సమావేశము జరుపటానికి దుట్టుపట్ల ప్రాంతాలనుంచి వచ్చే సామాన్యజనానికి జనతా పాకలు ఏర్పాటు చేశారు. వీటిలో 50 వేలమంది దాకా విడిదిచేయవచ్చు. సరసమైన రేట్లకు వీరికి భోజనసదుపాయాలుకూడా ఏర్పాటు చేయబడ్డాయి

67 వ కాంగ్రెసు అధ్యక్షపదవికి ఉండు శ్రీ ఎన్ సంజీవరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ యిటవల కరదలు, శీతవాయువుల మూలంగా కాంగ్రెసు సమావేశాల ఏర్పాట్లకు కొంతిదరకు ఆటంకం కలిగిందన్నారు.

మంత్రివర్గ సమావేశాలు అధ్యక్ష సంఘంతో సహకరించలేదన్న వార్త కేవలం నిరాధారమని శ్రీ ఎన్ సంజీవరెడ్డి చెప్పారు.

బెర్లిన్, జనవరి 3. తూర్పు జర్మనీ నుంచి పశ్చిమ జర్మనీకి దాదాపు 10,000 లు మంది వలసలు అయినట్లు పశ్చిమ జర్మనీ అధికార వార్తలద్వారా తెలుస్తున్నది. అక్టు 18 వ తరీఖుదాకు విడుదయించే నిమిత్తం బెర్లిన్‌కోడను కట్టివేసిన్నప్పుడు యింతమంది వెళ్లారు.

నాలుగు చెడుగుల నిర్మూలన

గవర్నర్ ఉద్బోధ

గుంటూరు, జనవరి 2. డొంగతనాలు కొనటము, ఆహారపదార్థాల కల్తీ, కట్నాల పుచ్చుకోవడం, పూలదండలకు అలంకరణలకు వృథాగా ఖర్చుచేయడము అనే ఈ నాలుగు 'చెడుగులను' నిర్మూలించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టాభి సంఘసేవకులకు ఉద్బోధించారు.

పొంగిళ్ళ సేవాసంఘాల పక్షాల నుద్దేశించి మాటాడుతూ గవర్నరు పై విధంగా ఉద్బోధించారు. అంతకుముందు ఉపన్యసించినవారు శ్రీ స్వామి సీతారామ్ తెలుగులో ప్రాచీన వ్యాఖ్యాన గ్రంథాల పునర్ముద్రణ పథకాలు మాట్లాడుతూ, వేటి దైనందిన జీవితంలోని పాఠక శాఖలను మరచేందుకు ఉపన్యాసాలు కొన్నింటినైనా పఠించడము ఉత్తమమైన మార్గమని గవర్నర్ శ్రీ పట్టాభి చెప్పారు. గవర్నర్ శ్రీ పట్టాభి, శ్రీమతి పట్టాభి బాలబాలికల పనులు చేశారని పోజరయ్యారు. నృత్య, చిత్ర లేఖనాలు, వ్యాయామ ప్రదర్శనలతో బాలబాలికలు గవర్నర్ దంపతులను అభినందించారు. బాలబాలికలకు మిఠాయిలు కొనడానికి శ్రీ పట్టాభి రు 200 యిచ్చారు.

ఉద్యోగ విరమణ వయస్సు విషయమైన్యాయమూర్తిదావ

కలకత్తా హైకోర్టులో రిట్ దరఖాస్తు దాఖలు

కలకత్తా, జనవరి 3: డిసెంబరు 26 వ ఉద్యోగవిరమణ చేయాలంటూ ప్రధాన న్యాయమూర్తి ఇచ్చిన ఆదేశాలను సవాలుచేస్తూ తమకు న్యాయం కలిగించవలసిందిగా హైకోర్టు న్యాయాధిపతి విభాగంవారిని కోరుతూ ఒక రిట్ దరఖాస్తును హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. సి. మిత్రకు సేవు దాఖలుచేశారు.

రాజ్యాంగం 220 మూలం ప్రకారం మీరు ఇలా కోర్టుకు రాకూడదు? అని న్యాయమూర్తి శ్రీ పెన్నీ ప్రశ్నించారు.

శ్రీ మిత్ర ఆ మూలం తమకు వర్తించదన్నారు. దీన్ని బట్టి అవసరమైతే స్వయముగా హాజరై వాదించుకోవడానికి తనకు అనుమతి లభించింది.

శ్రీ మిత్ర వాదిస్తూ ఇలా అన్నారు "మా దరఖాస్తులో రాజ్యాంగ ప్రాముఖ్యంగల విషయం ఉన్నాయి. యథార్థాల గురించిన తీగదాలు కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉత్తర్వుల సమక్షంలో నా విషయ నిర్వహణలో అవసరం లేకుండా పోయింది. నా వాక్కులకు, పౌరశాస్త్రాలకు, అవగాహనలు కలిగాయి"

పెన్నీ: ఏ ఉత్తర్వు?

మిత్ర ప్రధాన న్యాయమూర్తి కాకు ఏ పని అప్పగించలేదు. నేను డిసెంబరు 23 వ నా స్థానంలో కూర్చుని వుండగా ప్రధాన న్యాయమూర్తి రెండు కేసులను తీర్చుకై నాకు అప్పగించమని అధికారిని ఆదేశించారు. కాని ఆదేశే మరి కొన్ని దర్యాప్తు తీసుకున్నారు. నా ఆర్డర్లీలను ఉపసంహరించారు."

"నా వయస్సు విషయంలో భారత ప్రభుత్వమే అమలు జరుపలేని ఆదేశాన్ని ప్రధాన న్యాయమూర్తి అమలు జరుపవలసినది."

పెన్నీ: భారతప్రభుత్వం మీ పదవీ విరమణ గురించి నిర్ణయమే చేసింది అది వారి అభిప్రాయంగా మూర్తి పేర్కొనలేదు.

మిత్ర: నాకు నా వయస్సును నిర్ణయించలేదు. ఒక శాసనాన్ని అధారం చేసుకోవలసి వచ్చింది. నియామకానికి ముందు ఒక శాసనాన్ని అంగీకరించాక తిరిగి ఆ ప్రస్తావన లేకపోతే దాన్ని న్యాయం కాదు.

శ్రీ పెన్నీ ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ మిత్ర తమను ప్రధాన న్యాయమూర్తి ఉద్యోగంనుంచి తొలగించివేయాలని చూస్తున్నారని తెలిపారు.

వాదన రేపుకూడా వింటారు.

సమితి కృషికి తగిన రంగాలు

[ఉ - ధాంత్]
(సమితి కార్యాచరిక కార్యదర్శి)

వచ్చే ఏడాదిలో సమితి ఘనవిజయం సాధించడానికి అంగుళం పాంఘిక- ఆర్థికరంగం ఒక్కటే భాగా తగినది. మిగతావాటి పరంగతి ఎలావున్నా ఇది చాలా ఫలప్రదం కాగలదని నా విశ్వాసం. అంటే రాజకీయ రంగం గురించి చాలా నిరాశకలిగినట్లుభావించరాదు. నే చెప్పేదేమంటే అత్యధిక సమయాన ప్రగతిని వచ్చే 12 నెలలలో సాంఘిక ఆర్థిక కార్యకలాపాలలోనే చూడగలం అని మాత్రమే.

అయినా సాంఘికాభివృద్ధిని ఇరోధించకుండా సాధించడం, జీవన ప్రమాణాలు మెరుగుపరచడం అన్న సమితి ప్రణాళిక అంశం అనుసంధరచడంకంటే ముఖ్యమైనది ఏమున్నది? ఈ సందర్భంలో ఒక పరంగతి చెప్పాలి. మన సమిష్టికృషి యొక్క సాంఘిక ఆర్థిక లక్ష్యాలకు ద్వితీయసంఘం ఆమోదించిన తీర్మానం ద్వారా సూత్రప్రాయ రూపం, ప్రాముఖ్యం వచ్చాయి. ఈ తీర్మానంలో ప్రస్తుత దశాబ్దాన్ని సమితి అభివృద్ధి దశాబ్దంగా చేస్తున్నారు. దీని నిమిత్తం పరిశ్రమ కార్యాచరణకు తగిన ప్రతిపాదనలు రూపొందించవలసిందిగా మనలను కోరడం జరిగిందనిపూడా గమనిస్తున్నాను. ఇది నాకు నా సహచరులకు ఒక ఆదేశం. దీనిని మేము స్వీకరించి మూడో కొలది విగ్యక్తదర్శ నిర్వహణకు కృషిచేస్తాం.

ఈ పనిలో మాకు మా పంచవర్షీయ సమితి ఆమోదించిన సంస్థల ఆమోదికం, సహకారం కూడా లభిస్తున్నాయి. అంతర్జాతీయ ఆణుశక్తి సంస్థకూడా సహకరిస్తున్నది. పెట్టుబడికి మనుషుల జరుగవలసినవని, సాంకేతిక సహకారం, వీటి విషయంలో ఈ సంస్థ లభ్యకృషి. అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రపంచబ్యాంకు గావిస్తున్న కృషి, తెలిసినదే.

ప్రపంచమంతటా ఈ ఐక్యరాజ్యసమితికి చెందిన వివిధ సంస్థలలో 18 వేలమంది పర్యటనలు పనిచేస్తున్నారు. వీరిలో దాదాపు 16 వేలమంది సాంకేతిక సహకారానికి సంబంధించిన ఆరిక్ సాంఘిక రంగాలలో పనిచేస్తున్నారు, సాధారణ సమయాలలో సమితి, దాని ప్రత్యేక సంస్థలు చేసేఖర్చులో మూడింట 85 శాతంలు ఈ రంగాలకే కేటాయిస్తున్నారు.

సమితి రాజకీయకృషి వత్తిళ్లలో తాటికొయ్యంత అక్షరాలతో వస్తుంది. కాని ఆర్థిక, సాంఘిక, అభివృద్ధి కార్యకలాపాలకు మాత్రం అట్టే చోటు దొరకదు. ప్రస్తుత దశాబ్దంలో ఆర్థిక సాంఘికాభివృద్ధికి అనేక ముఖ్య పథకాలు చేపట్టడగలవని, వీటిమీంచి అక్షరాలు కలిగించే కథలంటి కార్యక్రమ ప్రగతికం కాగలవని నేను గట్టిగా నమ్ముతున్నాను.

పర్యవసాన కేంద్రాలలోరిక కనుగుణంగానే సమితి రూపొందుతుంది. ప్రస్తుతం రాజకీయవిధుల నిర్వహించడంలో అది చాలా బలహీనంగా వుంది. అయినా అటువికంగా తయారయిన ఈ అణుయుగ ప్రమాదం నుంచి తప్పించుకోవడానికి ఇది ఒక పాదపం కాగలదని నా విశ్వాసం. కాగరక సమాజనిర్మాణానికి దోహదం చేయగలదని భావిస్తాను.

[ఈ పై ప్రకటనను సమితి కార్యాచరిక కార్యదర్శి ఫారిన్ న్యూస్ సర్వీస్‌కు అన్నిచ గోష్ఠిలో, విలేఖరులు సమావేశంలో, రూపొందించడమైనది.]

బొంబాయి మిల్లులో అగ్నిప్రమాదం

8 మందికి గాయాలు

బొంబాయి, జనవరి 3: మధ్య బొంబాయిలోని ఒక నేతమిల్లులో ఈ ఉదయం సంభవించిన అగ్నిప్రమాదంలో అగ్నిమాపక దళాధికారితోసహా 8 మందికి గాయాలు తగిలాయి. మిల్లులోని కార్తుఫ్రేమింగ్ విభాగంలో నిప్పురగిలి ఇతర విభాగాలకు తీవ్రంగా వ్యాపించింది. అగ్నిమాపక దళం రాగా రెండు గంటలపేపు పోరాడి నిప్పును ఆర్పివేశారు.

లేఖలు

తాడిపత్రి సంధ్యాల రహదారి

ఆర్యా! తాడిపత్రినుంచి సంధ్యాల వరకు బుగ్గ, కొలిమిసుండ్లు, ఆవుకు మీదుగా పొగల రహదారి నిస్తారంతియు, మట్టితోను, ధూళితోను కూడి కొన్ని దైవంగల ప్రయాణీకులకు తీరని యిబ్బంది కలిగించుటయేగాక దుర్మరణాలకే ప్రయాణీకుల ఆరోగ్యానికి హాని పాడిచున్నది. రహదారి అంతయు అతి యిరుకైనదగాను దడుగుగాను లేకుండా పొగలదగ్గర కంకెలు లేకుండాను యీ యిగకు గిపాకు తెరలు పెద్ద గుండ్లతోను కూడు కొన్నందున ప్రయాణికులను అతి జాగరూకతగా బండిని నడిపించే డ్రైవరు పుంటేనే కాని లేకపోతే వారు గమ్యస్థానము చేరుకొనే అవకాశము లేదు. ఎదురెక్కడ రాగల లారీలకు బస్సులకు ఎద్దుల బండ్లకు పొడ్డుకు కలుగునట్లు ప్రయాణంజరుగు అవకాశం కొత్తుగాలేదు ప్రతి ప్రయాణీకుడు తమ ప్రాణాలను సర్వోత్తమ పెట్టుకొని భయపడుతూ ప్రయాణం చేయబడుచున్నది.

ఇంతకొప్పు రహదారిలో తారు రోడ్డు లేకుండా వుండడం చాలా దారుణకరము, త్వరలో ఈ రహదారిని తారు రోడ్డుగా మార్చకపోతే తీరని ప్రమాదాలు జరుగగలవు ఈ ప్రజా పరిపాలనలో రహదారులపట్ల పాలకులు ఎంతో అశ్రద్ధగావున్నట్లు ప్రజలు భావిస్తున్నారు. అతివ్యేగాగా తుగోడును నడిపుచేయించి మండితో వున్న చెట్లను కొట్టించి వాగులదగ్గర వంతెనలు నిర్మించి తారురోడ్డుగా మార్చవలెనని ప్రార్థన.

యిల్లూరు వెంకటయ్య (అమింపల్లె)

* * *

విజయనగరంలో భూకంపం

ఆర్యా, ఇటీవల అనగా సుమారు రెండు మాసములనుండి ఈ పట్టణము భూకంపపు తెరలకు తిమిరుగా గురియగుచున్నది. వారము దినముల క్రిందట 3 తేదీలు-ఒకటి రాత్రి, మరియొకటి మధ్యాహ్నము చాల తీవ్రముగావచ్చి, ప్రజలను భయాందోళనలలో నుంచివేసి, ప్రభుత్వమువారు తగిన నిపుణులనుపంపి పరిశోధన జరిపించి ప్రజలకు యుక్తమగు సలహా నిచ్చి ఈ విషయమున ప్రజల భయాందోళనలను తొలగించవలసినదిగా కోరుచున్నాను.

—ఆర్. వి. భాస్కరరావు,
(విజయనగరం)

* * *

కంపాడు - గుమస్తాలు

ఆర్యా, విజయవాడ తాలూకా కంకిపాడు, మంగళగిరి పంచాయతీలలో దాదాపు 50 మందికి పైగా పనిచేయుచున్న గుమస్తాలకు జీతము ఇవ్వబడుట లేని కారణంచే వారాంతిపు కొలువులుగాని నెలపరికొలువులుగాని లేక చాలా ఇబ్బందిపాలవుచూ జీతము ఇవ్వబడుగారికి ఏ విధముగా తెలియపర్చవలెనో తెలియని స్థితిలో బాధపడుచున్నారు. కనుక ఆ శాఖకు సంబంధించిన అధికారులు వీరి దుస్థితిని గుర్తించి వీరికి వారం వారం కొలువులు ప్రసాదించేలా చేయవలెనని గుమస్తాల తరఫున కోరుతున్నాను.

—మూరం వెంకటేశ్వరరావు
(కంకిపాడు)

* * *

కులం సర్టిఫికెట్

ఆర్యా, పోగడ కులం సర్టిఫికెట్ గజెటెడ్ ఆఫీసరు అయిన ఆర్. డి. వారే యివ్వబడుచుండెను. తిహశీల్దారుగా వున్నప్పుడు గజెటెడ్ ఆఫీసర్లుగా వుండినప్పుడు గజెటెడ్ ఆఫీసర్లైన ఆర్. డి. ఈ సర్టిఫికెట్ యివ్వడము యాలుగా వుండెను. తిహశీల్దారు గజెటెడ్ ఆఫీసరుఅయినప్పటినుండి ఈ సర్టిఫికెట్ యిచ్చుటకు అధికారము గలిగినదని తెలియుచున్నది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ వారు తిహశీల్దార్లనుండి పొందిన సర్టిఫికెట్లనే కోరుచున్నారు. మెడికల్ కాలేజీలలో చేరు హరిజన విద్యార్థులనుండి కూడా తిహశీల్దార్లనుండి పొందిన సర్టిఫికెట్ నే కోరుచున్నారు. ఇంతకు పూర్వము ఆర్. డి. సర్టిఫికెట్ కోరుచుండిరి. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటివారు కూడ ఎన్నికలకు హరిజన అభ్యర్థుల నుండి తిహశీల్దార్ నుండి పొందిన సర్టిఫికెట్‌లనే కోరియున్నారు. దీనిబట్టి చూడగా గజెటెడ్ ఆఫీసర్లు అయినప్పటినుండి కులం సర్టిఫికెట్ యిచ్చుటకు తిహశీల్దార్లకు అధికారము గలదని ఋజువౌతున్నది.

అయితే అసెంబ్లీలో శ్రీ యస్. కె. లింగం ప్రశ్నకు బదులు చెప్పుతూ తూర్పు జిల్లాలోనివారు తొమ్మరిజనులయినట్లు ఆర్. డి. వారే సర్టిఫికెట్ పొందవలసి యున్నదని ముఖ్యమంత్రి చెప్పినట్లు 10-12-1961 నేదీన పత్రికలు ప్రకటించినవి.

ముఖ్యమంత్రి చెప్పిన సంగతి సబబుగా లేదు. ఎలమంచిలి గజెటెడ్ ఆఫీసరు హోదాలోనిగల యే ఉద్యోగియైన సర్టిఫికెట్ యిచ్చుటకుహక్కు వుండగా ప్రత్యేకముగా ఆర్. డి. వారే సర్టిఫికెట్ పొందవలెనటం ఆశ్చర్యముగ వుంది. కనుక ప్రభుత్వమువారు ఎరియైన నిర్ణయము చేయుచు మనవి ఆశించుచున్నాను.

—పి. కాజరిత్నారావు
(తాళ్ళగోకుల పాడు)

* * *

ఆంధ్రలో స్త్రీల విద్య

ఆర్యా, మన పొరుగున వున్న తమిళనాడు రాష్ట్రము, స్త్రీలకు ప్రయివేటుగా ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకు హాల్టికెట్ పొందుటకు కల్పించినది. ఎనిమిదవ తరగతి ఇంగ్లీషుతో వ్యావసాయ పాఠాలు, హైస్కూళ్ళలో మాదిరి ఫారం ప్యాసైనవారు, వాల్టక, విదేశ ఫారములు చదివి తప్పిన విద్యార్థులందరు, 20 సంవత్సరముల వయస్సు పూర్తి అ

కాంగ్రెస్ అధ్యక్షునికి పాట్నా ఘనస్వాగతం

పాట్నా, జనవరి 3:

శ్రీ కృష్ణపురిలో జరిగే భారత జాతీయ కాంగ్రెసు 67 వ సమావేశానికి అధ్యక్షత వహించడానికి బక్సర్ నుండి ప్రత్యేక రైలులో కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎన్. సంజీవ రెడ్డి యిక్కడికురాగానే వారికి స్టేషనులో వేలాదిప్రజలు ఘన స్వాగత మిచ్చారు.

బొగ్గుకొఱత

అహమ్మదాబాద్ మిల్లులు మూసివేసే ప్రమాదం

అహ్మదాబాద్, జనవరి 2: ఈ వారంలో 60 బట్టలమిల్లు లున్నాయి ఒక లక్షకు ఇరవై వేలమంది కార్మికులకు జీవనోపాధిగా వున్న యీ మిల్లులన్నీ గాని లేక కొన్నిగాని బొగ్గుకొఱత యేర్పడిన కారణంగా తిక్షణం బొగ్గు పరిశ్రమకు ఏర్పాట్లు చేయకపోతే మూసివేయక తప్పదని, మిల్లు యజమానులసంఘం ప్రకటించింది

1650 టన్నుల బొగ్గు అవసరం అయ్యే యీ మిల్లుల పరిస్థితి 10 టన్నుల కంటే తక్కువ దొరుకుతోంది. దీనికి దిగజారిపోయిందని యిటీవల మిల్లు యజమానులు ఒక ప్రకటన చేశారు

బొగ్గుకు బదులు కొలిమి నూనె

సిమెంటు ఫ్యాక్టరీలో వాడాలని కేంద్రం యోచన

న్యూఢిల్లీ, జనవరి 2 బొగ్గుగనులకు దూరంగాగల మద్రాసు, పశ్చిమ బెంగాల్ ప్రాంతాలలో యిక మీదట కొలిమి తైలం (ఫర్నేస్ ఆయిల్) వాడడానికి వీలుగలదనీ కేంద్రప్రభుత్వం యోచన చేస్తున్నట్లు తెలస్తోంది

బొగ్గును రవాణా చేయడానికి చాలా వ్యయం అవుతున్నందున ఇటీవలే యీ కొలిమి నూనె" ఖరీదు బొగ్గుకంటే రుక్కువ గనుక సిమెంటు తయారీకి బొగ్గుకు బదులు కొలిమి నూనె వాడితే సిమెంటు ధర పెరుగుతుందని ఆలోచిస్తున్నారట.

ఈ కొలిమి తైలం ధరను సిమెంటు కంపెనీల మేరకు తగ్గించేందుకు వీలుగల దేమానివి; వాణిజ్యమంత్రిత్వశాఖ పరిశ్రమల మంత్రిత్వశాఖ, ఆర్థికమంత్రిత్వశాఖ సభ్యులతో, సమాలోచనలు జరుపుతున్నాయట.

ఈలోగా మద్రాసుబ్రాంచి కారూర్ లో ఒక సిమెంటు ఫ్యాక్టరీకి రైలు పెట్టాలని యిత్తడం జరిగిందట

పురపాలక సమావేశాలు

సంఘం భవనంలో నిజగాలని కోర్టు తీర్పు

బందరు, డిసెంబరు 27. బందరు పురపాలక సంఘంవారి సమావేశాలు కార్యాలయంవున్న భవనంలో గాక ఇతర కోట్లు ఇరుపుట అశాస్త్రీయమని పురపాలకసభ్యులు తుర్లపాటి వెంకటేశ్వరరావుగారు ఇక్కడి మున్సబ్ కోర్టులో దావా దాఖలు చేయగా, ప్రిన్సిపల్ జిల్లా మున్సిఫ్ శ్రీమతి తిమ్మం కోటమ్మరెడ్డి నిన్న తీర్పునిస్తూ కార్యాలయంవున్న భవనంలో నే సమావేశాలు జరపాలని, జరపుతున్న మీటింగులకు సంబంధించిన ఎట్టఖర్చులు చేయరాదని" తీర్పు చెప్పారు. శ్రీ నిన్నకోట ఉదయ భీమరాజు వాదితరపున, పురపాలక సంఘంతరపున శ్రీ తురగా వెంకట్రావు వాదించారు.

ఈ సంవత్సరం అక్టోబరులో పై తెలిపిన సభ్యుడు దావా దాఖలుచేశారు. కొత్తగాజరిపే (ఇతరభిన్నమైన) సమావేశాలు హాజరుకావాలంగాను, కిమామ్ పరు "43 మంది సమావేశాలకు రానందుకు సభ్యుని సభ్యత్వం రద్దు అయినట్లు" ఈ సభ్యునికి ఇటీవల నోటీసు కూడా పంపారు. ఇప్పుడు సభ్యునికి అనుకూలంగా కోర్టు తీర్పునిచ్చినందున ఈ సభ్యునికి సభ్యత్వం మామూలుగానే వుంటుందని అనుకుంటున్నారు.

నెహ్రూచే ప్రదీప్ రేవు సందర్శనం

శిలాస్తంభం ఆవిష్కారం

ప్రదీప్ (ఒరిస్సా), జనవరి 3: "ప్రజల కోరిన ప్రదీప్ రేవు, ఇంకా జాతీయ నిర్మాణాన్ని వెలయింపజేసి కందుకు మిమ్మల్ను అభినందిస్తున్నాను. అని చెక్కబడిన ఒక శిలాస్తంభాన్ని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ యీ ఉదయం ఆవిష్కరించారు.

శ్రీ నెహ్రూ ప్రదీప్ సందర్శనాన్ని చిరస్థాయి చేయటంకోసం యీ ఉత్సవం ఏర్పాటైంది.

ప్రదీప్ రేవు 1958 నుంచి యింతవరకు 69000 టన్నుల ఇనుప ఖనిజాన్ని జపాన్‌కు ఎగుమతి చేసింది.

ప్రధాని యీ ఉదయం యిక్కడికి చేరుకోగానే అనేకమంది చెంచువారు తదితరులు ఆయనకు స్వాగతం చెప్పారు

'ఎస్టేట్' నిర్వచన

రాజ్యాంగంలో మార్పుకు కేంద్రానికి కేరళ విజ్ఞప్తి

త్రివేండ్రం, జనవరి 2. కేరళ వ్యవహారాల సంబంధాల దృష్ట్యా దక్షిణ కేరళలోని కైజ్వారీ భూములకు వర్తింపజేయడం కొల్లదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన దృష్ట్యా రాజ్యాంగం 31-ఎ సూత్రాన్ని పరించి "ఎస్టేటు" పద నిర్వచనం సరించి తిరువాంకూర్ రాజ్యాంగ సవరణ గావించినట్లు సిందిగా తాము కోరగల అవకాశం కలదని రాష్ట్ర ప్రభుత్వం భారత ప్రభుత్వానికి తెలియజేసింది సవరణ జరిగితే కైజ్వారీ పట్టాన్ని ఆ భూములకు వర్తింపజేయవచ్చు. కైజ్వారీ భూములను కూడా "జమీ" పద నిర్వచనం క్రిందకు తేలవలసి వుందని రెవెన్యూ మంత్రి శ్రీ చంద్రశేఖరన్ వెల్లడించారు.

ముసాయిదాకు కొన్ని సవరణలను ప్రణాళికా సంఘం ప్రతిపాదించినట్లు తెలిసింది ఈ ముసాయిదాను రాష్ట్ర ప్రభుత్వం సవరించి కేంద్ర దేశీయాంగ శాఖకు పంపింది. దీని ననుసరించి కైజ్వారీ భూములను పాడుచేసే కౌలుదార్లను వెళ్లగొట్టకుండామ, వారిపట్ల వత్తిడిచ్చారో కౌలు పైకం వసూలు చేయకుండామ, శాశ్వతానికి రక్షణలు కల్పిస్తారని తెలుస్తున్నది.

మైసూర్-మహారాష్ట్ర సరిహద్దు తగాదా

పటాస్కర్ కృషి ఫలం

వేర్వేరు నివేదికల సమర్పణకు నిర్ణయం

బొంబాయి, జనవరి 2. అంతర్రాష్ట్రీయ సరిహద్దు సంఘంలోని మైసూరు, మహారాష్ట్ర ప్రతినిధులు తమ తమ ప్రభుత్వాలకు వేర్వేరు నివేదికలు సమర్పిస్తారు అవతలిపక్షంవారికి కూడా తమ తమ నివేదికల నకళ్లు పంపిస్తారు.

ఈ విషయం గవర్నరు శ్రీ పటాస్కర్ నేడు విలేకరులకు వెల్లడిస్తూ ఉభయ ప్రభుత్వాల అభిప్రాయాలకు చాలా తేడాలు కన్పిస్తున్నాయని ఏదో ఒక్క దానిమీద మాత్రం అంగీకారం కుదిరినట్లు తోస్తోందని చెప్పారు. శ్రీ పటాస్కర్ మహారాష్ట్రప్రభుత్వానియమించిన ఇద్దరు ప్రతినిధులలో ఒకరు ఈ సంఘం అంగభాగాన్ని సమావేశమైందని, ఉభయప్రభుత్వాల వారివల ప్రాంతికకను చివరి సమావేశంలో పరిశీలించామని చర్చలు సుహృద్భావంతోనే జరిగాయని శ్రీ పటాస్కర్ వివరించారు.

ఏడాదిపాటు నేచివున్నా మీరు ఈ తగాదా తీర్పుకోసం పండుకు ప్రజలు దిగ్భ్రాంతి చెందగా నే విచారించారా?" అని ఒక విలేకరి అడిగాడు.

మైసూరు ప్రతిపక్ష ప్రతినిధి శ్రీ మల్లిమల్ సమాధానమిస్తూ "దిగ్భ్రాంతి చెందడం, విచారిస్తాం కేవలం విచారిస్తూనేవున్నాం. ఏం చెయ్యగలం? మా కిక్కడేమీ కృషి చేశాం. ఇక మేం చెయ్యగల దేమీలేదు" అన్నారు.

సామ్రాజ్యవాదుల మెండి ధోరణి

చైనా విదేశాంగ మంత్రి విమర్శ

పీకింగ్, జనవరి 3: 'బలప, సామ్రాజ్య, ప్రతీపశక్తులేవి తమంతట తాముగా చారిత్రకరంగంనుండి వెళ్ళిపోవు కంగా నిష్క్రమించవని ప్రస్తుత సంఘటనల తీరువల్ల స్పష్టం అవుతూఉంది దెబ్బతిన్నే తప్ప అవి పతనంకావు' అని చైనా విదేశాంగమంత్రి చేదు హ్యూబా విప్లవ విజయ తృతీయ వార్షికోత్సవ సందర్భంగా హ్యూబా రాయబారిచేసిన విందులో అన్నారు.

ఈ విందుకు చైనా అధికారి లిము పావ్ చి, ప్రధానమంత్రి లైహోజరిజా రు సామ్రాజ్యవాదులు కౌలు కదన బోయిని హెచ్చరించటానికి ఉదాహరణయిస్తూ శ్రీ చెన్‌యీ 'గోవాను తిరిగి స్వాధీనం చేసుకోవటానికి సైనిక బలప్రయోగంకన్నా భారత్‌కు గత్యంతరం లేకపోయింది' అని అన్నారు.

సామ్రాజ్య, బలప వాదాలకు వ్యతిరేకంగా హ్యూబా జరుపుతున్న పోరాటంలో ఆఫ్రోఏషియా లాటిన్ అమెరికా ప్రజలు హ్యూబాకు బలపరచగలరని ఆయన అన్నారు.

ఐకమత్యంతో వ్యవహరిస్తనే దేశాభివృద్ధి సాధ్యం

కాంగ్రెస్ వాదులకు మొరార్జీ హితవు

హైదరాబాద్, జనవరి 2:

"అంతఃకలహాలను శాశ్వతముగా విరమించాలని, లేదా కనీసము ఎన్నికలు అయ్యేవరకైనా విభేదాలను విస్మరించి ఎన్నికల్లో విజయానికి కృషిచేయాలని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయి నేడు కాంగ్రెసు వాదులను కోరారు.

నిజాం రాజధానిలో కాంగ్రెసు వాదుల సభలో మాట్లాడుతూ శ్రీ దేశాయి ఇలాచెప్పారు "అతకాలాలుగా ప్రజలలోవున్న మురాలిత్యమే సంస్థలలోకూడా ప్రతిబింబిస్తోంది. అసౌకర్యతి మనకు అలవాటు అయింది. ప్రజలలో అసౌకర్యతివలన గతములో జరిగిన పొరపాటులకు పశ్చాత్తాపపడి, ఐకమత్యము ద్వారానే అభివృద్ధి సాధ్యము.

విభేదాలను విస్మరించకపోతే, కాంగ్రెసువాదు ఐకమత్యము సాధించలేరు. అంగుబలన కాంగ్రెసువారు సంస్థను పటిష్టము చేసుకునేందుకు విభేదాలను విస్మరించాలి.

జిల్లా కాంగ్రెసు యూజమాన్యమున జరిగిన సభకు ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అధ్యక్షత వహించారు

ఎన్నికల ప్రచారానికి శ్రీ దేశాయి కొన్ని విధి విధానాలను పేర్కొన్నారు.

"ఎన్నికల ప్రచారము ఉన్నతి స్థాయిలో నిర్వహించాలి. ప్రచారము కాంగ్రెసు సిద్ధాంతాలు, కార్యక్రమాల వివరణ, ప్రతిపక్షముల విధానాల విమర్శకు పరిమితమై వుండాలి. ఆ విమర్శ కూడా సిద్ధాంత స్థాయిలో వుండాలి అభ్యర్థుల వ్యక్తిగత నిందకూడదు. ప్రతిపక్షాల ఎన్నిక సభల్లో కాంగ్రెసును విమర్శించినా కాంగ్రెసువారు ఉద్రిక్తులు కాకూడదు. ప్రతి పోలింగ్ కేంద్రముకింద 8 నుంచి 10 మంది కాంగ్రెసువారితో ఒక సంఘాన్ని ఏర్పాటుచేయాలి వారు ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకోవాలి. అందు వలన రెండు లాభాలు వున్నాయి. పరిచయం ఏర్పడుతుంది; కాంగ్రెసువారికి చాలా ప్రయోజనకారిగా వుంటుంది

అభ్యర్థుల నిర్ణయంలో చివరికి అర్హత గలవారిని నిస్సంకోచంగా నిలబెట్టడము జరిగివుండ వచ్చు. అందరికీ అభ్యర్థిత్వము ఇవ్వడము అసాధ్యము. ఒకసారి నిర్ణయము జరిగిన తరువాత ఆ అభ్యర్థిని గెలిపించవలసిన బాధ్యత కాంగ్రెసు వారిపైన వుంది

కాంగ్రెసు కార్యకర్తలు కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను, ప్రతిపక్షాల ఎన్నికల ప్రణాళికను చదవాలి ప్రతిజిల్లాలో స్వల్ప కౌలీన శిబిరాలను ఏర్పాటు చేయడము మంచిది

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు కమ్యూనిస్టులు, స్వతంత్రపార్టీ ప్రధాన ప్రతిపక్షముగా వున్నాయి. కాంగ్రెసు చేసిన ప్రతిపనిని ప్రతిఘటించడమే స్వతంత్రపార్టీ పనిగా పెట్టుకున్నది పన్నుల భారం తగ్గిస్తామనీ, ఇంకా ఏమేమి టో చేస్తున్నారు. పన్నులు తగ్గించి ప్రజలకు సౌకర్యాలు జరిపో పనుకూలుపోతారో తెలియదు. స్వతంత్రపార్టీవారి ఇల్లాంటి విపరీత వాదాలను కాంగ్రెసువారు పూర్వపక్షము చేయాలి.

ఎన్నికరంగమునుండి ప్రత్యర్థి ఉపసంహరించుకోవము కృషి చేయకూడదు పోటీ లేకపోతే ఎన్నిక అవసరం. కౌరులు, జీపులు వినియోగించడము మానివేయాలి పైకిళ్లు, ఇతర వాహనాలను వాడకోవచ్చు జనాభాలో పగం మంది స్త్రీలు గనుక ఎక్కువమంది స్త్రీలను ప్రచారానికి వినియోగించాలి."

ఉగాది వేడుకలలో నలుగురి మృతి

10 మందికి గాయాలు; తుర్పు బోల్తాకొట్టిన ఫలితం

భారిబాడ (ఒరిస్సా), జనవరి 2 ఇక్కడికి 82 మైళ్ళదూరంలో వున్న కరంజియా-బాహార్ ముండా గోడు మీద ఒక్కటక్కు బోల్తాకొట్టిన ఫలితంగా అందులో వున్న పలుగురు వ్యక్తులు గుర్మరణం పాలయ్యారు మరొక పదిమందికి గాయాలు తగిలాయి సూతిన పంటత్సరాది పండర్భంలో కొందరు యువతీయువకులు విలాస యాత్రకు బయలుదేరి మధ్య దారిలో వుండగా ఈ గుర్తుస్సంఘటన జరిగింది.

సంఘటన ఏ విధంగా జరిగిందో తెలియడంలేగు దనిపోయిన వారందరూ ఒరిస్సా ప్రభుత్వ అటవీశాఖలో ఉద్యోగులేనని తెలుస్తోంది.

కోర్టుధిక్కారనేరం

తప్పించుకొని తిరుగుతున్న నేరస్థుడు ఢిల్లీలో అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 2 కోర్టు ధిక్కారానికి రానికిగాను హైకోర్టుచే శిక్ష విధించబడి, అరెస్టు కాకుండా తప్పించుకొని తిరుగుతున్న పి సుబ్బారావు అనే వ్యక్తిని, పోలీస్ కమిషనరేట్ ఉత్తర్వులపై హైదరాబాద్ నగర పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ కృష్ణస్వామి, ఢిల్లీలో అరెస్టు చేశారు కోర్టు విధించిన శాలుగుమాసాల శిక్షను అనుభవించటంకోసం అతనిని జైలుకు పంపించారు.

అవనిగడ్డలో డిస్ట్రిక్ట్ మున్సిఫ్ కోరు

అప్పీలు కొట్టివేస్తూ హైకోర్టు న్యాయమూర్తుల తీర్పు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాగు, జనవరి 3: అవనిగడ్డలో డిస్ట్రిక్ట్ మున్సిఫ్‌కోర్టు స్థాపనను గురించి న్యాయమూర్తి శ్రీ శేషాచలపతి యిచ్చిన తీర్పుపై దాఖలు చేయబడిన అప్పీలును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ముఖ్యన్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి, న్యాయమూర్తి శ్రీ వెంకటేశంగారలు నేడు కొట్టివేశారు అవనిగడ్డలో డిస్ట్రిక్ట్ మున్సిఫ్ కోర్టు స్థాపనను మంజూరుచేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన ప్రకటన, ఆ కోర్టును అక్కడ ఏర్పాటుచేయాలని నిర్దేశిస్తూ హైకోర్టు జారీచేసిన ఉత్తరువులు సక్రమమేనని న్యాయమూర్తి శ్రీ శేషాచలపతి తీర్పు చెప్పివున్నారు.

డిస్ట్రిక్ట్ మున్సిఫ్‌కోర్టును అవనిగడ్డలో ఏర్పాటుచేయాలని నిర్దేశించిన అధికారాన్ని దక్కించుకోవడం హైకోర్టు పనే, ప్రభుత్వం అదనంగా ఇంకోపదవిని మాత్రం మంజూరు చేసిందనీ న్యాయమూర్తులు పేర్కొన్నారు

దరఖాస్తుదారుల తరపున న్యాయవాదులు శ్రీయుతులు అల్లాడి కృష్ణస్వామి, యస్ శ్రీ ఆచార్య వాదించగా ప్రతివాదులతరపున అడ్వొకేటుజనరలు శ్రీ దివి నరసరాజు, ప్రభుత్వ న్యాయవాది శ్రీ వీ. రామచంద్రారెడ్డి వాదించారు.

అఖిలభారత స్థాయిలో విద్యాశాఖ ఏర్పాటు

విద్యాసలహామండలి సూచన: రాష్ట్రాల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలకు ఒకే భాష

కైపూర్, జనవరి 3: కేంద్ర విద్యామంత్రిత్వశాఖవారు రాష్ట్రప్రభుత్వాలతో సంప్రదించి అఖిలభారత స్థాయిలో విద్యాశాఖను ఏర్పాటుచేయడానికి ఒక పథకాన్ని రూపొందించాలనీ, దానిని పోరువారి పరిశీలనకు పంపాలని కేంద్ర విద్యా సలహాబోర్డు నేడిక్కడ సిఫార్సు చేశారు.

[రెండురోజులపాటు జరిగిన బోర్డు వారి 29 వ సమావేశ చివరిలో ఆఖరయింది. భారతీయ భాషలన్నిటికీ ఒకే లిపి వుండాలనే విషయంలో విద్యామంత్రిత్వశాఖవారు యింకా పరిశోధన జరపాల్సి వుందని, బోర్డుకూడా పరిశీలించాల్సివుందని తెలియజేశారు.

గత ఆగస్టులోపలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో విడుదలచేసిన ప్రకటనను పరిశీలించి, భాష, పాఠ్యగ్రంథాలు, బోధనాభాష, లిపిమొదలయిన విషయాలలో వారు వ్యక్తపరిచిన అభిప్రాయాలతో చాలావరకు ఏకీభవించినట్లు తెలిపారు. హిందీ ఆంగ్లభాషలను ప్రాథమికదశలోనే బోధించాలనే విషయాన్ని బోర్డువారు ప్రత్యేకంగా పేర్కొన్నారు.

విద్యావిషయాలలో ప్రమాణాలు పెరగడానికి అధ్యాపకుల ప్రతిభానిపుణులు ఎంతో అవసరం కనుక, వివిధ రకాలుగా ఉపాధ్యాయ విద్య ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించడానికి ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని విద్యాశాఖకు సూచించారు. ప్రాథమికోపాధ్యాయుల కనీస సౌకర్యాలను విస్తరింపచేయడానికి ద్విముఖప్రణాళికలో రూపొందించిన కార్యక్రమాన్ని పూర్తి చేయడానికి తగినదర్యాలు వెంటనే తీసుకోవాలని, తగినంత సామ్యాను వెంటనే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. హయ్యర్ సెకండరీ పాఠశాలల్లో సైన్సు ఉపాధ్యాయుల నియామకం విషయాన్ని ప్రస్తావిస్తూ, విశ్వవిద్యాలయంలో సంప్రదించి అత్యవసర సమస్యగా పరిశీలించాలని సూచించారు.

పాఠశాలల స్థాయిలో బోధనాభాష విషయమయి తే మిదివరకు చేసినవిధాన్నలనుస్పష్టీకరించారు విశ్వవిద్యాలయ విద్యకు బోధనాభాష విషయంలో రాష్ట్రాలమధ్య, విశ్వవిద్యాలయాల మధ్య ఉత్తరప్రత్యుత్తరాలకు ఒకే భాషను ఉపయోగించవలసిన అవసరాన్ని కొక్కి చెప్పారు.

ఈవిధంగా రాష్ట్రాలకు, విశ్వవిద్యాలయాలను కలిపే భాష, బోధనాభాష ఒకటే కావలసిన అవసరంలేదని, ఒకవేళ ఏదయినాశాఖలో బోధనాభాషగా ప్రాంతీయభాషను స్వీకరిస్తే, పైన తెలిపిన భాషలలోకూడా బోధన జరగడానికి సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

తగినంతకి ముందు ఏర్పాట్లు చేసుకోకుండా రాష్ట్ర పాంతీయ సమస్యలకు ప్రాంతీయభాషలలో బోధించకూడదని బోర్డువారు సూచించారు.

ఈ సమావేశాలకు రాజస్థాన్ కేరళ ముఖ్యమంత్రులు, ఆంధ్ర, అస్సామ్, గుజరాత్, మధ్యప్రదేశ్, మైసూరు, ఒరిస్సా, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల విద్యామంత్రులు, పంజాబ్, రాజస్థాన్ విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు హాజరయ్యారు.

లెబనాన్‌లో వందలకొలదీ విప్లవకారుల నిర్బంధం

సేనలచే రెండు గ్రామాలు విధ్వంసం: జాతీయ సోషలిస్టుపార్టీపై ప్రభుత్వం వేట

బెరూట్, జనవరి 3: లెబనాన్ ప్రభుత్వంపై ఆదివారంనాడు జరిగిన తిరుగుబాటుకు కార్యులని ఎంచబడుతున్న జాతీయసోషలిస్టుపార్టీ సభ్యులు 11ఉ మంది నిన్నటివరకూ అరెస్టు చేయబడ్డారు. ఆ పార్టీకి పెట్టనికోట లైన రెండు గ్రామాలపై ప్రభుత్వ సేనలు నిన్న ఫిరంగులప్రేల్చి కొన్ని ఇళ్ళను ధ్వంసం చేశాయి. ఆ పార్టీ సభ్యులను మూకుమ్మడిగా అరెస్టు చేసే ప్రయత్నాలకు ఈ గ్రామాలలో ప్రతిఘటన రావటమే ఈ విధ్వంసానికి కారణమట.

మరొకచోట ఒక పడవలో రహస్యంగా లెబనాన్‌నుంచి వెళ్ళిపోవటానికి ప్రయత్నిస్తుండగా పోస్టా రక్షకదళం అడ్డగించి, వారిని పట్టుకొన్నది. తిరుగుబాటుకు సంబంధించిన కొన్ని పత్రాలు వారివద్ద పట్టుబడ్డాయట.

రాత్రి లెబనాన్ పార్లమెంటులో ప్రధాని రషీద్ కరామీ, తిరుగుబాటు మరికొన్ని గంటలసేపు జరిగివుంటే విషమ పరిస్థితి ఏర్పడివుండేదని అన్నారు. తిరుగుబాటును గురించి ఆయన సమర్పించిన నివేదికపై చర్చ జరుగుతున్నప్పుడు ఒక సభ్యుడు ఇంకొక సభ్యునిపై చేయిచేసుకొన్నాడు. దానితో కొంత గలభా జరిగింది.

తిరుగుబాటుదారులు తలదాచుకొంటున్నట్లు అనుమానింపబడిన కొన్ని ప్రాంతాలను వేగుచేసి, సోదా చూడగా చాలా ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, ఎన్నో పత్రాలూ దొరికాయని కూడా దీనికిముందు ప్రకటించబడింది.

అరెసులు

పాప్యులర్ పార్టీ ఆస్తిపాస్తులు జప్తు

బీరూట్, జనవరి 3: ప్రధాని రషీద్ కరామీ పరిపాలనను కూలదోయడానికి ప్రయత్నించేసిన నేరానికి పీరియా పాపులర్ పార్టీకి చెందినవారి ఆస్తిపాస్తులను స్వాధీనపర్చుకోమని లెబనాన్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

తిరుగుబాటు కారణంగా రద్దుకాబడ్డ యీపాపులర్ పార్టీకి చెందినవారు 400 మందికి పైగా అరెస్టు చేయబడ్డారు. లెబనాన్‌లోని పత్రికలు వార్తలు వేస్తున్నాయి. ఐతే యీ తిరుగుబాటుకు అధ్యక్షత వహించిన జాయకులు యిరువురూ యింకా పట్టుబడలేదని తెలుస్తున్నది.

లెబనాన్ సిరియాల మధ్య మార్గాలను మూసేశారు. తిరుగుబాటు జాయకులను పట్టుకొనే నిమిత్తం పోలీసులకు సాయపడాలని యీ చర్య తీసుకున్నారు. అయిదారు జాయకుల పేర్లు యివి. పువాదోడీ; షాకీభారిల్లా.

పోర్చుగీసు అంగోలాలో సమితి పరిశీలకులు

కటాంగాకు ఆయుధాల రవాణా అరికట్టటానికి థాంట్ ప్రతిపాదన

విక్యరాజ్యసమితి, జనవరి 2: అంగోలాప్రాంతం ద్వారా కటాంగాకు ఆయుధాలు రవాణాకాకుండా నివారించటానికిగాను అంగోలాలోని కొన్ని విమాన వాశియాలలోనూ, ప్రధానభూమార్గాలవద్ద విక్యరాజ్యసమితి పరిశీలకులను ఉంచటానికి అంగీకరించవలసిందని సమితి ప్రధానకార్యదర్శి ఊథాంట్ పోర్చుగల్‌ను కోరారు.

ఇక్కడి పోర్చుగల్ ప్రతినిధి శ్రీ గారిక్‌కు వ్రాసిన లేఖలో శ్రీ థాంట్ ఈ విషయమై సత్వరి సమాధానానికి ఎదురు చూస్తున్నామని అన్నారు.

కటాంగాకు పోర్చుగీసు అంగోలా అధికారులు సహకారం చేస్తున్నారని తిమ ప్రతిపాదన అంతిర్యంకాదనీ, సవరబరు 24 వ తేదీన భద్రతామండలి చేసిన తీర్మానాల కనుగుణంగానూ త్రిమే తామా ప్రతిపాదన చేశామనీ శ్రీ థాంట్ విశదరించారు

శ్రీ థాంట్ గతవారం ఇలాంటి ప్రతిపాదనే బ్రిటన్, ఫ్రాన్సీయాలకుపంపించారు ఆరెండు ప్రభుత్వాలూ ప్రస్తుతం ఆ ప్రతిపాదనను పరిశీలిస్తున్నాయి.

శ్రీ థాంట్ ప్రతిపాదనను గురించి ఫ్రాన్సీయా ప్రధాని శ్రీ రాయ్‌బెలన్‌స్కీ నుండి బ్రిటనుకు ఇంతవరకూ ఏసమాధానమూరాలేదని లండనులోని బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు చేకు వెల్లడించారు

శ్రీ థాంట్ ప్రతిపాదనకు బ్రిటను సుముఖంగావున్నట్లు అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది. ఈ ప్రతిపాదనను గతవారం శ్రీ థాంట్ సమితిలోని బ్రిటన్ స్థానిక ప్రతినిధి శ్రీ పాట్రిక్ డీన్‌కు అందజేశారు. శ్రీ డీన్ మాత్రం ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నారట.

కాంగోలో కాంగోసేనల స్వాధీనం

లియోపాల్డ్ విల్లీ, జనవరి 3: ఉత్తర కటాంగాలోని కోంగోలోగల 18 వేల కటాంగా సైనికులనూ పారద్రోలి ఆ ప్రాంతాన్ని కేంద్రప్రభుత్వ దళాలు ఆక్రమించుకున్నట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది. వివరాలు ఇంకా సరిగా అందలేదు.

కాంగో కేంద్రప్రభుత్వంతో ఒక ఒప్పందం చేసుకోవలసిందని కటాంగా అధ్యక్షుడు శ్రీ టోంబేను బ్రిటన్ అమెరికాలు రెండూ ఒత్తిడిచేస్తున్నాయి. అలాంటి ఒప్పందం జరుగకపోతే కటాంగాపై సమితి దళాలను నిలుపు చేయించటానికి తాముచేసే ప్రయత్నాలపై వ్యతిరేక ఫలితాలు కలుగుతాయని బ్రిటన్ అమెరికాలు భావిస్తున్నాయి.

డిసెంబరు 9 వ తేదీన సమితి బలాలతో కటాంగా దళాలతో పోరు జరిగిన తరువాత నిలిపివేయబడిన రోడీషియా కటాంగా రైలు రవాణా ఇప్పుడు తిరిగి ప్రారంభమైందని రోడీషియా రైల్వే కేంద్ర కార్యాలయం నేడు ప్రకటించింది.

కటాంగాలోని యూనియన్ మైనేరే నుండి పన్నులక్రింద దివిడెండ్లు బకాయిలకింద తనకు 620 లక్షల డాలరు రావాలనీ, వెంకటే చెల్లించవలసిందనీ కాంగో కేంద్రప్రభుత్వం పదరు కంపెనీని ఆదేశించింది.

ఈ విషయమై కేంద్రప్రభుత్వ ప్రధాని శ్రీ ఆడౌలా బ్రెసెల్స్‌లో నే యూనియన్ మైనేరే కంపెనీకి ఇటీవల ఒక లేఖవ్రాశారు.

ఈ లేఖకు కంపెనీవారు సమాధానమిస్తూ పైన పేర్కొన్న బకాయిలను తాము శ్రీ టోంబే అధ్యక్షతన గల కటాంగా రాష్ట్రీయ ప్రభుత్వానికి చెల్లించామని తెలియచేశారట. అయితే ఒప్పందం ప్రకారం కంపెనీవారు ఈ మొత్తాలను కేంద్రప్రభుత్వానికే జమకట్టవలసి ఉంది.

ఇటీవల ఒకవారం క్రితమే లియోపాల్డ్‌విల్లీలో స్థానించిన కెల్లియం రాయబార కార్యాలయం వారితో శ్రీ ఆడౌలా ఈ విషయం ప్రస్తావించి ఉండవలసిందని అనుకుంటున్నారు.

యూనియన్ మైనేరే ఇస్తున్న ధనంతో నే శ్రీ టోంబే ఆయుధాలు కొనుగోలు చేస్తున్నారని తెలిసింది ఇప్పుడు యూనియన్ మైనేరే వారు చెల్లించవలసిన బకాయిల మొత్తాన్ని రాబట్టాలని కేంద్రప్రభుత్వం నిశ్చయించింది.

యూనియన్ మైనేరే ప్రాంతంలో భారీఎత్తున ఆయుధాలు మంగళంపాడు నుండి ఉన్నట్లు కనుగొనబడిన జాతి నుండి అకంపెనీ జనరల్ మేనేజరు విశ్వరాజ్యసమితి అధికారుల నిర్బంధంలో ఉన్నారు.

భద్రాదిలో ఉపరాష్ట్రపతి కార్యక్రమం

5 తేదీన రామదాసు ధ్యాన మందిరానికి శంకుస్థాపన

హైదరాబాదు, జనవరి 3. భారత ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ 5 తేదీ ఉదయం 10 గంటల 40 నిమిషాలకు శ్రీ రామదాసు ధ్యాన మందిరానికి శంకుస్థాపన చేస్తారు

తిరపతినుంచి ప్రత్యేక రైల్లో ఉపరాష్ట్రపతి భద్రాచలం రోడ్ స్టేషన్‌లో 5 ఉదయం దిగిన గిబూర్తు ఎంపాడు వరకు కారులోవెళ్ళి అక్కడ గోదావరిని లాంచీలో దాటుతారు వెళ్ళడమంతోటే, శ్రీ సీతారామచంద్రస్వామివారి దర్శనము చేస్తారు. ఆలయ మర్యాదలు వారికి జరుగుతుంది. అక్కడ జరిగే సభలో దేవస్థానము మేనేజరు శ్రీ కొండపల్లి రామచంద్రరావు తెలుగులోను, ఆరాధన పత్రిక సంపాదకులు శ్రీ వరసింహాచార్యులు సంస్కృతములోను సభ్యాన్ని శ్లోకాలు చదువుతారు. భద్రాద్రి రామాలయ ఉద్దరణ సంఘ ఉపాధ్యక్షులు శ్రీ వరదాచారి నివేదిక సమర్పిస్తారు. దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య ఈ వుత్సవ సందర్భములో ప్రత్యేకముగా రచించిన ఉపరాష్ట్రపతి సంస్తుతి గీతాన్ని బాలికలు ఆలాపన చేస్తారు. దేవాదాయశాఖ మంత్రి, దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య మాటలాడుతారు రామదాసు కీర్తనలు, దాశరథీ శతక పద్యాల కొలతోపాటు భజనపరులచే జరుపబడుతుంది.

నడుస్తున్న రైలులో నలుగురి హత్య

హజారిబాగ్ స్టేషన్ వద్ద దారుణసంఘటన

కలకత్తా, జనవరి 2: గతశనివారం ఉదయం కోదార్మా-హజారిబాగ్ స్టేషన్ల మధ్య ఒకనడుస్తున్న రైలులో ఇద్దరు స్త్రీలతో సహా నలుగురు వ్యక్తులు దారుణంగా హత్య చేయబడ్డారు. యు.పి బొంబాయి మెయిల్‌లో కాని, యు. పి దూన్ ఎక్స్‌ప్రెస్‌లో కాని ఈ హత్య జరిగి వుండవచ్చని భావిస్తున్నారు.

ఈ నలుగురితో పాటు ఆ కంప

దేశాభివృద్ధి కృషిలో అంగబల వినియోగం

న్యూఢిల్లీలో ఒక పరిశోధనా సంస్థను ఏర్పాటుచేస్తున్నట్లు అధికార ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 3: మానవ అంగబలాన్ని సద్వినియోగం చేసుకోడంలో మేలురకం పద్ధతులను తెలుసుకొనేటందుకు పరిశోధనలు చేసే సంస్థ ఒకటి వచ్చే మాసారంభంలో యిక్కడ పని ప్రారంభించగలదని తెలుస్తోంది.

ఈ పరిశోధనాసంస్థ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోను, తదితర పారిశ్రామిక సంస్థలతోను చాలా దగ్గరి సంబంధాలను కలిగివుంటూ పనిచేస్తుందని అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ పరిశోధనాసంస్థలో 54 మంది సభ్యులు ఉంటారు. వీరిలో ఒక అధ్యక్షుడు, యిద్దరు ఉపాధ్యక్షులు కూడా వుంటారు. ప్రభుత్వంచే నియమింపబడిన ఒక డైరక్టరు వుంటాడు. ఆయా మంత్రిత్వశాఖలనుంచి ప్రతినిధులు, ప్రభుత్వరంగ సంస్థల పైచేటు రంగ సంస్థల కూడా సభ్యప్రతినిధులూ వుంటారు. వీరుగాక, యూనివర్సిటీ గ్రాంట్సు కమీషను, అఖిల భారత వైద్యమండలి మున్నగు సంస్థల నుంచి కూడా యిందులో సభ్యప్రతినిధులు వుంటారు.

ఈ పరిశోధనాసంస్థలో రెండు విభాగాలుంటాయి. ఒక విభాగం: కార్మికుల వివరాలు మున్నగు లెక్కలపట్టీలు, అంగబల సద్వినియోగానికి కావలిసిన పరికరాలు, పద్ధతులు, మున్నగువాటితో పరిశోధనలుచేస్తే, రెండో విభాగం: పాంతికత అవకాశాలు, శిక్షణ; వున్న బలాన్ని అధికంగా వినియోగించుకోగల పథకాలు మొదలైనవి పరిశోధిస్తుంది.

తంతి వార్తల బట్వాడా

జనవరి 1 నుండి కొత్త విధానం అమలు

మద్రాస్, జనవరి 3: మద్రాస్ నగరంలో టెలిగ్రాముల బట్వాడాకు పి. టి. ఒ. మౌంటురోడ్, పైలూర్, మాంబళేము, కిల్పాక్‌లలో డి పార్టుమెంటల్ టెలిగ్రాఫ్ కార్యాలయాల నుండి మూడవ డోర్ల విధానము నిన్నటి నుండి అమల్లోకి వచ్చింది. నగరంలో టెలిగ్రాముల బట్వాడా అన్నిశాఖల్లో ఒకే పద్ధతిని జరిగే నిమిత్తము ఈ ఏర్పాటు చేయబడింది.

పెంట్రల్ టెలిగ్రాఫ్ ఆఫీసుక్రింద పి. ఒ. జి. పి. ఒ మద్రాస్ 1, పార్కు టవున్ మద్రాస్ 3, పోర్టుపెయింట్ జార్జి మద్రాస్ 9; పెరంబూరు కారాప్పు మద్రాస్ 12, రాయపురం 18; భూకిలిపేట మద్రాస్ 21.

మౌంటురోడ్డు డిపార్టుమెంటల్ ఆఫీసుక్రింద. మౌంటురోడ్డు మద్రాస్ 2; ట్రిప్లికేన్ మద్రాస్ 5; కెథడల్ మద్రాస్ 6; ఎగ్మూరు మద్రాస్ 8, కెటి పట్ల మద్రాస్ 81, మంగంబాళం మద్రాస్ 84.

పైలూర్ డిపార్టుమెంటల్ ఆఫీసు క్రింద. పైలూరు మద్రాస్ 4; రాయపేట మద్రాస్ 14; తేనాంపేట మద్రాస్ 18; అడయార్ మద్రాస్ 20 రాజా అన్నామలైపురం మద్రాస్ 28

మాంబళేము డి. ఒ: పాండీ బజార్ మద్రాస్ 16, టి. నగర్ మద్రాస్ 17, అశ్వరాబాద్ మద్రాస్ 24, ఇంజినీరింగ్ కళాశాల మద్రాస్ 25, వడపళని మద్రాస్ 26, ఇండస్ట్రియల్ ఎస్టేటు గిండీ మద్రాస్ 32, పశ్చిమ మాంబళం 33, కందన్‌చావడి మద్రాస్ 35, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ 36.

కిల్పాక్ డి. ఒ: కోడంబాక్కం మద్రాస్ 6; కిల్పాక్ మద్రాస్ 10, పెరంబూరు మద్రాస్ 11; అయినావరం మద్రాస్ 28, అమింజికరై మద్రాస్ 29, పెరాయినగర్ మద్రాస్ 30

వివిధ పోస్టాఫీసుల నుండి టెలిగ్రాంలు పంపే విషయంలో మార్పులు లేకలేవు.

పాలకొల్లు సమితి

పాలకొల్లు, జనవరి 1: పాలకొల్లు పంచాయతీ సమితికి డిసెంబర్ 22 వ పబ్లిక్ వర్క్స్ శాఖామాత్యులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ కల్లూరి భాస్కరుడు (ఎం. ఎల్. ఎ) అధ్యక్షత వహించారు. జిల్లాకలెక్టరు శ్రీ ఖాన్ సాహెబ్, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ విజయపరమేశ్వరరాజు, శ్రీయుతులు తోడ్డపల్లి సత్యనారాయణమూర్తి, దాసరి వెంకటరత్నం, మంచిపల్లి రామకృష్ణయ్య, సమితి అధ్యక్షుడు, మెంబర్లు స్వాగతం చెప్పారు. తేనీటి విందు జరిగినది. (స్వ. వి.)

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd, by S Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1 Editor: S Sambhu Prasad Phone: Madras 22244 & 21747 Hyderabad 5703.

డామన్ ప్రజల స్వాతంత్ర్యోత్సవం

భారత ప్రభుత్వానికి కృతజ్ఞత తెలుపుతూ తీర్మానాలు

డామన్, జనవరి 3: మూడవ సంవత్సరారంభ సమయంలో నిన్న డామన్ ప్రజలు పోర్చుగీస్ దాస్యమండి విముక్తి పొందినందుకు స్వాతంత్ర్యోత్సవం జరుపుకున్నారు.

భారతీయులకై, ఆజాద్ డామన్ బందాబాద్, మహాత్మా గాంధీకి జై అంటు దిక్కులు మార్మోగే నినాదాలు చేస్తూ నగరవీధుల్లో పెద్ద ఊరేగింపు జరిపారు.

డామన్ పౌర పరిపాలనాధికారి శ్రీ ఎస్. జె. కోడెల్లా, మరాటీ పదాతిపటాలం అధికార్లు, లెఫ్ట్ నెంట్ కర్నల్ ఛాస్లా ఆధ్వర్యాన స్వాతంత్ర్యం వేడుకలలో పాల్గొన్నారు.

సాయంత్రం డామన్ గంగావది ఒడ్డు పౌరసభ జరిగింది. దాస్య విమోచనం అయినందుకు హర్షిస్తూ, మాతృదేశపట్ల భక్తి విధేయతలతో నడుచుకుంటామని ప్రమాణం చేసూ తీర్మానం చేశారు. ఈ తీర్మానాన్ని ఐక్యరాజ్య సమితి శాశ్వతక కార్యదర్శి శ్రీ యు థాంట్‌కు పంపారు.

పోర్చుగీస్ దాస్యంనుండి విముక్తి చేసినందుకు, రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్‌కు, ప్రధానమంత్రి నెహ్రూకు, రక్షణమంత్రి కృష్ణమీనన్‌కు కృతజ్ఞత తెలుపుతూ టెలిగ్రాంలు పంపాలని కూడా తీర్మానించారు.

పాక్ దురాక్రమణ

పెదిరింపుకు భారత్‌లొంగదని కాశ్మీర్ ప్రధాని ఉద్ఘాటన

జమ్మూ, జనవరి 1: పాకిస్తాను కాశ్మీర్ సమస్యను సమితికి తీసుకొనిపోయి ప్రతిపాదిస్తానని యిటీవల పాశ్చాత్య దేశాలతో భారతపట్ల రగిలిన వ్యతిరేక ధోరణితప్ప మరొకటికాదని కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ అభిప్రాయపడ్డారు.

పరిహద్దు ప్రాంతమైన పూంచ్ వద్ద ప్రసంగిస్తూ ఆయన కాశ్మీరు పరిష్కారానికిముందు పాక్ దురాక్రమణచేసిన ప్రాంతాలనుండి వైదొలగాలని అడక్కుండే పరిష్కారానికి శాంతికాముకులని ఉద్ఘాటించారు.

భారత్‌లో రెండు ఎన్నికలు విజయవంతంగా ముగిసాయి. అటుపాకిస్తానులో పంచాయితీలకుకూడా ఎన్నికలు లేవు. ఆజాద్ కాశ్మీర్ అనే ఆక్రమిత ప్రాంతంలో పాకిస్తాను ప్రజాహక్కులను పూర్తిగా కొల్లగొట్టి అరాచకమైన పాలన సాగే రూపొందించింది. అంటూ శ్రీ బక్షీ గులాం మహమ్మద్ పాక్ బెదిరింపులకు భారత్ ఎంతమాత్రం బెదరదని భారత్ తన స్వాతంత్ర్య పరిరక్షణకు చాలిన బలం కలదేమనీ, పాక్ భూమిపలో సైన్యం తొందరపడికవ్విస్తే అందుకు తగిన ఫలితాలను అనుభవిస్తుందనీ అయన హెచ్చరించారు.

ఖరగ్‌పూర్ ఆంధ్రునిమృతి

ఖరగ్‌పురం, డిసెంబరు 20. స్థానిక ప్రముఖ ఆంధ్రప్రముఖులు శ్రీ కోలా అదివారాయణగారు ఇక్కడ మరణించారు. వీరు ఇక్కడ ఆంధ్ర భవననిర్మాణానికి, విద్యార్థివృద్ధికి దానాలు చేశారు. ప్రముఖ కాంగ్రెసువాదిగా వున్నారు. శాంతి సేవా సమాజంధిక్షులు కూడాను.



హైదరాబాదులో జనవరి 7, 8, 9 తేదీలలో జరిగే అమెరికా మారియనెట్ థియేటర్‌వారి బొమ్మలాట ప్రదర్శనంలో ప్రధాన పాత్రధారులైన రెండు ఏనుగులు.

రాష్ట్ర వార్తలు

తిరుమలాయపాళెం సమితికి కోఆప్షన్ సభ్యులు

ఖమ్మం తాలూకాలోని పైసమితికి శ్రీయుతులు గొనె వీరయ్య, అన్నెపర్తి బాలయ్య, బొడ్డుపాటి జగన్నయ్య, బత్తుల వనమాలి, శ్రీమతి బి. భూదేవమ్మ, శ్రీమతి ప్రతాపుని వెంకటమ్మగార్లు కోఆప్షన్ సభ్యులుగా ఎన్నికైనారు. వీరంతా కాంగ్రెస్ సభ్యులు. ఎన్నికల సమాచారానికి ఖమ్మం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు అధ్యక్షత వహించారు. (స్వ. వి)

మాధవరం పంచాయతి సభ్యుల ఎన్నిక

తాడేపల్లిగూడెం తాలూకా మాధవరం పంచాయతీకి శ్రీయుతులు ప్రతిభబ్రహ్మన్న, తిమ్మకెట్టి వీరన్న, ఉరింకల సీతారామయ్య, పట్టి శ్రీరంగనాయకులు, పిల్లి శేషయ్య, దేవాబత్తుల విసురత్నం, లక్కోజు గంగన్న, ఉండ్రా జబరపు మోహన్‌గార్లు సభ్యులుగా ఎన్నికైనారు. (స్వ. వి.)

రాజంపేట సహకార బ్యాంకు ఎన్నికలు

రాజంపేట, డిసెంబరు 21: రాజంపేట అర్బన్ కోఆపరేటివ్ టవున్‌బ్యాంకు మహాజనసభ సమావేశమై జనవరి 1 వ తేదీనుండి 8 సంవత్సరముల వరకు శ్రీయుతులు వంకదారి సత్యనారాయణ, కసిరెడ్డి వరదారెడ్డి, టి. డి రంగనాథరావు, దాసరి వెంకటావధానపతి, జల్లి నరసింహులు, జ. సుబ్బయ్య, ధర్మశెట్టి వెంకటసుబ్బయ్య, బొగ్గరపు వెంకట సుబ్బయ్యగార్లను డైరెక్టర్లుగా ఎన్నుకున్నది.

ప్రాథమిక పాఠశాల భవన శంకుస్థాపన

జొన్నలగడ్డ గ్రామ శివార్లలోని చెలమారెడ్డి పాలెంలో ప్రాథమికపాఠశాల భవనానికి గుంటూరుజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పేడూరి నాగేశ్వరరావు శంకుస్థాపనచేశారు. కొండా నాగిరెడ్డి కుమారుడు శ్రీ చెలమారెడ్డి ఈ భవనానికి రు 5000 విరాళమిచ్చారు. శ్రీయుతులు గుడిబండ్ల వెంకటరెడ్డి, గోవిందరెడ్డి, కోటిరెడ్డిగార్లు సుమారు రు 3000 ఖరీగుచేసే 80 సెంటుభూమిని, శ్రీ ఉల్లి వెంకటరెడ్డి రు 500 విరాళమిచ్చారు. ప్రజలు రు 500 శ్రమదానంచేశారు.

నరేంద్రపురం ఆస్పత్రి రెగ్యులర్ ఆస్పత్రిగా మార్పు

కొత్తపేట తాలూకా నరేంద్రపురం గ్రామంలో 5 ఏండ్లనుంచి పనిచేస్తున్న గ్రామ చికిత్సాలయాన్ని (రూరల్ డిస్పెన్సరీ) శ్రీ లక్కాకుల వెంకయ్య యిచ్చిన రు 6000 విరాళముతో రెగ్యులర్ ఆస్పత్రిగా పుల్లేటికుర్రు సమితివారు మార్చివేశారు. ఈ రెగ్యులర్ ఆస్పత్రికి కాకినాడ సభ్యుడు శ్రీ మంతెన వెంకటసూర్యనుబ్బరాజు ప్రారంభోత్సవంచేశారు.

డెన్మార్కు విరాళంతో కుష్ఠునివారణ కేంద్రం స్థాపన

శ్రీకాకుళంజిల్లా వైద్యశాఖాధికారి అధ్యక్షతన ఇక్కడ ఉన్నత పాఠశాలలోని తిలక్ హాలులో జరిగిన సభలో ప్రొఫెసర్ జనదీశన్ ప్రసంగిస్తూ కుష్ఠు నివారణకు భారీ కేంద్రాన్ని భారతదేశంలో నిర్మించడానికి డెన్మార్కు వారు సన్నాహాలు చేస్తున్నారు. ఆ కేంద్రం శ్రీకాకుళంజిల్లా చిలకలపల్లిలో ఏర్పాటు చేస్తారని, దీనికి 18 లక్షలు ఖర్చుకాగలదని, జనవరిలో డెన్మార్కు ప్రధానిచే దీని శంకుస్థాపనకు సన్నాహాలు జరుగుతున్నవని కూడా వివరించారు.

సభాధ్యక్షులు డాక్టరు దేవదాసు విశ్వరాజ్య సమితి, డెన్మార్కు వంటి దేశాలు ప్రపంచ ప్రజల ఆరోగ్యాభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రశంసించారు. శ్రీ వరుకుల రామనారాయణ అభివందనాలతో సభ ముగిసింది. (స్వ. వి.)

తిరుత్తనిలో భజన ఉత్సవాలు

తిరుత్తని, జనవరి 1: తిరుత్తని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి పాలు పరి తిరుప్పుగళి భజన మహోత్సవాలు నిన్న టిదినం వైభవోపేతంగా యిక్కడ జరిగాయి. అన్ని ప్రాంతాల నుంచి దరిదాపుగ నూరు భజన సమాజాలవారు ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు. మదరాసులో సుప్రసిద్ధ న్యాయవాదులు, తిరువాళ్ మూరు హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ టి. ఎస్. కృష్ణస్వామి అయ్యరు భజనపార్టీ కూడా ఈ ఉత్సవంలో పాల్గొనడం విశేషంగా వుంది (స్వ. వి)

ఆలమూరు పాఠశాల నూతన భవనం

శ్రీ బ్రహ్మానంద రెడ్డిచే శంకుస్థాపన

ఆలమూరు, జనవరి 1: ఆలమూరు సమితి హైయ్యర్ ఎలిమెంటరీస్కూలు నూతన భవనానికి డిసెంబరు 22 వ ఆర్థిక శాఖామాత్యులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శ్రీ పురాణ పండ రామమూర్తి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో విద్యామంత్రి శ్రీ పటాభి రామారావు మాట్లాడుతూ, పెద్దవులకుకూడా ఉచిత విద్యాబోధన సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రభుత్వమూ చిస్తున్నదన్నారు. వివిధ రంగాలలో కాంగ్రెసు ప్రభుత్వము సాధించిన అభివృద్ధిని సమీక్షించి, వచ్చే ఎన్నికలలో కాంగ్రెసుకే బలపరచి విజయం చేకూర్చవలసిందిగా ప్రజలను కోరారు

ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, ప్రజలు తమలో తమకున్న కులమత తత్వభేదాలను నిన్నటించిన శ్రీ పెద్దాపూ నాయకులుగా వున్న కాంగ్రెసుకే వచ్చే ఎన్నికలలో బలపరుస్తూ, ప్రచారానికి కలిసి పనిచేస్తారని ఆశిస్తున్నానన్నారు.

ఆలమూరు గ్రామ పంచాయతీ, గ్రామ కమిటీలవారు, పెద్దపల్లి - తాడిపూడి గ్రామాల ప్రజలు మంత్రులకు సన్మాన పత్రాలు సమర్పించారు. శ్రీ నరసింహారావర రంగయ్య వందన సమర్పణ చేశారు. శ్రీ కొరిపెల్ల వీర్రాజు ఇంటిలో తేనీటివిందు జరిగింది.

ఆంధ్ర పవిత్ర వారపత్రికలోని "మనము - మన దేహస్థితి" వ్యాసావళికి నెల్లూరులో కవికోకిల వైజ్ఞానిక వ్యాస బహుమతిని స్వీకరిస్తున్న డాక్టరు గాలి బాలసుందరరావుగారు. కవికోకిల శ్రీ దువ్వూరి రామిరెడ్డి కుమారుడు శ్రీ వేణుగోపాలరెడ్డి ఈ బహుమతిని సమర్పించారు.

ఆర్గురు దోపిడి దొంగల హతం

అసన్సాల్ వద్ద గ్రామ రక్షక దళంతో సంఘర్షణ

కలకత్తా, జనవరి 2: అసన్సాల్ దగ్గర జరిగిన దోపిడిదొంగల ముఠాను గ్రామరక్షక దళానికి సంఘర్షణ జరిగిందనీ, 6 గురు దొంగలు మరణించారనీ, గ్రామరక్షకదళంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారనీ రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయానికి కబురు వచ్చింది.

ఈ సంఘటన సంధ్యాంలో తెలియవచ్చిన ఇతర వివరాలు: దోపిడిదొంగలు బంకురాజిల్లాలో ఒకచోట దోపిడి చేసి, దామోదర నదిఒడ్డున ఒకచోటు కుపచ్చి ఆ సొత్తును పంచుకొంటున్నారు. గ్రామ రక్షకదళం వారికి ఈ సంగతి తెలిసి, వెళ్ళి ఆ ముఠాను ఎదుర్కొన్నారు. దొంగలు పేలుడువస్తువులు పేలుస్తూ పారిపోవటానికి ప్రయత్నించారు. ఇద్దరు పట్టుబడ్డారు. కొందరు పారిపోయారు. వాళ్లు అపహరించిన సొత్తులో కొంతభాగమూ, కొన్ని పేలుడు వస్తువులూకూడా దొరికాయి.

సమ్మెచేసిన కేంద్ర ఉద్యోగుల కష్టాలు

విజయవాడ, జనవరి 2: గత ఏడాది దేశవ్యాప్తంగా సమ్మెజరిపిన కేంద్ర ప్రభుత్వోద్యోగులపట్ల 'ప్రభుత్వ దాక్షిణ్యవిధానము' పక్షమంగా ఆమలజరుపబడలేదు. 8-4 వ తరగతులకు చెందిన కొన్ని వేలమంది ఉద్యోగులు కష్టనష్టాలకు గురయ్యారు. అని అఖిల భారత టెలి-ఇంజినీరింగ్ సిబ్బంది యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఓం ప్రకాశ్ గుప్తా నేడిక్కడ ప్రకటించారు.

8 వ తరగతి, 4 వ తరగతి ఉద్యోగులలో చాలమందికి ప్రమోషన్లు యివ్వలేదు. వీరి కష్టాలు ఉద్యోగులలో చాలమటుకు నిరుత్సాహాన్ని, అసంతృప్తిని కలిగిస్తున్నవి. పై ఉద్యోగుల కష్టాలను తొలగించుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నాను. అని శ్రీ గుప్తా ప్రకటనలో పేర్కొన్నారు.

తమ ప్రధాన సమస్యల సత్వర పరిష్కారానికి తీసుకోదగు చర్యలు నిర్ణయించే నిమిత్తము తంతి తపాలా శాఖోద్యోగుల జాతీయ సమాఖ్య ఈనెల 6 వ తేదీ ఢిల్లీలో సమావేశమవుతుందని శ్రీ గుప్తా చెప్పారు. ఈ సమాఖ్యకు కూడా శ్రీ గుప్తా నాయకుడు.

కాగితపు ఇల్లు

న్యూయార్కు, డిసెం 30. దాదాపు 1,000 డాలర్ల విలువగల కాగితంతో, కార్డ్‌బోర్డుతో లాంగ్ ఐలెండ్‌లోని హింటింగ్‌టన్‌లో ఒక ప్రదేశంలో ఐదుగదులుగల యిల్లు ఒక కుటుంబానికి సరిపోయేటి నిర్మించబడి అది ఎండ, గాలీ వాన-యీ అన్నింటికి తెబ్బతినకుండా మన గలిగింది యీ చక్క ఊహ పెద్ద పరిశ్రమల వాళ్ళదికాదు. కారిబ్బీన్ ద్వీపంలోని ఒక యువక రచయితది. ఇల్లు ప్రాచీనపద్ధతులో కట్టడమూ అని ఒకఆలోచన వచ్చిందతనికి. కాని ప్రాచీనమైన గృహనిర్మాణ సామగ్రి, వస్తువులు కొనుగోలు చేయడం అతనికిచాలా ఖర్చుతో కూడినపనిఅయిఉండేది అందువల్ల అతను కాగితంతో, కార్డ్‌బోర్డుతో ప్రయోగం చెయ్యడం మొదలెట్టాడు. యిందులో యితను విజయం సాధించాడు. యిప్పుడు అమెరికాలో యిదొక మోజయింది. అన్ని జాతీయ పరిణామాలకు యీ యిల్లు సరిపోతుంది. ఇలాంటి యిండ్లుఅభివృద్ధిలోనికివస్తున్న దేశాల్లో ఉష్ణోగ్రత జాస్తిగాఉన్న దేశాల్లో ఎక్కువ ఉపయోగించవచ్చును.

అష్టగ్రహ కూటమి శాంతికి పూజలు

గుంటూరులో

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, డిసెంబరు 3: అష్టగ్రహ కూట దుష్ఫలితాల నివారణకుగాను శ్రీ కృష్ణంగారి శ్రీ వియోపాత్రి శ్రీ కీలం ఆస్థాన్యాన గుంటూరు అరండేలుపేటలోని శ్రీ పదవంలో శ్రీ రాజరాజేశ్వరీ పరదేవతాసన్నిధిని జగద్గురు శ్రీ పరమహంస పరివ్రాజకాచార్య పరమపూజ్యులవారి ఆధ్యక్షతన శ్రీయాగం జరిగింది 11 మంది ఋత్విక్కులచే శతరుద్రాభిషేకం, శ్రీ చక్రనీరాజనార్చనం, లక్ష కుంకుమ పూజ చేశారు. స్వయంగా బిల్వార్చన, కుంకుమార్చనకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. శ్రీయుతులు ఓరుగంటి నీలకంఠశాస్త్రి, పెద్దూరి జానకీరామయ్య, జానకీరామారావు, చాపల్లి మూర్తి జానకీరామారావు అవధానులు ఈ యాగ కార్యక్రమం నిర్వహించి భక్తుల గౌరవానికి పాత్రులైనారు.

మిర్తిపాడులో 10 వేల మందికి అన్నదానం

కాజమండ్రి సమీపంలోని మిర్తిపాడులో శ్రీ శిరిగిరి కృష్ణయ్యసాముల వారిచే శ్రీ చాతుర్మాస్య మహోత్సవం పాలుగుమాపాలు పౌర్ణమి రామమందిరంలో జరిగింది 19 వ తేదీన పదివేల మందికిపైగా అన్నదానం జరిగింది దీనికి గ్రామస్తులు ధనవస్తువులాయం చేశారు. ఆరోజు రాత్రి శ్రీ శేషవల్లి వీరాస్వామి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ గాతిమీ జీవకారుణ్య సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ కనకం అప్పలస్వామి, శ్రీమతి మిద్దిపాటి మంగాయమ్మ (పేరవరం) శ్రీ కొత్త వీరరాజు (మూపర్ వైజరు.) శ్రీ పోతురెడ్డి అప్పారావు, శ్రీమతి పోతిన మంగాయమ్మ, శ్రీమతి పోతురెడ్డి సీతమ్మ ఉపన్యసించారు.

మోగాంలో బిల్వార్చన

అమలాపురానికి జాలుగుమైళ్లలోని మాగాం గ్రామంలో శ్రీ పార్వతీ మల్లీశ్వరస్వామివారి దేవాలయంలో లోక కల్యాణంకోసం అష్టగ్రహకూటమి గండ నివారణార్థం కార్తీకమాసం నెలరోజులు గ్రామస్తులందరూ కలిసి లక్ష బిల్వార్చన, కుంకుమార్చన, సమారాధన ప్రతినిత్యం జరిపిస్తున్నారు భక్తులు పురాణ కాలక్షేపం చేస్తున్నారు.

పలూరులో చండీయాగం

ఉత్తర భారతంలోని ఇంకపూర్ కు చెందిన జగద్గురు శ్రీ శంకరాచార్య అష్టగ్రహ కూట శాంతికొరకు ఈ నెల 22 నుంచి మూడురోజులు ఒంగోలు తాలూకా పల్లూరులో మూడురోజులు చండీయాగం, పవర్తన్నహోమం చేయించారు. తొమ్మిదిమంది కన్యలు శాస్త్రోక్తంగా ఈ యాగంలో పూజలుచేశారు భక్తులైన గ్రామస్తులు దీనికి కావలసిన ఏర్పాట్లు అన్నీ చేశారు. (స్వ వి)

పర్లాకిమిడిలో శాంతియజ్ఞం

పర్లాకిమిడి తాలూకా కామధేనువయువరాజపురంలో అష్టగ్రహ కూట శాంతికొరకు వచ్చేనెల 18, 19 తేదీలలో శ్రీ తోళ్ళ జగన్నాయకులుశర్మ అధ్యర్యాన వేదసారాయణంతో గ్రహజప, పత్రిజప, రుద్రాభిషేకం, అఖండ సహస్రనామపూజ, హోమాదులు జరిగాయి. పోంపేట వాస్తవ్యులు పండిత శ్రీ భమిడిపాటి సత్యనారాయణశాస్త్రి సత్యవరం అగ్రహార వాస్తవ్యులు శ్రీ వనమాలి భీమబజ్జలు, అనంతగిరి వాస్తవ్యులు పొగ్గూరు శ్రీ గరిమెళ్ల సర్వేశ్వరమూర్తి అవధానులు ఈ క్రతువులను నిర్వహించారు.

రోజాపుష్ప లేహ్యము
అతిర్దం, గర్భవాతం మలబద్ధకం, హస్తాంతి తక్కువగా విరోచనము జీర్ణశక్తి కలిగించును. 15 తు: డబ్బీ రు 1-4-0 పోస్టేజీ రు 1-1-0 మా స్థానాలలో కొండరు ఉచితం.
పి. కె. ఏ. అండు కో, ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

ప్రతివారు హాయిగా ధరించదగినది
పనామా బనియన్లు
కోరుతారు
పనామా హోసైరీస్
తిరుప్పూరు



బిన్నీవారి కొత్తగుడ్డలు కట్టుకొని సంక్రాంతి పండుగ చేసుకోండి

సంక్రాంతి పండుగకు మీకూ మీ కుటుంబానికి కావలసిన బిన్నీ గుడ్డలను కొనండి పిల్లలకు ఉల్లాసమైన రంగు రంగుల గుడ్డలు. అందమైన కాటన్ వర్స్టింగులు, ప్రింట్సు, దుప్పట్లు, నూటింగులు, ఆకర్షణీయమైన అనలు పిల్లు పీరెలు, పిల్కా వర్స్టింగులు. అని ఎంత ఆకర్షణీయమైనవో అంత మన్నికగలవి. వాటిని మీరు ఏండ్ల తరబడి తనివితీర వాడవచ్చు మీకు చేనేత వస్త్రాలంటే యిష్టమా? అలాగైతే అందమైన, రంగువెలవని, మన్నికైన బింటెక్స్ చేనేతవస్త్రాలు బిన్నీవారిచే విక్రయించబడుచున్నవి పీరెలు, గళ్ల చొక్కాగుడ్డలు, లోపటులు మొదలైన వన్నీ దొరకును.

మీ కనవరమైనబిన్నీ గుడ్డలకు బింటెక్స్‌వస్త్రాలకు విక్రయించు టకు అర్హతగా యీ సిమ్బలు గల బోర్డును ప్రదర్శించు బిన్నీ వ్యాపారస్థుల వద్దనే కంట్రోల్ ధరలకు కొనండి.

QUALITY FABRICS
BINNY & CO. (MADRAS) LTD

బకింగ్‌హామ్ టెక్స్‌టైల్ కంపెనీ లిమిటెడ్
బెంగుళూరు ఉలెన్, కాటన్ & సిల్క్ మిల్స్ కంపెనీ లిమిటెడ్ • బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారి కాశాలు.
JWT/BY-1876